ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



శ్రీకాకుళం

16

శుక్రవారం 5 జనవరి 2018

గురువారం గరిష్ఠ ఉష్ణోగ్రత 30.0 । కనిష్ఠం 16.0



ఇచ్ఛాపురంలో 'జన్మభూమి' ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు



ఇచ్ఛాపురానికి వంశధార!

- వంశధార, అనుసంధానం, ఆఫ్‌షోర్ పూర్తి చేస్తాం
- కిడ్నీ బాధితులకు ఉచిత మందులకు రూ.10కోట్లు
- సిక్కోలును సమగ్రంగా అభివృద్ధి చేస్తా
- 'భావనపాడు'తో జిల్లా రూపురేఖలు మారుతాయి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- జన్మభూమి సభకు తరలివచ్చిన భారీ జనసందోహం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, శ్రీకాకుళం/ఇచ్ఛాపురం/ సోంపేట/ కవిటి/ రూరల్)

'వంశధార ప్రాజెక్టు ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తిచేస్తాం. నదుల అనుసంధానం, తోటపల్లి ఆధునికీకరణ, నారాయణపురం ఆనకట్ట, ఆఫ్ షోర్ అన్నీ నిర్మించి తీరుతాం. వంశధార జలాలను ఇచ్ఛాపురం వరకు తీసుకువస్తాం. ఈ ఏడాది జిల్లాలో వరి దిగుబడి అమోఘం. జిల్లాను వ్యవసాయపరంగా అన్ని విధాలా ఆదుకుంటా. పేదరికాన్ని.. వెనుకబాటుతనాన్ని నిర్మూలిస్తా. ట్రిపుల్ ఐటీ మంజూరు - మిగతా 14లో





ఇచ్ఛాపురంలో 'జన్మభూమి' సభకు హాజరైన జనం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్యమంత్రి



హీరోనవుతా.. పేరు తీసుకొస్తా!

- ఆదిత్య క్రియేటివ్ జూనియర్స్ హీరో ప్రేమ్‌బాబు 2లో
- శ్రీకాకుళంలో సందడి

బస్సులు అటెళ్లిపోయాయ్!

- సీఎం సభకు భారీగా తరలింపు
- ప్రయాణికులకు అవస్థలు
- జిల్లాలో 143 సర్వీసులు రద్దు
- ఆర్టీసీ నిర్ణయంపై జనం మండిపాటు

(కలెక్టరేట్, జనవరి 4)

ప్రయాణికులకు నిత్యం సేవలందించాల్సిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దొడ్డిదారిపట్టింది. ఇప్పటికే ఈ సంస్థ నష్టాల్లో కొట్టుమిట్టాడుతుండగా.. సీఎం - మిగతా 14లో



శ్రీకాకుళం కాంప్లెక్స్‌లో ప్రయాణికుల నిరీక్షణ

సీఎం పర్యటనకు తరలివెళ్తున్న బస్సులు



రేపే 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీ

- వేదిక : శ్రీకాకుళం ఎన్టీఆర్ మున్సిపల్ పాఠశాల క్రీడామైదానం
- పలాస : గాయత్రీ మాన్సన్స్ ఎస్టేట్
- మహిళలకు సదవకాశం

14లో



(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

సంక్షిప్తం..



కోతులకు 'డిష్'కరేజ్!

ఈ చిత్రం చూసి ముళ్ల కంపల మధ్య ఇలా డిష్‌ను పడేసింది ఎవరా అనుకుంటున్నా రా? అయితే మీరు పొరపడినట్టే. అది ముళ్ల కంపల మధ్యలో పడేసినది కాదు. డిష్‌కు ఏర్పాటు చేసిన రక్షణ కంచె. మందస మండ లంలోని సిరిపురం, పొత్తంగి, జీఆర్‌పురం, డబారు, బెల్లుపటియా, భోగాపురం తదితర గ్రామాల్లోకి వెళితే.. దాదాపు డిష్ ఉన్న ప్రతి ఇంటిలోనూ ఇలా ంటి దృశ్యాలే కనిపిస్తాయి. ఈ గ్రామాల్లో నిత్యం వానరాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి కారణంగా వస్తువులకు... ఇళ్లకు...పంటలకు... రక్షణ లేకుండా పోతోంది. దీంతో ఇలా డిష్‌లతో పాటు ఇతర పరికరాలకు రక్షణగా స్థానికులు ముళ్ల కంచెలు వేస్తున్నారు. అదీ సంగతి.

● పొత్తంగి (హరిపురం)



మహాయజ్ఞానికి రాష్ట్రపతికి ఆహ్వానం

» ఎంపీ రామ్మోహననాయుడు ఆధ్వర్యంలో కలిసిన నిర్వాహకులు

ఎచ్చెర్ల, జనవరి 4: మండలం దోమాం పంచాయతీ కుంచాలకురమయ్యపేట శ్రీచక్ర పురంలో వచ్చే నెలలో నిర్వహించే మహా యజ్ఞానికి భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిద్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. ఎంపీ కింజరాపు రామ్మోహననాయుడు ఆధ్వర్యంలో పీఠాధిపతి తేజోమూర్తుల బాలభాస్కరశర్మ, యాగ నిర్వహణ కమిటీ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు రాష్ట్రపతిని గురువారం కలిసి ఆహ్వానించారు. శ్రీ చక్రపురంలో నిర్వహించనున్న మహాయజ్ఞం, కోటి శివలింగ మందిర నిర్మాణ వివరాలు రాష్ట్రపతికి తెలిపారు. రాష్ట్రపతిని కలిసిన వారిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గుంట తులసీరావు, మహాయజ్ఞం దేశ వ్యాప్త కన్వీనర్ గురుగుబెల్లి లోకనాథం, శివానీ యాజమాన్య ప్రతినిధి దుప్పల వెంకటరావు, యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడు పొన్నాన జయరాం, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గీతాశ్రీకాంత్, ట్రస్ట్ సభ్యుడు పైడి చందు తదితరులు పాల్గొన్నారు.



(పలాస)

యాజమాన్య పద్ధతులతో.. గొర్రెలకు సంరక్షణ

కృషి

» మూడు నెలల వయసు వరకు సమగ్ర పద్ధతులు పాటించాలి

» పశు వైద్యాధికారుల సూచనలతో పూర్తి రక్షణ

గొర్రెపిల్ల పుట్టుక నుంచి మూడునెలల వయసు వరకు సమగ్రమైన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే పిల్లలు బలంగా ఉండి ఆరోగ్యంగా ఎదుగుతాయి. అశాస్త్రీయమైన పెంపకాల వల్ల కొన్ని సందర్భాల్లో నూటికి 50 శాతం మరణాలు సంభవించే అవకాశం ఉంది. ఈ తరుణంలో గొర్రె పిల్లల పెంపకంలో తగు సూచనలు పాటించి పిల్లల మరణాలు అరికట్టించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు రైతులు పొందవచ్చని పశు వైద్యాధికారులు చెబుతున్నారు.

- గొర్రెలు ఈత ప్రదేశంలో తేమ, ధూళి లేకుండా చూడాలి.
- పాకల్లో దోమలు, ఈగలు వంటి పరాన్నజీవులు లేకుండా బూటాక్స్, నిమోడల్ వంటి మందులు పిచికారి చేసుకోవాలి.
- గొర్రె పిల్లలు అధికంగా ఊపిరి తిత్తులకు సోనే నిమోనియా వ్యాధి వల్ల మరణిస్తాయి. దీని నివారణకు గొర్రె పిల్లలు పుట్టిన వెంటనే ముక్కు రంధ్రాలకు అడ్డువున్న ద్రవాలను పొడిగుడ్డతో తుడిచినట్లయితే శుభ్రమైన గాలిని పీల్చుకునే అవకాశం ఉంటుంది.
- గొర్రె పిల్లలు ధనుర్వాతం వంటి జబ్బులు వల్ల మరణిస్తాయి. బొడ్డు ద్వారా ప్రవేశించే హానికరమైన సూక్ష్మజీవితో ఈ ప్రమాదాలు సంభవిస్తాయి. పుట్టిన గొర్రెలను రెండు, మూడు అంగులాల దూరంలో బొడ్డును కొత్త బ్లేడుతో కోసి దారంతో కట్టాలి. వెంటనే అయోడిన్ పూయాలి.
- జున్ను పాలలో వ్యాధి నిరోధక శక్తి పెంచే పదార్థాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో పుట్టిన వెంటనే గొర్రె పిల్లలకు వీటిని తాగించాలి.
- పిల్లలను నెల రోజులపాటు పాకలో భూమికి అడుగు ఎత్తులో ఉంచినట్లయితే రోగాలు దరి చేరవు. వర్షం, చలి, ఎండ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- పిల్లలు మూడు, నాలుగు వారాల వయసు నుంచి నీరు తాగడం, గడ్డి కొరకడం చేస్తాయి. అందుకు పరిశుభ్రమైన నీరు అందుబాటులో ఉంచాలి. మెత్తని గడ్డి, సన్నం ఆకు కొమ్మలు వాటికి అందేలా వ్రేళాడదీయాలి. వీటితో పాటు 30 నుంచి వంద గ్రాముల మిశ్రమ దాణా ఇవ్వాలి.

హీరోనవుతా.. పేరు తీసుకొస్తా..!

» ఆదిత్య క్రియేటివ్ జూనియర్స్ హీరో ప్రేమ్‌బాబు » శ్రీకాకుళంలో సందడి

(శ్రీకాకుళం సిటీ, జనవరి 4): అమ్మ కోసం ఇంజనీరింగ్ చదువుతా... నాన్నకు పేరు తీసుకొచ్చేందుకు సినిమా హీరో అవుతా అని అదిత్య క్రియేటివ్ జూనియర్స్ కథానాయకుడు, బాలనటుడు విభూతి ప్రేమ్‌బాబు పేర్కొన్నారు. ఎంతో ఆదరణ పొంది ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్న అదిత్య క్రియేటివ్ జూనియర్స్ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకాకుళం సన్‌మ్యాక్స్ థియేటర్‌లో అన్ని పాఠశాలల విద్యార్థులకు ఉచిత ప్రదర్శన కల్పిస్తోంది. ఈ తరం విద్యార్థులకు దిక్సూచిగా ఉండాలనే ఉద్దేశంతో ఐదు రోజుల పాటు ఈ చిత్రం ప్రదర్శించేందుకు నిర్ణయించింది. ఈ సినిమా కథానాయకుడు ప్రేమ్‌బాబు తోటి విద్యార్థులతో కలిసి గురువారం సన్‌మ్యాక్స్‌లో చిత్రాన్ని వీక్షించాడు. కేరింతలు కొట్టాడు. వారితో సెల్ఫీలు దిగాడు. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను చెబుతూ ఒక అనాథ బాలుడు ప్లాస్టిక్‌ను కరిగించి గ్యాస్ కనిపెట్టడమే చిత్ర కథాంశమన్నాడు.



విద్యార్థులతో థియేటర్‌లో సందడి చేస్తున్న ప్రేమ్‌బాబు

ఇప్పటి వరకు ఈ సినిమాకు ఆరు అవార్డులు వచ్చాయని, చైనాతోపాటు అమెరికాలో సైతం అవార్డులు గెలుచుకుందని తెలిపాడు. ఈ చిత్రంలో తన నటన తోటి విద్యార్థులను ప్రోత్సహించేలా ఉంటుందన్నాడు. గవర్నర్ నరసింహన్‌తోపాటు తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ చిత్రాన్ని హైదరాబాద్‌లో వీక్షించి తనను సన్మానించారని చెప్పాడు. తాను హైదరాబాద్‌లో పుట్టిపెరిగానని, ప్రస్తుతం భాష్యంలో ఏడో తరగతి చదువుతున్నానని తెలిపాడు. చిన్నవయస్సు నుంచే సినిమాలపై ఆసక్తి ఉండడంతో తన స్నేహితుడు జన్మదిన వేడుకల్లో రచ్చ సినిమా డైరెక్టర్ సంపత్‌నంది తనకు అవకాశం ఇచ్చారన్నాడు. ఇప్పటి వరకు 25 సినిమాల్లో నటించానని, ప్రస్తుతం తన నాన్నమ్మ సత్యవతికి ఆరోగ్యం బాగోలేక పోవడంతో శ్రీకాకుళం వచ్చి భాష్యం పాఠశాలలో చదువుతున్నానన్నారు. ఈ సందర్భంగా సన్‌మ్యాక్స్ థియేటర్ మేనేజర్ గోపి హీరో ప్రేమ్‌బాబును అభినందించారు.

తాడిపాయిలో చుక్క పండగ

సీతంపేట రూరల్, జనవరి 4: కిల్లాడ పంచాయతీ తాడిపాయిలో ఆదివాసీలు చుక్క పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. గత కొంత కాలంగా సవర సోమయ్య కుటుంబీకులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. అలాగే పోడు పంట పండకపోవడం, రాత్రి సమయాల్లో పీడ కలలు రావడంలాంటి దుష్ప్రభావాల నివారణకు చుక్క పండగ జరిపితే తొలగిపోతాయనే నమ్మకంతో ఈ పండుగను నిర్వహిస్తామని సవర సోమయ్య తెలిపారు. ఇంట్లో తమ కుల పెద్దలు, ఆదివాసీ పండగలకు సంబంధించి చిత్రాలను గోడమీద వేసి పండగ ప్రారంభించి వారికి శాంతి పూజలు చేస్తామని చెప్పారు. ఈ ఏడాది పండే కొత్త పంటలు నైవేద్యంగా సమర్పించి పెద్దలకు శాంతి చేకూరుస్తామని అలాగే తమ కోరికలు తీర్చమని ప్రార్థిస్తామని తెలిపారు. గ్రామంలోని చుట్టాలు, బంధువులకు పిలిచి భోజనాలు పెట్టి సంతృప్తిపరుస్తామన్నారు. గ్రామానికి ఎటువంటి దోషాలు కలగ కుండా ఉండాలని పూజలు చేస్తామని తెలిపారు. ఈపండగ శుక్రవారంతో ముగుస్తుందని చెప్పారు.



పెద్దలకు నైవేద్యం సమర్పించి పూజలు చేస్తున్న దృశ్యం

అక్కురాడ పేపరు మిల్లు
భూముల వేలం వాయిదా

అక్కురాడ (జలుమూరు) జనవరి 4: మండలం అక్కురాడ బయోగ్రీన్ పేపరుమిల్లు భూములు వేలం నాలుగో సారి వాయిదా పడింది. పేపరు మిల్లు వద్ద వాణిజ్య పన్నులుశాఖ అధికారులు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటలు వరకు వేచి ఉన్నా ఎవరూ రాకపోవడంతో వెనుదిరిగారు. అక్కురాడలో ఏర్పాటు చేసిన శివసాగర్ పేపరు మిల్లు ఏపీ వ్యాట్ చట్టం కింద సేల్స్ ట్యాక్స్‌గా రూ.1.46 కోట్లు ప్రభుత్వానికి బకాయి పడింది. అనంతరం దీన్నే బయోగ్రీన్ పేపరు మిల్లు లిమిటెడ్‌గా వ్యవహరిస్తున్నారు. 1864 చట్టం ప్రకారం ప్రభుత్వానికి బకాయి పడిన రూ.1.46 కోట్లు చెల్లించాలని యాజమాన్యానికి పలుమార్లు నోటీసులు జారీ చేసినా స్పందించక పోవడంతో పేపరు మిల్లు అధీనంలోగల 34 ఎకరాల భూములకు బహిరంగ వేలం వేసినట్టు నరసన్నపేట వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంటు కమిషనర్ ఆర్.అనసూయ తెలిపారు. ఇప్పటికే మూడు సార్లు వేలం వేయగా అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. ఈ బహిరంగ వేలంపాట నిర్వహణకు నరసన్నపేట, విజయనగరం వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంటు కమిషనర్లు ఆర్.అనసూయ, సీహెచ్.సోమశేఖరం, పీవీ ప్రసాద్, కాశీబుగ్గ డెప్యూటి అసిస్టెంటు కమిషనర్ ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పనితీరుపై విప్ అసంతృప్తి

బూర్జ, జనవరి 4: కొల్లివలస కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల నిర్వహణ పట్ల ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు కేజీబీవీలో తిష్టవేసి విద్యార్థులకు అందుతున్న విద్య, భోజన వసతులను ఆయన పరిశీలించారు. తొమ్మిది, పదో తరగతుల విద్యార్థులకు పాఠ్యాంశాల్లోని ప్రశ్నలు అడిగారు. మరో తరగతి గదిలో విద్యార్థులకు వివిధ సబ్జెక్టులను చదివించారు. పాఠశాలలో అందిస్తున్న మెనూ తదితర విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటశాల వద్దకు వెళ్లి వండిన వంటలను స్వయంగా పరిశీలించారు. కూరను పరిశీలించి, ఇది ఎంత మంది విద్యార్థులకు వండిపెట్టారని ఇన్‌ఛార్జ్ ప్రత్యేకాధికారి సీహెచ్ శ్రీదేవిని ప్రశ్నించగా ఆమె 178 మందికని సమాధానం చెప్పడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇంత తక్కువ కూర అంతమందికి ఎలా వడ్డిస్తారని ప్రశ్నించారు. అలాగే వంటగదిలో ఉన్న కూరగాయలు, వంట పాత్రలను పరిశీలించారు. డార్మెటరీ సక్రమంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సైన్స్ ల్యాబ్‌ను సందర్శించి సైన్స్ పరికరాలను పరిశీలించగా అవి నాణ్యత ప్రమాణాలు లేకపోవడంతో ఆగ్రహించారు. ప్రత్యేకాధికారి శ్రీదేవిని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన విద్యతో పాటు మెనూ, ఇతర మౌలిక సదుపాయాల కల్పించాలన్నారు. ఆయనతో పాటు డిప్యూటీ డీఈవో ఐ.వెంకటరావు ఉన్నారు.



ఎస్‌వోను ప్రశ్నిస్తున్న విప్ కూన రవికుమార్

(Dwaraka) https://t.me/telugudailynews

సంక్షిప్తం..



ఎంపీపీ కారు దగ్ధం

» తప్పిన పెనుప్రమాదం

జి.సిగడాం, జనవరి 4: మండల పరిషత్ అధ్యక్షురాలు డొంక సూరీడమ్మకు చెందిన మారుతి సిఫ్ట్ కారు దగ్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం పదిరోజుల పాటు నిర్వహిస్తున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ఎంపీపీ సొంతంగా కారుపెట్టుకున్నారు. గురువారం దేవరవలసలో జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి హాజరై అనంతరం వెలగాడ గ్రామ సమీపంలో మార్గ మధ్యంలో ఇంజను వేడెక్కి పొగలు రావడంతో అప్రమత్తమైన డ్రైవర్ చాకచక్యంగా కారు ఆపి బయటకు తలుపులు తెరచి ఎంపీపీ డొంక సూరీడమ్మ, భర్త సవరయ్యకు ఎటువంటి ప్రమాదం జరగకుండా తప్పించారు.



పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్యాయత్నం

రాజాంరూరల్, జనవరి 4: మండలం బొద్దాం గ్రామానికి చెందిన మడ్డు పద్మ గురువారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారి వాసుదేవ రావు చికిత్స అందించారు. భర్త హరి ఎప్పటికప్పుడు మద్యం సేవించి వచ్చి తనను హింసిస్తున్నందున భర్త సమక్షంలోనే పురుగుల మందు సేవించినట్టు తెలిపింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

మెళియాపుట్టి, జనవరి4 : మండలం నడసంద్ర గ్రామానికి చెందిన సంతోష్ మజ్జి (37) ద్విచక్రవాహనంపై వస్తుండగా కొసమాళ జంక్షన్ వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయమవడంతో మెళియాపుట్టి ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యానికి టెక్కలి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మద్యం దుకాణంలో చోరీ

భామిని, జనవరి 4: మండల కేంద్రమైన భామినిలో మద్యం దుకాణంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. దుకాణం తాళాలు కోసి దుండకులు చోరీకి పాల్పడ్డారు. సుమారు రూ.30 వేలు విలువ చేసే మద్యం బాటిల్స్ చోరీకి గురైనట్టు షాపు యజమాని తెలిపారు. సమాచారం తెలుసుకున్న బత్తిలి ఎస్ఐ ఎం. ముకుందరావు సంఘటనా స్థలానికి చేరుకొని చోరీపై ఆరా తీశారు.

విద్యుదాఘాతంతో దివ్యాంగుడి దుర్మరణం

బొంతుపేట(లావేరు), జనవరి 4 : మండలం బొంతుపేటకు చెందిన దివ్యాంగుడు విద్యాదాఘాతానికి గురై మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. వివరాలు ఇలా గ్రామానికి చెందిన బొంతు గోవింద (46) నిద్ర లేసిన వెంటనే బహిర్భూమికి వెళ్లాడు. అప్పటికే అక్కడ తెగిపడి ఉన్న విద్యుత్ తీగలపై కాలు వేయడంతో విద్యుదాఘానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. గోవింద తల్లి తవుడమ్మ కూలి పని చేసి వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తున్నారు. ఇతని తండ్రి బొంతు లక్ష్మునాయుడు మూడేళ్ల కిందట అనారోగ్యం తో మృతి చెందగా, తమ్ముడు శీను కూడా ఇటీవల గోదావరి పుష్కరాలకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తనకు ఆసరాగా ఉన్న కుమారుడు కూడా దుర్మరణం చెందడంతో తల్లి తవుడమ్మ కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. గోవింద మృత దేహాన్ని శవ పంచ నామా చేసి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గోవింద మృతి పట్ల గ్రామ పెద్దలు బొంతి వెంకటరమణ, సూర్యనారాయణ, వి.జగదీష్‌తోపాటు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.



ప్రమాదంలో మృతి చెందిన గోవింద

గొబ్బూరులో కొండచిలువ హతం

గొబ్బూరు(జి.సిగడాం), జనవరి 4: మండలం గొబ్బూరు గ్రామ సమీపం గల పంట పొలాల్లో గురువారం 15 అడుగుల పొడవు గల కొండచిలువను రైతులు గుర్తించారు. పొలం పనులు చేస్తుండగా కొండచిలువ రైతుల కంట పడడంతో పలువురు పరుగులు తీసి గ్రామంలోని మరికొంత మందిని తీసుకువెళ్లి కొండచిలువను హతం చేశారు. అయితే గ్రామానికి సమీపంలో మడ్డువలస కాలువ ఉండడం, ఇటీవల రబీ పంటలకు కాలువ నుంచి నీటిని విడుదల చేయడంతో మడ్డువలస జలాశయం నుంచే కాలువల ద్వారా కొండచిలువ పొలాల్లోకి చేరిందని స్థానికులు తెలిపారు. పంట పొలంలో కొండచిలువను హతం చేసి గ్రామస్థులకు చూపించేందుకు గ్రామంలోకి తెచ్చారు. అనంతరం కొండచిలువను ఖననం చేశారు.



గ్రామస్థుల చేతిలో హతమైన కొండచిలువ

తేనెటీగల దాడిలో విద్యార్థులకు గాయాలు

గరికిపాడు (సంతకవిటి), జనవరి 4: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులు విరామ సమయంలో మరుగుకు గరికిపాడు పంచాయతీ పరిధిలో గల పెట్రోల్ బంకు సమీపంలో తోటలోకి వెళ్లారు. ఈ సమయంలో చెట్టుపై ఉన్న తేనెటీగల పట్టు చెలరేగడంతో ఒక్కసారిగా అవి విద్యార్థులపై దాడిచేశాయి. దీంతో విద్యార్థులను పరుగులు తీశారు. అయినా తేనెటీగలు వెంటబడి దాడిచేయడంతో పది మంది విద్యార్థులు గాయపడ్డారు. వెనువెంటనే వారు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స పొందారు. గాయపడిన వారిలో సీహెచ్ సాయి, ఆర్. గోవిందరావు, కె.రాంబాబు, ఇల్లిపల్లి మోహనరావు, డి.ధనలక్ష్మి, సీహెచ్. శారద, జి.వీరబాబు, కె.నూకారావులతోపాటు మరో ముగ్గురున్నారు. వీరి తలపై, చేతులపైన ముఖంపై తేనెటీగలు కాటువేయడంతో తీవ్ర అస్వస్థతకు లోనై ఆసుపత్రిలో చేరారు. అయితే వైద్యాధికారిని భార్గవి విద్యార్థులకు చికిత్సను అందించడంతో వారికి ఉపశమనం కలిగింది. కొంత మంది విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో సాయంత్రం వరకు ఆసుపత్రిలోనే ఉంచి వైద్యసేవలు అందించారు. మిగిలిన వారు చికిత్స అనంతరం కళాశాలకు, ఇళ్లకు వెళ్లారు.



గాయాలను చూపిస్తున్న విద్యార్థులు

చెరకు లారీ బోల్తా.. త్రుటిలో తప్పిన ప్రమాదం

చిన్నయ్యపేట (రేగిడి), జనవరి 4: రాజాం-పాలకొండ ప్రధాన రహదారి చిన్నయ్యపేట వద్ద దేవుదల, పుర్లి గ్రామాలకు వెళ్లే బీటీ రహదారిలో చెరకు లారీ గురువారం బోల్తా పడింది. వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు చిన్నయ్యపేట బస్‌షెల్టర్, కల్వర్టుల వద్ద ప్రయాణికులు వేచి ఉన్నారు. ఈ సమయంలో చెరకు లారీ బోల్తాపడ్డంతో ప్రయాణికులు పరుగులు తీశారు. దీంతో పెనుప్రమాదం తప్పింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచార బోర్డులు, సెలూన్ సెంటర్ దుకాణాలకు నష్టం వాటిల్లింది. చెరకు లారీలు, ట్రాక్టర్లతో చెరకును సంకిలి ప్యారీ చక్కెర కర్మాగారానికి పరిమితికి మించి లోడు చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధాన రహదారి డబుల్ రహదారి అయినప్పటికీ ట్రాక్టర్లతో భారీగా చెరకు లోడు వేయడంతో పాలకొండ - విశాఖ వెళ్లే బస్సులతోపాటు రాజాం వెళ్లే తెలుగువెలుగు బస్సులు వీటివలన ఇబ్బందులతోపాటు సమయపాలన లేకుం డా బస్సులు వెళ్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక లోడుతో వస్తున్న చెరకు లోడ్లతో పట్టణవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పోలీసు అధికారులు చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి అధిక లోడుతో వస్తున్న చెరకు లారీలు, ట్రాక్టర్లను నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అధిక లోడుతో వస్తూ బోల్తాపడిన చెరకు లారీ

గాయపడిన వ్యక్తి మృతి

మందస, జనవరి 4: మందస పట్టణానికి చెందిన సుదర్శనపాఢి (51) గురువారం విశాఖపట్నంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం పలాస నుంచి మందసకు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడను 108 వాహనంలో పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా, అక్కడి నుంచి విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు. మందస ఎస్ఐ వై.రవికిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు..

కోనాడ జంక్షన్ (పూసపాటిరేగ), జనవరి 4: మండలంలో కోనాడ జంక్షన్ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఎచ్చెర్ల పోలీసు క్వార్టర్స్‌కు చెందిన గాదిపల్లి అప్పలనాయుడు, సన్యాసమ్మ ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కోనాడ జంక్షన్ వద్ద మలుపు తిరుగుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకుంది. ఈసంఘటనలో ద్విచక్రవాహనం రోడ్డు పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొనటంతో ఇరువురికీ తీవ్ర గాయాలయ్యాయి. ఎచ్చర్ల నుంచి తమ స్వగ్రామమైన తాడివాడ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను హైవే పెట్రోల్‌కు చెందిన వాహనంపై చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ANDHRA JYOTHI CLASSIFIEDS

WANTED

10వ తరగతి చదివి సొంత మోటారు సైకిల్ కలిగిన 30 సం॥లలోపు యువకులు కాకినాడలో పనిచేయుటకు కావలెను. ఫోన్: 0884-2333001

AJD:419892

★ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 9640134854, 9640135089.

AJY_438672

గోల్డ్ ఫైనాన్స్

■ **గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో** తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. **96427 96420, 96427 96421**

AJO-433414

BUSINESS OFFER

★ రూ.500 పెట్టుబడితో నెలకు అధికంగా లాభాలను ఆర్జించే అద్భుతమైన అవకాశం కొరకు సంప్రదించండి ☎ **9100889946 / 9100889947**

AJH-15888

LOANS

★ అపరిమిత రుణాలు!!! ఆస్తి పై విద్యార్థులకు, రైతులకు, కొత్త వ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంకు తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. Unlimited Finance. ఫోన్: 8054949494, 8054959595 AJH-510

ఆంధ్రజ్యోతి

అచిరకాలంలో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లలో ఏ నెంబరు కైనా ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

ఫోన్ నెంబర్లు
ACM : 99854 11514
CO : 99854 00079
ACO : 99854 11535
Office : 08942 - 281995

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

క్లాసిఫైడ్స్ సంప్రదించాల్సిన నెంబర్లు:
శ్రీకాకుళం: 9985465497
నరసన్నపేట: 9985425891
టెక్కలి: 9949607029
పలాస: 9985411524
సోంపేట: 9989281099
రాజాం: 9573179776

పలాస

నియోజకవర్గం

బాధిత కుటుంబాలకు పరామర్శ

పలాస,జనవరి4: చినబాడంలో మృతిచెందిన ఎస్.తులసమ్మ, కేశుపురంలో భరత్‌పాత్రో, నారాయణపురంలో మృతి చెందిన చింతవ నమాలి కుటుంబాలను వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పల రాజు గురువారం పరామర్శించారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్, వల్లభ వైకుంఠరావు, అప్పో, సత్యనారాయణ ఉన్నారు.



సంక్షిప్తం



దుప్పట్లు పంపిణీచేస్తున్న తిరుపతిరెడ్డి

దుప్పట్ల పంపిణీ

మందస, జనవరి 4: స్థానిక షిర్డీ సాయి ధ్యానమందిరం వద్ద ఎర్నాగుల దుర్గాగురుస్వామి స్మారకార్థం గురువారం పేదలు, సంచార జాతుల వారికి దుప్పట్లు సంఘ సేవకులు గిన్ని తిరుపతిరెడ్డి పంపిణీచేశారు.కార్యక్రమంలో ఎర్నాగుల సుభద్ర, నాగరాజు, శ్రీనివాసరావు, హరిశ్చంద్ర, కె.వల్లభరావు, పి.మన్మథరావు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు...

వజ్రపుకొత్తూరు: మండలంలోని మెట్టూరు హైస్కూల్‌లో విద్యార్థులకు స్కూల్ కమిటీ చైర్మన్ దాసరి పుణ్యవతి ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఒక్కో విద్యార్థికి రెండుజతల దుస్తులను అందించినట్లు హెచ్‌ఎం సోమేశ్వరరావు తెలిపారు.



ప్రారంభానికి నోచుకోని ఆరోగ్యకేంద్రం భవనం

పనులు పూర్తైనా.. ప్రారంభించరూ..!

బుడార్సింగి(హరిపురం) జనవరి4: మందస మండలంలోని బుడార్సింగిలో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం భవనం ప్రారంభానికి నోచుకోవడంలేదు. సుమారు రూ.12లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవనం పూర్తై రెండు నెలలు గడుస్తోంది. ప్రస్తుతం అద్దెభవనంలో ఆరోగ్య కేంద్రం నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామంలో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భవనం ప్రారంభిస్తే.. రోగులకు పూర్తిస్థాయిలో సేవలందించే సౌకర్యం కలుగుతుంది. అధికారులు స్పందించి భవనం ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని స్థానికులతోపాటు వైద్య సిబ్బంది కోరుతున్నారు.

నేటి నుంచి కబడ్డీ పోటీలు

పెదమురహరిపురం(పూండి),జనవరి4: పెదమురహరిపురం మంకినమ్మ మైదానంలో శుక్రవారం నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు పీఎంపురం యూత్ ప్రతినిధులు షణ్ముఖరావు, నాగేశ్వరరావు, కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు వైసీపీనియోజకవర్గ కన్వీనర్ అప్పలరాజు, సర్పంచ్ కలిశెట్టి పార్వతిగోపాల్, ఎంపీపీ వసంతరావు ప్రారంభిస్తారని పేర్కొన్నారు.40జట్లు పోటీల్లో పాల్గొనే టోర్నీలో తొలిరోజు పీఎంపురం, హరిదాసుపురం, చినమురహరిపురం, ఉద్దానరామకృష్ణాపురం జట్లు పోటీపడనున్నట్లు తెలిపారు.

అభివృద్ధి చూసి ఆదరించండి

ఎమ్మెల్యే గౌతు శివాజీ

జీఆర్‌పురం(హరిపురం) జనవరి 4 : మారుమూల గ్రామాల్లో టీడీపీ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని, వీటిని చూసే పార్టీని, ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే గౌతు శివాజీ కోరారు. గురువారం మందస మండలంలోని జీఆర్‌పురంలో సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంతోనే ప్రజాసంక్షేమం సాధ్యమన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు ప్రజల సంక్షేమం కోసమేనని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం కుంటికోటలో జన్మభూమి-మాఊరు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి జయలక్ష్మీతాతారావు, జడ్పీటీసీ సభ్యురాలు సవరకుమారి, టీడీపీ మండలాధ్యక్ష కార్యదర్శులు దాసరి తాతారావు, రట్టి లింగరాజు, తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు, ఈవోఆర్డీ బి.రాజేశ్వరరావు, ఆర్‌ఐ అమర్‌నాథ్, ఏవో కిల్లి పోలారావు, నాయకులు సారదూర్వాసులు, బమ్మిడి కర్రయ్య, పుల్లావాసు, జుత్తు అమ్మినాయుడు, చిరంజీవులు, గుంట నారాయణరావు, బావన దుర్యోధన, దుంపల లింగరాజు, బి.రవి, రాజేష్, అందాల అప్పారావు, శిర్ల కృష్ణారావు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఎస్టీలో చేర్పించండి

ఉద్దానగోపినాథపురం(పూండి): మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలనిమత్స్యకారులను డిమాండ్‌చేశారు. గురువారం వజ్రపుకొత్తూరు మండలంలోని ఉద్దానగోపినాథపురంలో సర్పంచ్ కర్ని లావణ్య అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో మత్స్యకార ప్రతి నిధులు బచ్చల అప్పారావు, మదనాల జోగారావు,కర్నిశ్రీను మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ▶▶ పీఎంపురంలో సర్పంచ్ కలిశెట్టి పార్వతి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమిలో అడంగళ్ కాపీలు అధికారులు ఇవ్వడం లేదని పలువురువాపోయారు. ▶▶పాతటెక్కలిలో సర్పంచ్ పిరియా రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆధార్‌లో అచ్చుతప్పుల వల్ల పింఛన్లకు నోచుకోలేకపోతున్నామని పలువురు తెలిపారు. మడేవానిపేటకు మినీఅంగన్‌వాడీ కేంద్రం మంజూరు చేయాలని, 540 మంది హైస్కూల్‌లో అభ్యసిస్తున్నా, అదనపు గదులులేక ఇబ్బంది పడుతున్నట్లు గ్రామస్థులువిన్నవించారు. ▶▶ఎస్‌జీపురంలో సర్పంచ్ గంగిట్ల గున్నమ్మ అధ్యక్షతన జరిగిన సభలో పింఛన్లు, రేషన్‌కార్డులు అందరికీ అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమాల్లో తహసీల్దార్ రమణయ్య, ఎంపీడీవో తిరుమలరావు,ఎంఈవో పి.కృష్ణప్రసాద్,గోవిందుపాపారావు, ఆర్‌ఐ శేషగిరి, మాజీ ఎంపీపీ ఎం.సూర్యనారాయణ, కోఆప్షన్ సభ్యుడు సూర్యనారాయణ, వైస్‌ఎంపీపీ దాసరి జేజేరావు, ఎంపీటీసీ సౌజన్యగిరి,పశువైద్యాధికారి మెట్టపాపారావు, డీటీ అప్పలస్వామి, జోగారావు, టీడీపీ నాయకుడు ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.





జీఆర్‌పురంలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే శివాజీ ◀

ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతిపత్రం అందజేస్తున్న మత్స్యకారులు ▶

నేటి మకరజోలలో

మందస: మందస మండలంలోని మకరజోల, బాలిగాం, సరియాపల్లి, సువర్ణపురంలో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.చంద్రకుమారి ఓ ప్రకటనలో తెలిపారు

గరుడభద్ర, రాజాంలో....

వజ్రపుకొత్తూరు:మండలంలోని గరుడభద్ర, రాజాం, బాతుపురం పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు సభలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తిరుమలరావు తెలిపారు. తహసీల్దార్ బృందం బైపల్లి, బాతుపురం సభల్లో , ఎంపీడీవో బృందం గరుడభద్ర, రాజాంసభల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. .

పరిష్కారం కాని జన్మభూమి ఎందుకు ?

బహిష్కరించిన వైసీపీ కౌన్సిలర్ బాలమ్మ

పద్మనాభపురం(పలాస), జనవరి4: సమస్యలు పరిష్కారం కాని జన్మభూమి కార్యక్రమాలు ఎందుకు నిర్వహిస్తున్నారని రెండో వార్డు వైసీపీ కౌన్సిలర్ బతకల బాలమ్మ అధికారులను నిలదీశారు. కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. గురువారంకమిషనర్ ఎన్.రమేష్‌నాయుడు అధ్యక్షతన మున్సిపాల్టీలోని మొగిలిపాడు, పద్మనాభపురంల్లో జన్మభూమి గ్రామసభలు ఏర్పాటుచేశారు. పద్మనాభపురంలో జరిగన సభలో కౌన్సిలర్ బాలమ్మ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో పెండింగ్ సమస్యలు లెవనెత్తినా నేటికీ అపరిష్కృతంగానే ఉన్నాయని ఆరోపించారు. పనులు కాని కార్యక్రమాలు నిర్వహించడం దండగఅని కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు వెళ్లిపోయారు. ▶▶ మొగిలిపాడు జన్మభూమి సభలో ఆర్‌డీఏంఎ రమేష్ ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలను వివరించారు. పట్టణంలో పక్కాగృహాల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు లొడగలకామేశ్వరరావు యాదవ్, వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ, సీహెచ్‌సీ చైర్మన్ గాలి కృష్ణారావు, మాజీ ఎంపీపీ నిమ్మాన బైరాగి, పుట్టా లోకనాథం, టీపీఎస్ హెచ్.సత్యనారాయణ పాల్గొన్నారు.



గ్రామసభ బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తున్న బతకల బాలమ్మ

చెంబు సంస్కృతికి స్వస్తి పలకండి

ఎంఈవో కృష్ణప్రసాద్, ఎంపీడీవో సూర్యనారాయణ



రంగోయిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రంగోయి(పలాస),జనవరి4:చెంబు సంస్కృతికి స్వస్తి పలకాలని ఎంఈవో పి.కృష్ణప్రసాద్, ఎంపీడీవో పి.సూర్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారంప్రతిఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలని రంగోయి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంకృష్ణరాజు, సీఓ పి.బాలరాజు, కె.దుర్యోధన పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ అందరి బాధ్యత

వెంకటాపురం(వజ్రపుకొత్తూరు): స్వచ్ఛభారత్- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధన అందరి బాధ్యత అని తెలుగు యువత మండలాధ్యక్షుడు మరడదుర్యోధనరెడ్డి తెలిపారు.గురువారం వెంకటాపురంలో పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛసిక్కోలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మామిడి అప్పారావు, గాలి ఆనందరావు, మరడ తిరుమలరెడ్డి,నీలాపు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు,వైద్యసిబ్బందిపాల్గొన్నారు. ▶▶ వజ్రపుకొత్తూరు హైస్కూల్ హెచ్‌ఎం సారథినాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ సిక్కోలు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గజేంద్ర, టొంకారావు, వీఆర్‌వో ఎర్రయ్య పాల్గొన్నారు

వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన

పాతటెక్కలి(పూండి): పాతటెక్కలిలోప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని జడ్పీహైస్కూల్ హెచ్‌ఎం ఎస్.ఎర్రంన్నాయుడు, సర్పంచ్ పిరియా రమణమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు, అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో తహసీల్దార్ రమణయ్య, మాజీ ఎంపీపీ మల్లా సూర్యనారాయణ, ఎంఈవో కృష్ణప్రసాద్, ఆర్‌ఐ గాలి శేషగిరి, మాజీ సర్పంచ్ పిరియా శివప్రసాద్, మండల కోఆప్షన్ సభ్యుడు నెయ్యిల సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు సౌజన్యగిరి, వైస్‌ఎంపీపీ దాసరి జేజేరావు, టీడీపీ మండలాధ్యక్షుడు గోవిందుపాపారావు, ఉపాధ్యాయులు ఎన్.రమేష్, చినబాబు, కైలాసరావు, గౌరీశంకర్, లేపాక్షి, లావణ్య పాల్గొన్నారు.



పాతటెక్కలిలో మరుగుదొడ్లపై ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

వంతెన పూర్తికాదు.. వెతలు తీరవు

ఇదీ బహాడపల్లి- అక్కుపల్లి రహదారిలో దుస్థితి

బాహాడపల్లి(హరిపురం) జనవరి 4:మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని తీర ప్రాంతాలను కలిపే బహాడపల్లి-అక్కుపల్లి రహదారిలో శ్రీరాంనగర్ సమీపంలో వంతెన నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు, వాహన చోదకులకు ఇక్కట్లు తప్పడంలేదు. ఏడాది కిందట రూ.ఆరు కోట్లతో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో బహాడపల్లి నుంచి పనులు ప్రారంభించగా, కొంత మేర తారు రోడ్డు వేసి విడిచిపెట్టారు. దీంతో పాటు సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వంతెనపనులు సైతం అర్ధాంతరంగా నిలిచిపోయాయి. వంతెన పక్కగుండా ప్రత్యామ్నయ రహదారి నిర్మించినా వర్షం కురిస్తే కనీసం అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొంది. అధికారుల నిర్లక్ష్యం వల్లే కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేయడంలేదని స్థానికులు ఆరోపించారు.



అర్ధాంతరంగా నిలిచిపోయిన వంతెన

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రతిఒక్కరికీ పథకాలు అందజేస్తాం



మాట్లాడుతున్న విఠల్‌రావు

రెంటికోట(పలాస), జనవరి4: ప్రతిపేదవాడికి ప్రభుత్వ పథకాలు అందజేయనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు తెలిపారు. గురువారం మండలంలోని రెంటికోటలో సర్పంచ్ శాసనపురి పావని అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లు అధిక సంఖ్యలో ఇచ్చి సీఎం చంద్రబాబు పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ చైర్మన్ గంగారామ్, ఎంపీడీవో సూర్యనారాయణ, ఆర్ఐ శ్రావణ్ పాల్గొన్నారు.



సీఈవోతో పలాస జీడి వ్యాపారులు

ఫుడ్‌ప్రాసెసింగ్ సదస్సుకు పలాస వ్యాపారులు

పలాస, జనవరి4: విజయవాడలో జరుగుతున్న ఫుడ్‌ప్రాసెసింగ్ సదస్సుకు పలాస ఇంగిలిగాం పారిశ్రామికవాడ వ్యాపారులు సంతోష్‌కుమార్, పీవీ.సతీష్ హాజరైనట్లు సంఘ అధ్యక్షుడు మల్లా రామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో వైఎస్.ప్రసాద్ పిలుపు మేరకు తమ సంఘం నుంచి వ్యాపారులను పంపించామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాణ్యమైన జీడిపప్పు ఏ విధంగా తయారు చేయాలి, ఎగుమతులు, దిగుమతులపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

అడుగడుగునా చెత్త

- ముఖ్యమంత్రి పర్యటనలో పారిశుధ్యసిబ్బంది..
- జంటపట్టణాల్లో పేరుకుపోయిన వైనం

పలాస, జనవరి 4: పలాస-కాశీబుగ్గ మున్సిపాల్టీ పారిశుధ్యసిబ్బంది ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్ఛాపురం పర్యటన పురస్కరించుకొని అక్కడ విధుల్లో నిమగ్నం కావడంతో జంటపట్టణాల్లో అడుగడుగునా చెత్త పేరుకుపోయింది. దీంతో దుర్వాసన వెలువడుతుండడంతో అవస్థలకు గురవుతున్నారు. గతంలో జన్మభూమి సభలు పురస్కరించుకొని ఆయా వార్డులను కనీసం ఆ రోజు చెత్త తొలగించి కాలువలు శుభ్రం చేసేవారు. కాని ప్రస్తుతం ఆ వార్డుల్లో తెల్లసున్నం వేసి విడిచిపెడుతుండడం విశేషం.

రోడ్డుపైనే...

ప్రధానంగా కాశీబుగ్గ బస్టాండు, తాళభద్రరహదారి, న్యూకాలనీ, తిలక్‌నగర్, వెంకటేశ్వరకాలనీ, అన్నపూర్ణాశ్రమం, పెద్దవీధి, గోరువీధి, ఉదయపురం, రాజమ్మకాలనీ ప్రాంతాల్లో చెత్త రోడ్డుపైనే పేరుకుపోయింది. సిబ్బంది సకాలంలో రాకపోవడంతో రెండో వార్డు పద్మనాభపురంలో రోడ్డు పక్కన చెత్త స్థానికులే కాల్చడం విశేషం. మరో రెండురోజులు పరిస్థితి ఇదేవిధంగా ఉంటే మున్సిపాల్టీ చెత్త కుప్పలా మారుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చెత్త తొలగించాలని మహిళలు కోరుతున్నారు.




కాశీబుగ్గ బస్టాండులో పేరుకుపోయిన చెత్త



అక్కుపల్లి రూట్‌లో బీసీ హాస్టల్ పరిసరాల్లో చెత్త

ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం



మున్సిపాల్టీలో పేరుకుపోయిన చెత్త తొలగించడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం. సీఎం పర్యటన పురస్కరించుకొని పారిశుధ్య పనులు నిర్వహించేందుకు కార్మికులను తరలించడంతో ఇబ్బందులొచ్చాయి. జన్మభూమి అనంతరం స్పెషల్ టీమ్‌లు వేసి పారిశుధ్య పనులు నిర్వహిస్తాం.

-ఎస్.రమేష్‌నాయుడు,
మున్సిపల్ కమిషనర్, పలాస-కాశీబుగ్గ

దుర్వాసన భరించలేకపోతున్నాం



చెత్త ఎక్కడివడితే అక్కడ పేరుకుపోయింది. వారంరోజుల నుంచి ఇదే సమస్య ఎదురవుతున్నా సిబ్బంది స్పందించడం లేదు. పరిస్థితి ఇదేవిధంగా ఉంటే మరో రెండురోజుల్లో రోడ్లన్నీ చెత్తతో దర్శనమిస్తాయి. అధికారులు తక్షణమే స్పందించాలి.

-ఎం.శ్రీనివాసరావు,
ఉపాధ్యాయుడు, కాశీబుగ్గ

ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలి



చెత్తను ఎత్తివేయడానికి సిబ్బంది లేకపోతే ప్రత్యామ్నాయ మార్గాలు అధికారులు చూడాలి. ఇటీవల పారిశుధ్య కార్మికుల సమ్మెతో చెత్త నిండిపోయింది. ప్రస్తుతం వేరే మున్సిపాల్టీలో పనిచేయడానికి సిబ్బంది వెళ్లడంతో ఇక్కడ వ్యవహారాన్ని అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం. తక్షణమే చెత్త సమస్యలు పరిష్కరించాలి.

-శంకర్, పలాస



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9440543464 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

పూడికలు తీయండి

సూదికొండకాలనీ(పలాస),జనవరి 4: సూదికొండకాలనీ కాలువల్లో ఏళ్ల తరబడి పూడికలు తీయకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని జి.లావణ్య తెలిపారు.పగలు,రాత్రితేడా లేకుండా దోమలతో ఇబ్బందిపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈవ్యవహారంపై కమిషనర్ ఎస్.రమేష్‌నాయుడును వివరణ కోరగా వారంరోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.



పూడికతీతకు నోచుకోని కాలువ ఇదే

చేయి చేయి కలిపి...రోడ్డు నిర్మించి!

ఆదర్శంగా నిలిచిన మామిడిపల్లి గ్రామస్థులు

మామిడిపల్లి(పలాస), జనవరి 4: గ్రామస్థులంతా చేయిచేయి కలిపి రోడ్డు నిర్మించారు. అధికారులకు సమస్య వివరించి విసిగిపోయిన వారంతా రోడ్డు నిర్మించుకొని ఆదర్శంగా నిలిచారు. పలాస మండలంలోని మామిడిపల్లి గ్రామానికి పక్కారహదారి లేకపోవడంతో పలుసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. బొడ్డపాడు రోడ్డు నుంచి కిలోమీటరు పొడవున్న ఈ రహదారిని నిర్మిస్తే పూర్తి రోడ్డు సౌకర్యం అందుబాటులోకి వస్తుందని స్థానికులు విన్నవించినా స్పందించలేదు. వర్షాకాలంలో రోడ్డుపై మట్టి కొట్టుకుపోవడంతో కనీసం నడిచేందుకు కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది. దీంతో స్థానికులే స్పందించి రహదారిని నిర్మించుకొన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ నారాయణమ్మ, గంగయ్య, పాపయ్య, సోమేశ్వరరావు, అప్పయ్య, జోగారావు, కృష్ణారావు, మాధవరావు, ఎంపీటీసీ సభ్యుడు రామారావు పాల్గొన్నారు.



గోతులు కప్పేందుకు మట్టి వేసిన దృశ్యం

60 శాతం బూత్ కమిటీల ఏర్పాటు

బీజేపీ రాష్ట్రకార్యదర్శి వేణుగోపాలం

రోటరీనగర్(పలాస), జనవరి4: జిల్లాలో ఇప్పటివరకూ 60శాతం బూత్‌కమిటీలు ఏర్పాటుచేసినట్లు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం తెలిపారు. గురువారం పలాసలోని రోటరీనగర్‌గాలిమేడలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 42,335 బూత్ కమిటీలు ఏర్పాటుచేశామని,40 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని తెలిపారు. మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు పూడి తిరుపతిరావు మాట్లాడుతూ శుక్రవారం గాలిమేడ మైదానం వద్ద దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రాంగణంలో పలాస నియోజకవర్గ బూత్ కమిటీ మహాసమ్మేళనం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమానికి కేంద్రమాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీలు సోమువీర్రాజు, పీవీఎస్‌మాధవ్, ఆర్గనైజింగ్‌కార్యదర్శి రవీంద్రరాజు హాజరుకానున్నారని తెలిపారు. సమావేశంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు పాలవలస వైకుంఠరావు, నాయకులు చిరంజీవులు, కంచరాన భుజంగరావు,బాస్కరరావు,కొర్రాయి బాలకృష్ణయాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పైడి వేణుగోపాలం

ప్రతిఇంట్లో గ్యాస్ వినియోగించాలి

అంతరకుడ్డ(పలాస), జనవరి4: ప్రతి ఇంట్లో గ్యాస్ కనెక్షన్ వినియోగించి వంటలు చేసుకోవాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని కౌన్సిలర్ కోత అరుణకుమారి తెలిపారు. గురువారం మున్సిపాల్టీ పరిధి గల అంతరకుడ్డలో దీపం పథకం కింద మంజూరైన గ్యాస్‌కనెక్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఆమె వెంట దాసరి లక్ష్మణ్, అట్టాడ మాధవరావు ఉన్నారు.



గ్యాస్ స్టౌ అందజేస్తున్న అరుణకుమారి

సమాచారం

నేడు ఎన్ఎస్ఎస్ సేవాశిబిరం

పలాస, జనవరి4: స్థానిక సాయిశిరీష డిగ్రీ, శ్రీమేధా జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో పెంటిభద్ర, జయరామచంద్రపురంల్లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవాశిబిరాలు శుక్రవారం ప్రారంభంకానున్నాయని ప్రిన్సిపాల్ బి.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో శ్రమదానం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

7న ఈఎన్‌టీ వైద్యశిబిరం

పలాసలోని ఎస్‌పీవీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలో ఈనెల ఏడోతేదీన ఈఎన్‌టీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి డైరెక్టర్ తమలంపూడి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చెవి, ముక్కు, గొంతుకు,ఎండోస్కోపీ పరీక్షలు సంబంధించిన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రముఖ వైద్యుడు ఎం.సత్యసుభాష్ శిబిరానికి హాజరు కానున్నారని, తెలిపారు.

23న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: స్కీమ్‌వర్కర్స్ సమస్యలు పరిష్కారానికి ఈనెల 23న దేశవ్యాప్తంగా చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, డి.గోవిందరావు పిలుపునిచ్చారు. శ్రీకాకుళంసీఐటీయూ కార్యాలయంలో స్కీమ్‌వర్కర్స్ సమ్మెపోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ.18000 వేలు ఇవ్వాలని, పెన్షన్ రూ. 3000లు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యూటీ అమలుచేయాలని డిమాండ్ చేశారు. 2018-19 సంవత్సరంబడ్జెట్‌లో ప్రభుత్వ పథకాలకు నిధులు పెంచాలని,పథకాలు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు.అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, వెలుగు వీఓఏ, సెర్ప్, ఉపాధి హామీ,ఆరోగ్యమిషన్, సర్వశిక్ష అభియాన్, సాక్షర భారత్,బాలకార్మిక ప్రాజెక్టు నిర్వీర్యంచేస్తుండడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు.

పలాసలో సినిమాలు

- హరిశంకర్-ఎంసీఏ
- రవిశంకర్-ఒక్కక్షణం
- శ్రీవెంకటేశ్వర- హలో
- అన్నపూర్ణ- 2 కంట్రీస్

మందస

- మహేంద్ర- హలో

(Dwaraka) https://t.me/telugudailynews


చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

లారీ: ఆటో ఢీ
ఎనిమిది మందికి గాయాలు

● ఒకరి పరిస్థితి విషమం

రాజాంరూరల్, జనవరి 4: రాజాంలోని శ్రీకాకుళం రోడ్డులో గురువారం రాత్రి లారీ, ఆటో ఢీకొనడంతో మిర్తివలసకు చెందిన ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. శ్రీకాకుళం నుంచి వస్తున్న చెరకు లారీ, రాజాం నుంచి సంతకవిటి మండలంలోని మిర్తివలస వెళ్తున్న ఆటో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఎ.నారాయణరావు, కె.లక్ష్మి, వై.సింహాచలం, జి.కల్యాణి, ఎల్.పార్వతి, డి.మంగమ్మ, ఆర్.మంగమ్మ, జి.చిన్నంనాయుడు, పి.తవిటమ్మలకు గాయాలు కాగా, వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానిక కేర్ ఆసుపత్రికి మెరుగైన వైద్యకోసం తరలించారు. మిగిలిన క్షతగాత్రులను 108లో స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగ్రాతులను టీడీపీ నాయకుడు కొల్ల అప్పలనాయుడు పరామర్శించారు. ఎస్ఐ ఎల్.ఈశ్వరరావు సంఘటన స్థలంలో పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రబ్బరు తోటల పరిశీలన



పర్లాకిమిడి, జనవరి4: గజపతి జిల్లా గుమ్మా సమితిలోగల మున్సింగిలో గిరిజనులు సాగు చేస్తున్న రబ్బరు తోటలను రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ నితిన్‌చంద్ర గురువారం పరిశీలించారు. రబ్బరు నుంచి జిగురు తీసే విధానం అడిగి తెలుసుకున్నారు.అనంతరం గుమ్మా పంచాయతీ కార్యాలయంలో ఐఎవై పథకంలో భాగంగా ఇళ్ల నిర్మాణంపై చర్చించారు. వృద్ధాప్య పింఛన్లు, రేషన్‌సరఫరాపై ఆరాతీశారు. ఆయనతో పాటు కలెక్టర్ సుధామ్సుమోహన్‌శామల్, ఐటీడీఏ పీవో పరిక్షితినిశెట్టి, ఆనంచరణ్‌పాత్రో పాల్గొన్నారు.శుక్రవారం కూడా జిల్లాలో ఆయన పర్యటించనున్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర ప్రిన్సిపల్ కార్యదర్శి నితిన్‌చంద్ర

అంధుల గ్రంథాలయం ప్రారంభం

పర్లాకిమిడిలోని డోలో చెరువు సమీపంలో ఐటీడీఏ నిధులతో నిర్మించిన అంధుల గ్రంథాలయం,రిసోర్స్ భవనాన్ని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ నితిన్‌చంద్ర గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వోద్యోగాల్లో కోటా నాలుగు శాతానికి పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు జగన్నాథరాజు, కలెక్టర్ సుధామ్సుమోహన్‌శామల్, జిల్లా ముఖ్యవైద్యాధికారి పూర్ణచంద్రకౌరొ పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధంకావాలి


మాట్లాడుతున్న అనితారాణిబెహరా

పర్లాకిమిడి,జనవరి4: రానున్న ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని జడ్పీ అధ్యక్షురాలు అనితారాణిబెహరా పిలుపునిచ్చారు. గురువారం పర్లాకిమిడిలో బీజేపీ కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భరత్‌పాయక్, రోజా పాల్గొన్నారు.

ప్రైవేటు బస్సు చార్జీల పెంపు

పర్లాకిమిడి, జనవరి4: రాష్ట్రంలో ప్రైవేటు బస్సుల చార్జీలు పెంచినట్లు రాష్ట్ర రవాణావాణిజ్యవిభాగం ఆదేశాలు జారీ చేసింది. సాధారణ ఎక్స్‌ప్రెస్‌లో కిలోమీటర్‌కు ఒక పైసా, డీలక్స్, ఏసీ బస్సుల్లో రూ.రెండు పైసలు పెంచారు. కొత్త చార్జీల ప్రకారం సాధారణ బస్సుల్లో కిలోమీటర్‌కు ప్రయాణచార్జీ రూ.65 పైసలు, ఎక్స్‌ప్రెస్ చార్జీలు 67 నుంచి 68 పైసలు పెరగనుంది. డీలక్స్‌ల్లో రూ.85 నుంచి 90పైసలు, ఏసీ చార్జీలు రూ.1.11 నుంచి 1.19కు పెంచుతూ ఉత్తర్వులు జారీచేశారు. సాధారణ ఎక్స్‌ప్రెస్‌ల్లో ప్రయాణికులకు కనీస చార్జీ రూ.ఐదు, డీలక్స్‌బస్సులో కనీస చార్జి రూ.13గా ప్రకటించారు.ప్రయాణికుల లగేజీ కి సంబందించి 15 కిలోల వరకూ ఉచితంగా అనుమతి ఇవ్వనున్నారు.ఆ పైబడి లగేజీకి అదనపు చార్జీ వసూలుచేస్తారు. అదనపు చార్జీ కోసం కిలోమీటర్‌కు రూ.ఏడు పైసల చొప్పున వసూలు చేయనున్నారు.



శాంతిభద్రతలపై చర్చ

పర్లాకిమిడి, జనవరి4: శాంతిభద్రత పరిరక్షణ, ట్రాఫిక్ నిబంధనలపై ఎస్పీ అమూల్యకుమార్‌దాస్ గురువారం అధికారులతో చర్చించారు. కాగా రామ్‌నగర్‌లో గల వనదుర్గా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వనభోజనంలో ఎస్పీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అమూల్యకుమార్‌దాస్





స్థల సమస్యపై కొట్లాట

● ఇద్దరికి తీవ్ర గాయాలు

సంగాం(వంగర), జనవరి 4: మండలంలోని సంగాంలో గురువారం రాత్రి స్థల సమస్యపై ఇరువర్గాల మధ్య జరిగిన కొట్లాటలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కొద్దిరోజుల కిందట శ్రీరామ్, సంగాం ఓ ఇంటి స్థలం గురించి గొడవపడడంతో ఈ విషయం పోలీసుస్టేషన్‌కు వెళ్లింది. అప్పట్లో పోలీసులు, గ్రామ నాయకులు సంగాం శ్రీరామ్‌కు రూ.30 వేలు చెల్లించి స్థలం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఈ ఒప్పందంపై ఇద్దరి మధ్య రాజీ కుదరకపోవడంతో గురువారం రాత్రి మాటామాటా పెరిగి కొట్లాటకు దారితీసింది. దీంతో శ్రీరామ్, బద్రోతు సంగాంకు గాయాలుకావడంతో ఆస్పత్రికి తరలించారు. ఒకదశలో గురువారం రాత్రి పోలీసుస్టేషన్ ముందే ఇరువర్గాలు ఘర్షణ పడ్డాయి. దీంతో హెచ్‌సీ కాంతారావు సిబ్బందితో అదుపు చేశారు. ఈ మేరక ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.


గాయపడిన శ్రీరామ్





లీగల్ ప్రకటనలకు
ప్రతి మంగళవారం/శుక్రవారం ఏకాదశి క్లాసిఫైడ్ డిస్‌ప్లేలో మరియు జోన్ పేజీలలో అతి తక్కువ టారిఫ్‌లో కూడా అవకాశం కల్పిస్తుంది. ఈ సదవకాశాన్ని వినియోగించుకోండి
మీ భూమి / ప్లాటు / ఇల్లు / స్థలం లేదా మరేదైనా అమ్మకాలు లేక కొనుగోలుకు లేదా అడ్వకేట్ ప్రకటనలకు భూమి / ఆస్తి వివాదాల పరిష్కారం ఖండన ప్రకటనలు సంబంధించిన వివరాలు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసి చట్టరీత్యా తదుపరి వచ్చే ప్రతిబంధకాలను మీ దరి చేరనీయకండి...
ఆంధ్రజ్యోతి ఇస్తోంది
25% రాయితీ జిల్లాలకు మాత్రమే
సంప్రదించవలసిన సెల్ నెంబర్లు :
శ్రీకాకుళం: 9985465497, 9985447869, నరసన్నపేట: 9985425891, పాలకొండ: 8332979077, టెక్కలి: 9985403659, పలాస: 9985411524, సోంపేట: 9985404254, రాజాం: 9985404768

(Dwaraka) https://t.me/telugudailynews

‘వెనుకబాటు’ నుంచి విముక్తి

కలెక్టర్ ధనంజయరెడ్డి

ఇచ్ఛాపురం (సోంపేట), జనవరి 4 : వెనుకబడిన జిల్లా అన్న అపవాదును తొలగించి ప్రజాప్రతినిధుల సహకారంతో సిక్కోలు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ ధనంజయ రెడ్డి తెలిపారు. ఇచ్ఛాపురంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైసన ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిల్లా పరిస్థితిని కలెక్టర్ వివరించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు జిల్లా యంత్రాంగం పనిచేస్తోందన్నారు. జిల్లాలో 2,85,594మందికి రూ.31కోట్ల మేర పింఛన్లు, 8,00,021 మంది కార్డుదారులకు రేషన్ అందిస్తున్నామని తెలిపారు. చంద్రన్న బీమాలో భాగంగా 5422మందికి రూ.34 కోట్లు చెల్లించామని, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు విద్యుత్ అందిస్తున్నామని, అన్ని వర్గాలకూ తాగునీరు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పొగ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. జిల్లాకు సంబంధించి 71276 ఇళ్లు మంజూరు చేయడంపై కలెక్టర్ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛాంధ్రలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. ఇప్పటివరకు 42శాతం మాత్రమే మరుగుదొడ్లు నిర్మించుకున్నారని తెలిపారు. సిక్కోలులో 2,16,000 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉన్నప్పటికీ.. 1,26,00 మాత్రమే నిర్మించామని చెప్పారు. త్వరలోనే 90వేల మరుగుదొడ్లు నిర్మించి మార్చి31నాటికి బహిరంగ మలవిసర్జన జిల్లాగా మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఉపాధిహామీలో జిల్లా రికార్డు స్థాయిలో 32శాతం మేర వృద్ధి సాధించిందన్నారు. రూ.230కోట్ల వేతనాలు చెల్లించగా రూ.154కోట్ల పనులు చేశామని వివరించారు. వివిధ రకాల పథకాలకు సంబంధించి రూ.370 కోట్లు లబ్ధిదారులకు చెల్లిస్తున్నామని చెప్పారు. జిల్లాలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. జన్మభూమిలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తున్నామని, మరో 50వేల ఫిర్యాదులు 11వ తేదీలోగా పరిష్కరిస్తామని తెలిపారు. దీని కోసం ఆగస్టు, సెప్టెంబర్‌లో రెవెన్యూ యంత్రాంగం గ్రామాల్లోకి వెళ్లిందన్నారు. రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం ద్వారా 75వేల అర్జీలు పరిష్కారమయ్యాయన్నారు. ఈ నెల నుంచి ఇల్లాలికి ఇంటి పట్టా, రైతన్నకు భూమిపట్టా కార్యక్రమంద్వారా 5వేల పట్టాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వంశధార ప్రాజెక్టు కల నెరవేరబోతోందన్నారు. ఈఏడాది రబీ సీజన్‌కు 2.50లక్షల ఎకరాల నుంచి 3.50లక్షల ఎకరాలకు నీరందించామని, వచ్చేఏడాది 5లక్షల ఎకరాలకు నీరందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.


సీఎంతో మాట్లాడుతున్న కలెక్టర్

జన్మభూమి గ్రామసభలకు జగడాలు వీడడం లేదు. మూడోరోజు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభల్లో అధికారుల తీరుపై నిరసనలు వ్యక్తమయ్యాయి. కొన్నిచోట్ల అధికార, విపక్ష నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మందస మండలం పిడిమందసలో అభివృద్ధి పనుల విషయంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ జరుగగా..సంతకవిటి మండలం తమరాంలో అధికారులను స్థానికులు తీవ్రస్థాయిలో నిలదీశారు. మెళియాపుట్టి మండలం వసుంధరలో తెలుగుతమ్ముళ్ల మధ్య గలాట చోటుచేసుకుంది. భామిని మండలం నేరడి గ్రామసభ రాసాభాసగా మిగలగా..సీతంపేట మండలంలో నాలుగు పంచాయతీల్లో గిరిజనులు గ్రామసభలు బహిష్కరించి నిరసన తెలిపారు.

జగడాల.. జన్మభూమి..!


పిడిమందసలో ఇరువర్గాల మధ్య తోపులాట

- రసాభాసగా మారిన గ్రామసభలు
- తోపులాటలు, వాగ్వాదాలు
- సీతంపేటలో నాలుగు పంచాయతీల్లో బహిష్కరించిన గిరిజనులు

తమరాం(సంతకవిటి), జనవరి 4: తమరాంలో గురువారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులపై వైసీపీ నాయకురాలు సర్పంచ్ ఎం.రాధ విరుచుకుపడ్డారు. గ్రామం లో అర్హులు ఉన్నప్పటికీ పింఛన్లు, రేషన్‌కార్డు లు, ఇతర పథకాలు అమలు చేయడం లేదని నిలదీశారు. బాధితులతో పాటు, వైసీపీ నాయకులు వేదికపైకి దూసుకుపోయారు. అక్కడ జనం సైతం కేకలు వేస్తూ అధికారుల తీరును నిరసించడంతో ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ఆందోళనకారులను అదుపులోకి తెచ్చారు. ఎంపీడీవో వేణుగోపాలనాయుడు మాట్లాడుతూ.. పింఛన్ల మంజూరుకు డీఆర్‌డీఏ అధికారులకు నివేదిస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.రామారాయపురంలో తహసీల్దారు సురేష్ గ్రామసభను ప్రారంభిస్తూ జన్మభూమి ఆవశ్యకత వివరిస్తుండగా.. వైసీపీకి చెందిన సర్పంచ్ ఎన్ని శ్రీనివాసరావు జోక్యం చేసుకుంటూ... జనాన్ని హింసించడానికా జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామ సభల్లో టీడీపీ సీనియర్ నాయకుడు కొల్ల అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ గంగ్రేటి కేసరి హాజరై చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉప కార వేతనాలు, చంద్రన్న బీమా పథకాలు, ఇత ర సంక్షేమ పథకాలను పంపిణీచేశారు. కా ర్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జి.కృష్ణారావు, ఎంపీడీవో వేణుగోపాలనాయుడు, తహసీల్దారు గార సురేష్, జన్మభూమి కమిటీ సభ్యుడు గురుగుబిల్లి తవిటినాయుడు సర్పంచ్‌లు బొడ్డేపల్లి వెంకటమ్మ, పొన్నాడ అప్పలనాయుడు, ఎంపీటీసీ సభ్యులు రాజాపు కృష్ణ, లక్ష్మి, అధికారులు ప్రభాకరరావు, రాజమోహన్, జగన్మోహన్, రంగారావు, గట్టి భార్గవి, ఆకిరి భార్గవ్ పాల్గొన్నారు.


ఎంపీడీవోతో గ్రామస్థుల వాగ్వాదం

పిడిమందసలో టీడీపీ-వైసీపీ నేతల మధ్య ఫైట్

పిడిమందస(హరిపురం) జనవరి 4: మందస మండలం పిడిమందసలో గురువారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభ రణరంగంలా మారింది. ఎంపీడీవో పడాల చంద్రకుమారి ఆధ్వర్యంలో సభ సజావుగా సాగుతుండగా.. పింఛన్లు, ఉపకార వేతనాలపై వెలుగు అధికారులను గ్రామస్థులు సభలో నిలదీశారు. అనంతరం అభివృద్ధి పత్రాల పేరిట ప్రభుత్వం ముద్రించిన రోడ్డు నిర్మాణంపై వైసీపీకి చెందిన జగదీశ్, మహిమారావు, విజయశ్రీ అధికారులను నిలదీశారు. దీంతో టీడీపీ నాయకులు జయరాజు, లింగరాజు తదితరులు వారిని అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. ఆనక ఒకరిపై ఒకరు పిడిగుద్దులు గుద్దుకున్నారు. ఈ ఘటనతో నిర్ఘాంతపోయిన అధికారులు సభావేదిక నుంచి పరుగులు తీశారు. ఆ సమయంలో ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్ ఇరువర్గాలకు స సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అయితే.. అరుపులు, కేకలు తగ్గకపోవటంతో ఎంపీడీవో చంద్రకుమారి మందస పోలీసులకు ఫోన్‌చేసినా స్పందించకపోవడంతో డీఎస్పీకు సమాచారం అందించారు. పోలీసులు రాకతో గ్రామస్థులు జారుకున్నారు. అధికారులు గ్రామసభను అర్థాంతరంగా నిలిపి... నర్సింగపురంలోని గ్రామసభకు అధికారులు వెళ్లారు. అనంతరం సర్పంచ్ సవర జయ అధ్యక్షతన నర్సింగపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్ శ్రీనివాసరావు, జేఈఈలు రమణమూర్తి, ఎంసీహెచ్ శ్రీనివాసరావు, వైద్యులు శరత్‌చంద్ర, బి రవి, కె.ఉమాభారతి, ఉదయ్, ఐసీడీఎస్ పీవో లు రంగలక్ష్మి, యు.లత, శారదాబాయి ఉన్నారు.

వసుంధరలో తెలుగు తమ్ముళ్ల మధ్య గలాట

వసుంధర(మెళియాపుట్టి), జనవరి4 : వసుంధర గ్రామమంతా టీడీపీ వారే అయినప్పటికీ నాయకుల మధ్య మనస్పర్ధలు జన్మ భూమి గ్రామ సభ సాక్షిగా గురువారం బహి ర్గతమయ్యాయి. ఎంపీపీ సలాన రాజేశ్వరి స్వ గ్రామమైన వసుంధరలో గురువారం జన్మభూమి-మా ఊరు గ్రామసభను అధికారులు ని ర్వహించారు. గ్రామసభలో పథకాలపై మాజీ ఎంపీపీ సలాన మోహనరావు మాట్లాడుతుం డగా.. జన్మభూమి కమిటీ సభ్యుడు బొచ్చ లచ్చుమయ్య మరుగు దొడ్లకు బిల్లులు చెల్లించాలని ప్రత్యేకాధికారిని కోరారు. ఇందుకు సలాన వర్గీయులు అడ్డుతగి లారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగి తోపులాటకు దారితీసింది. అప్రమత్తమైన పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు., ప్రత్యేకాధికారి సీతారామా రావు, ఎంపీడీవో సలాన చిరంజీవులు, ఏవో వై.వి ద్య, ఎంఈవో దేవేం ద్రరావు పాల్గొన్నారు.

నేరడి గ్రామసభ రసాభాస

భామిని, జనవరి 4: నేరడిలో గురువారం ని ర్వహించిన జన్మభూమి కార్యక్రమం రసాభా సాగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేపట్టిన అనం తరం ఉపాధి పనులపై సమీక్షిస్తూ మరుగు దొడ్లను అంతా నిర్మించాలని ఈసీ నర్సింహరా వు తెలియజేయడంతో గ్రామస్థులంతా ఒక్క సారిగా సమస్యలను ఏకరవు పెట్టారు. మరుగుదొడ్లు నిర్మించి ఆరు నెలలు గడుస్తున్నా బి ల్లులు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. దీనిపై అధికారులు నచ్చజెప్పినా గ్రామస్థులు వినలేదు


అధికారులతో మహిళ వాగ్వాదం

ఆ నాలుగు పంచాయతీల్లో..

సీతంపేట రూరల్, జనవరి 4: మండలంలో గురువారం నిర్వహించిన తలపెట్టిన జన్మభూమి గ్రామసభలను గిరిజనులు బహిష్కరించారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, పెన్షన్‌లు మంజూరు చేయడం లేదని, బోయ వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం పట్ల నిరసిస్తూ దారపాడు, కిల్లాడ, కుసిమి, కోడిశ పంచాయతీల్లో గ్రామసభలను గిరిజనులు బహిష్కరించారు.

సంక్షిప్తం


కొత్తపేటలో క్రీడాకారులు

క్రీడాకారులు మరింత రాణించాలి

కొత్తపేట(కోటబొమ్మాళి), జనవరి4 : క్రీడాకారులు మరింత ఉత్తేజవంతులై క్రీడల్లో రాణించాలి. సమాజానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కొత్తపేట కింజరాపు యువసేన సభ్యులు ఆకాంక్షించారు. ఈమేరకు గురువారం పలువురు క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో కోటబొమ్మాళి, కొత్తపేట పేరును ఇనుమడింపజేయాలని కోరారు. రాష్ట్ర రవాణా, బీసీ, క్రీడాశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో జిల్లాలో అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనీ.. తద్వారా ప్రతి క్రీడాకారుడు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని యూత్ సభ్యులు ఆకాంక్షించారు.


ర్యాలీలో మంత్రి అచ్చెన్నాయుడు

ఓడీఎఫ్ గ్రామాలకై విద్యార్థులు పాటుపడాలి

నర్సిపురం (నందిగాం), జనవరి4 : ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు ముఖ్య పాత్ర పోషించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. గురువారం నర్సిపురంలో టెక్కలి మండలం కె.కొత్తూరు దరి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విద్యార్థులు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఓడీఎఫ్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు రామకృష్ణ, ఉదయ్, మురళి, శ్రీహరి, స్థానిక నాయ కులు పి.అజయ్‌కుమార్, ఎం.బాలకృష్ణ, పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూటాన్ జయంతి

నందిగాం, జనవరి4 : నందిగాం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రముఖ శాస్త్రవేత్త ఇజాక్ నూటాన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. భౌతికశాస్త్ర ఉపాధ్యాయిని కాత్యాయినీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నూటాన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ జి.లక్ష్మమ్మ, పలువురు ఉపాధ్యాయులు నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ బి.కూర్మారావు, ఉపాధ్యాయులు కె.వైకుంఠరావు, విజయలక్ష్మి, లక్ష్మి ఉన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

అంతా.. ఓకేనా..?



డీఐజీతో చర్చిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఏం చెబుతారో...



ఇంటి డాబాలపై ఎక్కి చంద్రబాబును చూస్తున్న జనం

జ్ఞాపకం..



సీఎం చంద్రబాబుకు మెమొంటోను అందిస్తున్న ఇచ్ఛాపురం ప్రజాప్రతినిధులు

అదిగో ...బాబు



సీఎం చంద్రబాబును చూసేందుకు తరలివచ్చిన ప్రజలు

కోలాటం..

మహిళలతో కోలాటమాడుతున్న సీఎం చంద్రబాబు



మాటామంతీ



సీఎం రాక కోసం నిరీక్షిస్తున్న నేతలు

అభినందన



ఓ విద్యార్థినితో...

స్వాగతం..



హెలీప్యాడ్ దిగి వెళ్తున్న సీఎం

అభిమానం



జన్మభూమి, స్వచ్ఛతే సేవ ప్లకార్డులతో మహిళలు

సరిహద్దు నియోజకవర్గాన్ని ఆదుకోండి

ఇచ్ఛాపురం (సోంపేట): సరిహద్దు నియోజకవర్గమైన ఇచ్ఛాపురాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని ఎమ్మెల్యే బెందాళం అశోక్ కోరారు. జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతూ.. సరైన ప్రవేశిత బోర్డు ఏర్పాటుచేయాలన్నారు. చెక్‌పోస్టు లేక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇక మున్సిపాలిటీని తాగునీటి సమస్య వేధిస్తోందని తెలిపారు.



ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని ఆదుకోవాలని సీఎం చంద్రబాబును కోరుతున్న ఎమ్మెల్యే అశోక్

ఇచ్ఛాపురం కోటలో...

చంద్రోదయం



జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం ఇచ్ఛాపురంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ముందుగా స్టాల్స్‌ను పరిశీలించి.. రైతు రథాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత సభా వేదికపై సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతోన్న అభివృద్ధిని ప్రస్తావించారు. వంశధార ప్రాజెక్టులో రైతుల త్యాగం వెలకట్టలేనిదన్నారు. పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. భావనపాడు పోర్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మొత్తంగా సీఎం సిక్కోలుపై వరాల జల్లు కురిపించారు.

స్టాల్స్ పరిశీలన

కవిటి: ఇచ్ఛాపురంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఫైబర్ నెట్ లిమిటెడ్, ఐటీడీఏ, ఉద్యానవనశాఖ, శిశుసంక్షేమ శాఖ, మత్స్యశాఖ, గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, సర్వశిక్షా అభియాన్, వ్యవసాయ శాఖ , పోలీస్ శాఖ తదితర స్టాల్స్‌ను సందర్శించారు. గంగిరెద్దుల నృత్యాలను తిలకించారు. ఆ తర్వాత స్టాల్స్‌లో ఉంచిన రైతు రథాన్ని ప్రారంభించారు.



చంద్రహాసం

ఆకట్టుకున్న చిన్నారి ప్రసంగం

సోంపేట, జనవరి4 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఓ చిన్నారి గ్రామసభలో తన ప్రసంగంతో ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. సభలో చక్కగా మాట్లాడి .. ప్రశంసలు పొందింది. రాష్ట్రాభివృద్ధి కోసం ఆహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి అందరం రుణపడి ఉంటామని ఎనిమిదో తరగతి చదువుతున్న చిన్నారి లాబాల ఇంద్రాణి చెప్పింది. సీఎం పడుతున్న కష్టాన్ని వివరించే సమయంలో కరతాళ ధ్వనులు మార్మోగాయి. వంటింటికే పరిమితం అనుకున్న మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదేనని ఆ చిన్నారి తెలిపింది. నవ్యాంధ్రను అభివృద్ధిపథంలో తీసుకెళ్తున్న సీఎంకు అందరం తోడుండాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పింది. పేదవారు చదువుకునే విధంగా చేసిన చంద్రబాబుకు రుణపడి ఉంటామని చెప్పడంతో సభమొత్తం కేకలతో దద్దరిల్లిపోయింది. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛసిక్కోలు, వనం-మనం, విద్యార్థినుల కు సైకిళ్లు , చంద్రన్న సరుకులు వంటి సంక్షేమ పథకాలు అందించి సీఎం ఆదర్శంగా నిలిచినట్లు ఆ చిన్నారి తెలపడంతో... చంద్రబాబు సైతం హర్షం వ్యక్తం చేశారు. ఇంద్రాణిని మెచ్చుకుని ఫొటో తీయించుకున్నారు.

మీరే.. రేపటి భాగ్యవిధాతలు



చిన్నారితో మాట్లాడుతున్న సీఎం

దూడూ బసవన్న..



సభా ప్రాంగణంలో సంక్రాంతి కళ

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా సభా ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధానంగా సంక్రాంతి కళ ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. సభాప్రాంగణం ముందు ముగ్గులతో అలంకరించారు. ప్రక్కనే గంగిరెద్దులను, సన్నాయి ఊదుతున్న బొమ్మలను ఏర్పాటు చేశారు. మొత్తంగా సంక్రాంతి శోభతో వేదిక వెలిగిపోయింది.



సభా ప్రాంగణం ఇలా..

చంద్రన్న రథంపై..



అయ్యప్ప స్వాములు ఇలా..

మేడెక్కిన అభిమానం



ఉత్సాహం



ఓ అభిమాని ఇలా..

సీఎంని చూడాలని...



సీఎంను చూసేందుకు పరుగులు తీస్తున్న జనం

సెల్ఫీష్



సీఎంతో సెల్ఫీ కావాలని..

చెక్కుల పంపిణీ

ఇచ్ఛాపురం (సోంపేట): జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెలుగు మహిళలకు బ్యాంకు లింకేజీ కింద. రూ 108కోట్ల చెక్కులను పంపిణీచేశారు. ● స్త్రీనిధిల కింద రూ.36కోట్ల చెక్‌ను అందజేశారు. ● చంద్ర బీమాలో స్కాలర్‌షిప్ కింద రూ.12.54కోట్ల చెక్‌ను విద్యార్థులకు అందజేశారు. ● జిల్లాకు 2017లో నూతనంగా 20వేల పింఛన్లు మంజూరు కాగా అందులో ఈశ్వరి, నూక ఆదిలక్ష్మి తదితరులకు పింఛన్లను అందజేశారు. ● బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.177కోట్ల చెక్‌ను కుప్పిలి వెంకరావు, కె.శంకర్రావు తదితరులకు అందజేశారు. ● ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ24.14కోట్ల చెక్‌ను లబ్ధిదారులకు అందించారు. ● భూమి కొనుగోలు పథకంలో భాగంగా రూ.6.68లక్షలను సీహెచ్ విజయ తదితరులకు అందజేశారు. ● కర్రి విమల, షేక్ ముంతాజ్ బేగమ్, గంగా భారతిలకు ఇళ్ల పట్టాలు అందజేశారు. ● రెవెన్యూ విభాగంలో గుజ్జు పద్మ, గుజ్జు రాజమ్మలకు ఈ పాస్ పుస్తకాలను అందించారు. ● ఐక గౌరి, కర్రి కృష్ణవేణి తదితరులకు సంక్రాంతి కానుకలను అందజేశారు. ● మెప్మాబ్యాంక్ లింకేజీ కింద రూ.60కోట్ల చెక్‌ను అందజేశారు

పరిశీలన



స్టాల్స్ పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

అదిరిందబ్బా...



పెద్ద దబ్బపండును తిలకిస్తున్న సీఎం చంద్రబాబు

ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

మీ పంట పండుతుంది..



రైతులతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబునాయుడు

పట్టలేని సంతోషం



పట్టాలిస్తున్న దృశ్యం

What is Merchant Payment Limit?

(Dwaraka) https://t.me/telugudailynews

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

BANK PO/ CLERKS EXAM SPECIAL

1. 'PSB Manthan' is relating to which of the following?
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc.
c) Sea Churning
d) Doubts clarification
e) None of these

2. Who are advised to strengthen 'cluster based lending'?
a) insurance companies
b) Banks
c) mutual funds
d) NBFCs
e) None of these

3. Which is called as (Pure) commodity money economy?
a) where money consists of gold or silver or oxen
b) Paper Notes
c) Promissory Notes
d) Shares
e) Debentures

4. 'Credit-money economy' consists which of the following?
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b)
d) Currency Notes
e) None of these

5. Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. What is the mandatory information required to make an RTGS & NEFT payment?
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch
e) All the above

7. What is Merchant Payment Limit (MPL)?
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account.
c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. Who are the whole-time members In SEBI?
a) MadhabiPuriBuch
b) G.Mahalingam
c) Sanjeev Kaushik
d) All the above
e) None of these

9. What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?
a) BOI : Rs.2,257 Cr
b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?
a) 9%
b) 5%
c) 4%
d) 3%
e) 2 %

12. Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores
c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores
e) None of these

13. Which of the following are called as paper - based instruments?
a) Cheque
b) Draft
c) Both (a) and (b)
d)Share certificates
e) None of these

14. In India, the payment and settlement systems are regulated by which act?
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934
d) ID Act
e) None of these

15. Pre-paid payment instruments can be issued in which form?
a) Smart card
b) Magnetic stripe card
c) internet accounts
d) internet wallets
e) All the above

16. In the government securities market, which are introduced?
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above
e) None of these

17. Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA
d) SEBI
e) None of these

18. Which of the following are credit information companies?
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd.
e) All the above


19. What is 'Credit Score'?
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b)
d) Loan limit
e) None of these

20. When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?
a) 2000
b) 2002
c) 1999
d) 2006
e) None of these

21. 'Acquisition' of a company is also called as what?
a) merger
b) take over of a company
c) amalgamation
d) strategic alliance
e) None of these

22. How many types of mergers (of companies) are there?
a) horizontal mergers
b) vertical mergers
c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. Tier- I capital of a bank consists which of the following?
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/ common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital
d) All the above
e) None of these



24. How may pillars are there in the 'Basel II based Framework '?
a) 4
b) 2
c) 3
d) 1
e) None of these

25. Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?
a) WB
b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF
d) ADB
e) OECD

26. What are the aims / objectives of the Basel III?
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. Tier - 2 capital includes which of the following?
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. 'Subordinated term debt' includes which of the following?
a) conventional
b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above
e) None of these

29. 'Guarantees' can be broadly classified into how manytypes?
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. A mutual fund is set up in the form of _______ .
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership
e) None of these

31. Apart from its sponsors, a mutual fund will have which of the following?
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above
e) None of these

32. What is the main function of an Asset Management Company (AMC)?
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above
e) None of these

33. NAV is required to be disclosed by the mutual fund on which basis?
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years
e) None of these

34. The aim of 'balanced funds' is to provide _______
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income
e) None of these

35. How many 'bancassurance models' are there?
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అవకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) ఆర్కిమెడిస్ సూత్రం

3. 'ప్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంబించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘనపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

టెట్ / డీఎస్సీ ప్రత్యేకం



19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయేరియా
3) మాక్ ఆప్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హామ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బర్ట్ అండ్ అల్బెర్ట్

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళిక సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యురేకా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపుష్టి నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) ---------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) ------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పోషిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ


40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్
అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు
అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute National Power Training Institute, Southern Region, Block-14 Neyveli- 607 803, Tamilnadu.

(Dwaraka) https://t.me/telugudailynews

విద్యార్థులతో 'స్వచ్ఛ' ర్యాలీ

సోంపేట, జనవరి4: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా సోంపేటప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో గురువారం మంగళివీధి, కొండివీధి, మహదేవిపేట, సూర్యవాసవీధుల్లో ప్రధానోపాధ్యాయుడు బి.మల్లేశ్వరరావు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సంక్షిప్తం

సీఎం పర్యటన సాగిందిలా..

సోంపేట, జనవరి 4: సీఎం చంద్రబాబు షెడ్యూల్ టైమ్ 1.49గంటలకు ఇచ్ఛాపురం హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. హెలికాప్టర్ నుంచి 1.53గంటలకు బయటకు వచ్చారు.

- ఎస్పీ, కలెక్టర్, మంత్రులు కళావెంకటరావు, అచ్చెన్నాయుడు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతం పలికారు.
- 1.58గంటలకు ర్యాలీగా సీఎం, మంత్రులు బయలుదేరారు.
- 2.14గంటలకు సభా వేదిక వద్దకు చేరారు.
- సభాప్రాంగణంలో బాస్కెట్‌బాల్ ఆట ఆడారు.
- అనంతరం స్టాల్స్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు.
- 2.34 గంటలకు సీఎం ప్రసంగం మొదలుపెట్టారు. అనంతరం చిన్నారి లాబాల ఇంద్రాణితో మాట్లాడించారు. తర్వాత చిన్నారితో సీఎం ఫోటోలు తీయించుకున్నారు.
- ఆ తర్వాత మూడో తరగతి విద్యార్థిని నిషిత మాట్లాడింది. ప్రసంగంతో అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారి దగ్గర నుంచి స్క్రిప్ట్ తీసుకుని ఫొటో తీయించుకున్న సీఎం.
- నిషిత బ్యాంకు ఖాతాకు రూ.50 వేలు జమ చేయాలని కలెక్టర్‌కు సీఎం ఆదేశం.
- అనంతరం గ్రామసభ నిర్వహణ, చెక్‌ల పంపిణీ కార్యక్రమం
- సీపీఎస్ రద్దుచేయాలని సీఎంకు ఏపీటీఎఫ్ వినతిపత్రం సమర్పణ
- అమరావతి, చంద్రబాబు, లోకేశ్ ఫొటోలతో నాణేలను సీఎంకు అందజేసిన గౌతు శిరీష
- సీఎం చంద్రబాబుకు పొందూరు ఖాదీ వస్త్రాలు అందజేసిన కలిశెట్టి అప్పలనాయుడు
- 4.40గంటలకు సభ ముగింపు



వ్యర్థాలతో మురుగుకాలువ

హౌసింగ్ కార్యాలయం చుట్టూ మురుగే..

ఇచ్ఛాపురం, జనవరి4: మండల పరిషత్ కార్యాలయం ఎదుట హౌసింగ్ కార్యాలయం చుట్టూ పారిశుధ్యం అధ్వానంగా ఉంది. మురుగునీరు, చెత్తాచెదారాలు అక్కడ నిల్వ ఉంటుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీనికి తోడు ఆ పరిసరాలను కొందరు బహిర్భూమిగా వాడుతుండటంతో ఏఈ వేణుగోపాల్‌తో పాటు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు.

సీఎం సభ సక్సెస్‌తో 'తమ్ముళ్ల' ఆనందం





సమావేశంలో కలెక్టర్ ధనంజయరెడ్డి, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే అశోక్, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు శిరీష తదితరులు... సమావేశానికి హాజరైన టీడీపీ శ్రేణులు

ఇచ్ఛాపురం (సోంపేట), జనవరి4: ఇచ్ఛాపురంలో గురువారం నిర్వహించిన సీఎం చంద్రబాబు సభ విజయవంతం కావడంతో తెలుగు తమ్ముళ్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పదవీబాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ఇచ్ఛాపురం రావడంతో ఏర్పాట్లను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సీఎంకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సక్సెస్ కావడం.. ఈసభలో మున్సిపాలిటీ, ఉద్దానం ప్రాంతానికి సీఎం పలు వరాలు ప్రకటించడం ప్రజల్లో ఉత్తేజాన్ని నింపింది. మున్సిపాలిటీకి రూ.40కోట్లు అభివృద్ధి నిధులు మంజూరు చేయగా... ఉద్దానాన్ని పట్టిపీడిస్తున్న కిడ్నీవ్యాధిగ్రస్థులకోసం సీఎం ఆసరాగా నిలిచారు. కిడ్నీవ్యాధిగ్రస్థుల మందుల కోసం రూ 10కోట్లను మంజూరు చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గప్రజలు తాగేందుకు వంశధారనీటిని తరలిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఇక్కడి నేతలు, కార్యకర్తలు జోష్ మీద ఉన్నారు.

వెండి, రాగి నాణేలపై రాజధాని చిత్రాలు

- చంద్రబాబు, లోకేష్ ఫొటోలు కూడా
- సీఎం చంద్రబాబుకు అందజేత

(శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి)

వెండి,రాగిపై చెక్కిన రాజధాని చిత్రాలు సీఎం చంద్రబాబును జన్మభూమి బహిరంగసభలో గురువారం ఆకర్షించాయి. నాణేలను పోలిన రెండు రకాల లోహాల రేకులపై రాజధాని అమరావతితో పాటు చంద్రబాబు, లోకేష్ చిత్రాలు ముద్రించి ఉండడంతో సీఎం ఆసక్తిగా వాటిని పరిశీలించారు. వీటిని శ్రీకాకుళం జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతుశిరీష సీఎంకు అందించారు. ఇందుకోసం పలాస ఎమ్మెల్యే శివాజీ అల్లుడు వెంకన్న చౌదరి ప్రత్యేక యంత్రాన్ని ఇటీవల దిగుమతి చేశారు. ఈ యంత్రంలో రాగి, వెండి నాణేలను పోలిన బిల్ల ఉంచి కావలసిన చిత్రాన్ని వీటిపై ముద్రించుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు వెండి, రాగి నాణే లపై సింహాచలం అప్పన్న ఆలయం, రాజధాని అమరావతి, చంద్రబాబు ,లోకేష్ చిత్రాలను ముద్రించారు. వీటిని సీఎంకు చూపించి ఆయనకు అందించారు.



ముద్రించిన చిత్రాల నాణాలివే..

సీఎం పర్యటన చిత్రమాలిక

ముఖ్యమంత్రి పర్యటనతో ఇచ్ఛాపురం జనసంద్రమైంది. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. నేతలు ఉత్సాహంగా కనిపించారు. ముఖ్యమంత్రి పర్యటనలోని చిత్రాలివి...



ఇచ్ఛాపురంలో విద్యార్థులతో భారీ ర్యాలీ



విద్యార్థినికి ఉపకార వేతనం అందిస్తూ



జేసీతో మాట్లాడుతున్న సీఎం



కళాకారులను అభినందిస్తున్న సీఎం చంద్రబాబు



గంగిరెద్దులవారితో మాట్లాడుతున్న సీఎం

(Dwaraka) https://t.me/telugudailynews



తలతంపరలో పింఛన్ల పంపిణీ

తలతంపర(కంచిలి), జనవరి4: తలతంపరలో సామాజిక పింఛన్లను గురువారం జన్మభూమి కమిటీ సభ్యుడు బృందావన్ సాహు పంపిణీ చేశారు. పింఛన్లకు అర్హులంటే జన్మభూమి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయన సీసీ కాంతరావు ఉన్నారు.

‘జన్మభూమి’తో సమస్యల పరిష్కారం





కవిటి రూరల్: మాట్లాడుతున్న తహసీల్దార్ ఉమామహేశ్వరరావు . ఇచ్ఛాపురం రూరల్: సీమంతాల దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్, జనవరి4: జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారం సాధ్యమని ఎంపీపీ దక్కత ఢిల్లీరావు అన్నారు. ఈమేరకు గురువారం ధర్మపురం, తులసిగాంలో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు, పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఎ.లింగరాజు, ఎఎంసీ ఛైర్మన్ ఎస్.సహదేవు ఎంపీడీవో హెచ్.సత్యం, ఉపతహసీల్దార్ మురళీకృష్ణ, వెటర్నరీ డాక్టర్ బి.శిరీష, సర్పంచ్‌లు పైల హేమరాజు, ఆసి.ధర్మారాజుతో పాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

జన్మభూమి.. సమస్యల పరిష్కార వేదిక

కవిటి రూరల్, జనవరి 4: జన్మభూమి-మాఊరు కార్యక్రమం సమస్యల పరిష్కార వేదిక అని తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో రామకృష్ణారావు అన్నారు. ఈమేరకు కరాపాడు, గొర్లెపాడు, కొజ్జిరియా గ్రామాల్లో తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో రామకృష్ణరావు ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమాలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను వినతుల రూపంలో స్వీకరించారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన తెల్లరేషన్ కార్డుదారులకు సంక్రాంతి చంద్రన్న కానుకలను అందించారు. సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐలు జీవన్ కుమార్, వెంటేశ్వర పాణిగ్రాహి, ఈవోపీ ఆర్‌డీ సుదర్శనరావు, వివిధశాఖల అధికారులుతో పాటు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి దృష్టికి ఇచ్ఛాపురం సమస్యలు

ఇచ్ఛాపురం, జనవరి4: ఇచ్ఛాపురం మున్సిపాల్టీ పరిధిలో ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణ టీడీపీ అధ్యక్షుడు కాళ్ల దర్మారావు తో పాటు కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం గురువారం అందజేశారు. స్థానికంగా మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఆంధ్రా- ఒడిశా సరిహద్దులో రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు ఇనుపడింపజేసేలా స్వాగత ద్వారం ఏర్పాటు చేయాలని కోరారు. రత్తకన్న కొండసమీపంలోని డిగ్రీ కళాశాల చుట్టూ రక్షణగోడ నిర్మించాలన్నారు. ఇచ్ఛాపురంలో డైలీ మార్కెట్ ఒకటిగా ఉండడంతో పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ.. రైతు బజారు ఏర్పాటు చేయాలని వారు సీఎంకు విన్నవించారు.

మృతుల కుటుంబాలకు ‘నర్తు’ పరామర్శ

లొద్దపుట్టి(ఇచ్ఛాపురం రూరల్), జనవరి4: లొద్దపుట్టిలో ఇటీవల నూర్పు యంత్రం బోల్తా పడిన ఘటనలో మృతి చెందిన దక్కత జానకమ్మ, తిప్ప కూర్మమ్మ, కొచ్చర్ల తులసమ్మ కుటుంబాలను గురువారం వైసీసీ నియోజకవర్గ సమన్వయకర్త నర్తు రామారావు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు చొప్పున పరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్.చిట్టిబాబు, పి.ఆనంద్, కె.మోహనరావు, సల్ల దేవరాజు, బి.మోహనరావు, త్రినాథ్, ఆర్.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న నర్తు

సాయిబాబాకు విశేషపూజలు

ఇచ్ఛాపురం రూరల్(ఈదుపురం), జనవరి4: ఈదుపురంలోని షిర్డీ సాయి మందిరంలో గురువారం బాబాకు ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ దర్శకర్త ఉలాసి గోపాలరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మన్మధరావు ఆధ్వర్యంలో స్వామివారికి వేకువ జాము 4గంటలకు నుంచి కార్యక్రమాలు మొదలయ్యాయి. మధ్యాహ్నం ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తర్వాత 2గంటలు నుంచి ఆస్థాన కళాకారులతో భజన కార్యక్రమం నిర్వహించారు.



సాయిబాబాకు పూజలు చేస్తున్న భక్తులు

రైల్వేగేటు పడితే.. గంట వేచి ఉండాల్సిందే..

కంచిలి, జనవరి 4 : జాతీయ రహదారి నుంచి ఘాటి రోడ్డులో అంపురం సమీపంలోని రైల్వేగేటు వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారుగా 20 పంచాయతీలతో పాటు ఒడిశాలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారిలోని రైల్వే గేటు గంటల తరబడి మూసే ఉండటంతో వాహనదారులు, స్థాని కులు నిత్యం అవస్థలు పడాల్సి వస్తోంది. రైల్వేస్టేషన్‌కు చేరువలో గేటు ఉండటం వల్ల గేటు వస్తే.. గంటలపాటు వేచి ఉండాల్సిన పరిస్థితులపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఉద్యోగులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల వేదన అంతా ఇంతా కాదు.



అంపురం సమీపంలో రైల్వే గేటు

ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయండి..



ఒడిశాలోని గ్రామాలతో పాటు 20 పంచాయతీల ప్రజలకు ఇదే వారిలో ప్రయాణిస్తుంటారు. ఇక్కడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఇదే దారిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.

-కిశోర్‌చంద్రపాఢి, ఎంఎస్‌పల్లి

విద్యార్థులకు అవస్థలు తప్పట్లేదు..



రైల్వేగేటు ఉండటం వల్ల ప్రధానంగా విద్యార్థులు పాఠశాలలకు సకాలంలో చేరని పరిస్థితులు నిత్యం నెలకొంటున్నాయి. విలువైన సమయం నష్టపోతున్నారు. దీనితో సకాలంలో పాఠశాలలకు చేరలేకపోతున్నారు.

-కె.వాసుదేవరావు, ప్రైవేట్ ఉపాధ్యాయుడు

సంక్షిప్తం



బొరివంకలో ర్యాలీ

శుభ్రత అందరి బాధ్యత

బొరివంక(కవిటి రూరల్), జనవరి 4: పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి అన్నారు. ఈమేరకు గురువారం బొరివంకలో విద్యార్థులతో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కలిగించారు. మరుగుదొడ్ల ఆవశ్యకతపై నినదించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రంగారావు, ఎం.గోపీ, ఎల్.మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం, జనవరి4: అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి.రఘుబాబు అన్నారు. ఈమేరకు గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బాలికోన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీని నిర్వహించారు. ఉదయం బాలికోన్నత పాఠశాలల నుంచి బస్టాండ్ మీదుగా పుర వీధులు తిరుగుతూ మరుగు దొడ్లపై అవగాహన కల్పించారు. మరుగుదొడ్డి ఆవశ్యకతపై నినదించారు.కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రాజపురం(కవిటి రూరల్), జనవరి4: రాజపురం ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.శారద ప్రకటలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 16లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు ఏప్రిల్ 8న ప్రవేశపరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. మెరిట్ జాబితా ఏప్రిల్ 18న ప్రకటిస్తామని వెల్లడించారు. పరీక్షలో అర్హత సాధించిన వారి ధ్రువపత్రాలను ఏప్రిల్ 20 నుంచి 22వరకు పరిశీలిస్తామని ప్రిన్సిపాల్ శారద తెలిపారు.

నేటినుంచి ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

బారువ(సోంపేట), జనవరి 4: బారువ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5వ తేదీ శుక్రవారం నుంచి 11వరకు ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ ఛైర్మన్ గూడెన కృష్ణమూర్తి గురువారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్, మరుగు దొడ్ల నిర్మాణాలపై అవగాహన, రక్తదానం, బాల్యవివాహాల నిరోధంపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ పీవో పి. అరుణకుమార్ తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

(Dwaraka) https://t.me/telugudailynews

ఇచ్ఛాపురానికి వంశధార!



ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు



మహిళా సంఘాలకు చెక్కును అందజేస్తున్న సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

చేశాం. భావనపాడు పోర్టు త్వరలో వస్తోంది. ఇది పూర్తయితే జిల్లా పారిశ్రామిక రూపురేఖలు మారిపోతాయి. శ్రీకాకుళం పట్టణంలో ఔటర్‌రింగ్‌రోడ్డు హామీ నెరవేరుస్తాం. స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేసి తీరుతాం' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు అభయహస్తం అందించారు. జిల్లా ప్రజల వెన్నంటే నిలుస్తానని భరోసా ఇచ్చారు. 'జన్మభూమి' కార్యక్రమంలో భాగంగా సీఎం గురువారం ఇచ్ఛాపురంలో పర్యటించారు. మధ్యాహ్నం రెండు గంటలకు హెలీకాప్టర్‌లో దిగారు. వేలాదిగా తరలివచ్చిన జనవాహినిని చూసి పులకించారు. చిన్నారుల ప్రసంగాలతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. సుమారుగా 1.15గంటలు అలుపెరగకుండా ప్రసంగిచారు. అడుగడుగునా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధిని ప్రస్తావించారు. జిల్లా సర్వతోము ఖాభివృద్ధి ఇప్పటివరకు చేసిన కృషి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు.

మరుగుదొడ్లు పూర్తి చేయాల్సిందే

'మరుగుదొడ్ల నిర్మాణంలో సిక్కోలు.. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల్లో మూడోస్థానంలో ఉంది. 4,09,204 లక్షల మరుగుదొడ్ల నిర్మాణానికి 1,71,624 లక్షలు మాత్రమే నిర్మించారు. ఇంకా 2,37,577 లక్షలు కట్టాల్సి ఉంది. ఇందులో 20,721 పురోగతిలో ఉన్నాయి. ఇందులో మళ్లీ పునాదుల దశలో 1,26,735 ఉన్నాయి. మరో 90,121 మరుగుదొడ్ల నిర్మాణానికి పునాదులు వేయాల్సి ఉంది. వీటిని మార్చి 31 లోగా పూర్తిచేయాలి' అంటూ సీఎం కాస్త గట్టిగానే అధికారులను ఆదేశించారు. సాయంత్రం నాలుగు గంటలకు సీఎం విశాఖకు తిరుగుప్రయణం కావలసి ఉండగా... వేలాదిగా తరలివచ్చిన జనంతో ముప్పావుగంటకుపైగా బహిరంగసభ వద్ద గడిపారు. కార్యక్రమంలో మంత్రులు కళా, అచ్చెన్న, పితాని సత్యనారాయణ, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే అశోక్, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, కలెక్టర్ ధనంజయరెడ్డి, ఎస్పీ త్రివిక్రవర్మ, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష, ఉపాధ్యక్షుడు జీకే నాయుడు, ఇచ్ఛాపురం, సోంపేట ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు దక్కత ఢిల్లీరావు, చిత్రాడ శ్రీనివాసరావు, అంబటి లింగరాజు రెడ్డి, సూరాడ చంద్రమోహన్, ఇచ్ఛాపురం ఏఎంసీ చైర్మన్ సాడి సహదేవరెడ్డి, చాట్ల తులసీదాస్ రెడ్డి, సూపర్‌బజార్ చైర్మన్ కొండా శంకరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కాళ్ళ ధర్మారావు, కార్యదర్శి జానకి నంది, జిల్లా మహిళా కార్యదర్శి నిర్మలారెడ్డి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భావనపాడు పూర్తిచేస్తాం

భావనపాడు ఓడరేవు నిర్మాణం పూర్తిచేస్తాం. ఇటీవల దీనిపై సమీక్షించా. ఇది పూర్తయితే జిల్లా పారిశ్రామికంగా చాలా అభివృద్ధి చెందుతుంది. అడుగడుగునా సిక్కోలు అభివృద్ధిపై నేను దృష్టి సారిస్తున్నా. ఇప్పటికే ట్రిపుల్‌ఐటీ కూడా మంజూరుచేశాం. తరగతులు వేగంగా ప్రారంభిచేందుకు చర్యలు చేపడుతున్నాం. కిడ్నీరోగులకు ఇప్పటికే పింఛన్లు ఇచ్చాం. ఉచిత మందుల కోసం రూ.10కోట్లు మంజూరు చేస్తాం. ఉద్దానం ప్రాంతానికి వంశధార జలాలు ఇచ్చి నీటి సమస్య లేకుండా చేస్తాం. కళింగపట్నంలో అభివృద్ధికి క్లబ్ మహీంద్రా రూ.200 కోట్ల పెట్టుబడి పెడుతుంది. అరసవల్లి ఆలయాన్ని త్వరలో ఆధునికీకరిస్తాం. శ్రీకాకుళం పట్టణానికి గతంలో హామీ ఇచ్చిన ఔటర్ రింగ్‌రోడ్ పూర్తి చేస్తాం. ఇతర హామీలూ నెరవేరుస్తాం. స్మార్ట్‌సిటీని ప్రకటించా. ఆ దిశగా అభివృద్ధి చేస్తాం. జిల్లాను ఎక్కడికక్కడ సమగ్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికలు తయారుచేస్తూ వెనుకబాటుతనాన్ని నిర్మూలిస్తాం.

రైతుల త్యాగం వెలకట్టలేనిది

'వంశధార ప్రాజెక్టు జిల్లాకు ఎంతో కీలకమైనది. దీనికి భూములు, ఇళ్లు ఖాళీ చేసి సహకరించిన వారందరికి ధన్యవాదాలు. వారి మేలు మరువలేనిది. ఇప్పటి వరకు 19 గ్రామాలు ఖాళీ చేశారంటే మామూలు విషయం కాదు. వాస్తవానికి కొంతకాలం కిందట నేను బాధపడ్డా. ప్రాజెక్టు పూర్తికి ఎదురవుతున్న అడ్డంకులతో కలత చెందా. కానీ ఇప్పుడు ప్రాజెక్టుకు సహకరించిన మీ అందరికి ధన్యవాదాలు. ఎట్టి పరిస్థితుల్లో అనుకున్న సమయానికి వంశధార పూర్తిచేస్తాం. వంశధార జలాలను ఇచ్ఛాపురం వరకు తీసుకువచ్చి అందరినీ ఆదుకుంటా. వంశధార-నాగావళి నదుల అనుసంధానం పూర్తిచేస్తా. పనుల్లో వేగం ఉండేలా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నా. ఆఫ్‌షోర్‌కు రూ.466కోట్లు ఇచ్చాం. 24వేల ఎకరాలకు సాగునీరు, పలాస పట్టణానికి తాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్టును శరవేగంగా పూర్తిచేస్తాం. ఈ ఏడాది మొదటి సారిగా రబీ పంటకు నీరు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి ఈ విస్తీర్ణం పెంచుతాం. జిల్లాలో జలాలకు లోటు లేదు. అందుకే నదుల నీటిని సమర్థంగా వాడేందుకు కంకణం కట్టుకున్నాం. రబీని ప్రోత్సహించడానికి విత్తన రాయితీ కోసం రూ.7కోట్లు ఇచ్చాం. ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి బంపర్‌గా దిగుబడి వచ్చింది. చాలా ఆనందంగా ఉంది' అని ముఖ్యమంత్రి వివరించారు.

రేపు ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు

శ్రీకాకుళం, జనవరి 4 : సిక్కోలుకు పండగ శోభ వచ్చేసింది. ఎప్పటిలాగే సంక్రాంతి సందర్భంగా ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గల పోటీలు ఈనెల 6న శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. శ్రీకాకుళంలో ఎన్‌టీఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో, పలాసలో గాయత్రీ మాన్సన్స్ ఎస్టేట్స్ వద్ద ముత్యాల ముగ్గల పోటీలను నిర్వహించనున్నారు. ప్రతి కేంద్రంలో మొదటి బహుమతి రూ.5వేలు, రెండవ బహుమతి రూ.3వేలు, మూడవ బహుమతి రూ.2వేలు అందజేయనున్నారు. అలాగే జిల్లాల వారీగా ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయిలో జరగనున్న ఫైనల్ ముగ్గుల పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఇందులో గెలుపుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.10వేలు, 3వ బహుమతి రూ.5వేలు అందించనున్నారు. రాష్ట్రస్థాయి స్పాన్సర్లుగా టాటా జెమినీ టీ, గోల్డ్ డ్రాప్, డిజ్ సెల్, అమృత బిందు కంపెనీలు వ్యవహరించనున్నారు. అలాగే శ్రీకాకుళంలో జరిగే ముగ్గుల పోటీలకు గానూ ఎస్ఆర్ షాపింగ్ మాల్, పలాసలో జరిగే పోటీలకు గాయత్రీ మాన్సన్స్ ఎస్టేట్స్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ పోటీలలో మహిళలకు మాత్రమే పాల్గొనాలి. చుక్కలు ముగ్గులు మాత్రమే వేయాల్సి ఉంటుంది. ముగ్గు, రంగులను ఎవరికి వారే తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఆసక్తి గల మహిళలు 99854011045, 9985411045, 998541 1526 నెంబర్లకు సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు లేదా నేరుగా పోటీ కేంద్రాలకు హాజరుకావచ్చు.

బస్సులు అటెళ్లిపోయాయి!

(మొదటి పేజీ తరువాయి)



బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

పర్యటన నేపథ్యంలో ఒక్కరోజులో వందల సంఖ్యలో బస్సులు రద్దు చేసింది. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసింది. 'జన్మభూమి'లో భాగంగా.. గురువారం ఇచ్ఛాపురంలో నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభకు జనాన్ని తరలించేందుకు అధికారులు అనధికారికంగా రీజియన్ పరిధిలో ఆరు జిల్లాల నుంచి 253 బస్సు సర్వీసులు రద్దు చేశారు. ఇందులో జిల్లాకు సంబంధించి 143 బస్సు సర్వీసులు చేయడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఇప్పటికే ఆర్టీసీ అద్దెబస్సులతో నడుస్తోంది. జిల్లాలో సుమారు 220 బస్సు సర్వీసులు ఉండగా, ఇందులో 143 బస్సులు ముఖ్యమంత్రి పర్యటనకు కేటాయించడం గమనార్హం. ముందస్తు సమాచారం లేకుండా బుధవారం సాయంత్రం నుంచే వీటి సర్వీసులు నిలుపుదల చేశారు. దీంతో ఇతర జిల్లాలకు వెళ్లే ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఆపసోపాలు పడ్డారు. జిల్లాలో వివిధ ప్రాంతాలకు నైట్ హాల్ట్ సర్వీసులున్నాయి. వీటిని ముందస్తు సమాచారం లేకుండా రద్దుచేయడంతో.. కొందరు ప్రయాణికులు దిక్కుతోచక బుధవారం రాత్రి కాంప్లెక్స్‌లోనే తలదాచుకున్నారు. బస్సుపాస్‌లపైనే ఆధారపడే.. విద్యార్థులకూ కష్టాలు తప్పలేదు. ముఖ్యంగా శ్రీకాకుళం నుంచి ఇతర జిల్లాలకు వెళ్లే నాన్‌స్టాప్ సర్వీసులు కూడా అంతగా లేకపోవటంతో ప్రయాణీకుల గంటల తరబడి నిరీక్షించి విసుగు చెందారు. చివరకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. బస్సు సర్వీసుల రద్దుపై ఫోన్లు చేసినా.. అధికారులు స్పందించకపోవడంపై కొందరు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు.

ఇబ్బంది లేకుండా చేశాం

- కె.శ్రీనివాసరావు, ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బస్సులు కేటాయించడం వాస్తవమే. కానీ, ప్రయాణికులు ఇబ్బంది లేకుండా.. అవసరం లేని సర్వీసులు రద్దు చేశాం. వీటిని ముఖ్యమంత్రి పర్యటన కోసం వినియోగించాం.

ప్రయాణికులకు తెలియజేశాం

- బి.అరుణ, శ్రీకాకుళం రెండో డిపో మేనేజర్

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొన్ని బస్సు సర్వీసులు కేటాయించాం. ఈ సర్వీసులు రద్దు చేస్తున్నట్టు ముందస్తుగానే ప్రయాణికులకు తెలియజేశాం.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ
2. PEAS
3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనచురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వీ ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వీ(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వీ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి


అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్





బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ
శకునం చెప్పే
బల్లి తాను
పోయి కుడితిలో
పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్:1. school 2. temple 3. yellow
4. rainbow 5. holiday పొడుపు కథ : తాళం చెవి
జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి

హాజరుకానున్న 1200 మంది క్రీడాకారులు

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దివంగత ఎర్రన్నాయుడు పేరిట శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) క్రీడామైదానంలో 37వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. 13 జిల్లాల నుంచి 1200 మంది క్రీడాకారులు హాజరవుతున్న పోటీలను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించనున్నారు. వే ఫౌండేషన్ సీఈవో గంటా స్వామి ఆధ్వర్యంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ముఖ్య ప్రతినిధులు చల్లా శ్రీనివాసరావు, ఎండీ ఖాసింఖాన్, ఎండీ రజియా, బొడ్డేపల్లి నారాయణరావు, పాలకొండ అప్పారావు, చల్లా జగదీష్, ఎం.వాసుదేవాచారి, డీఎస్‌డీవో బి.శ్రీనివాసకుమార్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పోటీలకు ఆతిథ్యమిస్తున్న ఆర్ట్స్ కళాశాల మైదానాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌తో పాటు ఈవెంట్స్ నిర్వహణకు చర్యలు తీసుకున్నారు. మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కళా వెంకటరావు, ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, కలెక్టర్ ధనంజయరెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నారు. పోటీలకు హాజరయ్యే పురుష క్రీడాకారులకు ఆర్ట్స్ కళాశాల కొత్త భవనంలో వసతి కల్పిస్తుండగా... మహిళలకు అదే ప్రాంగణంలో ఉన్న గిరిజన యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ)లో వసతి కల్పిస్తున్నారు. పరిశీలకులు, అఫీషియల్స్‌కు స్థానికంగా హోటళ్లలో బస కల్పిస్తున్నారు. వైటీసీ ఎదురుగా భోజన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.



పోటీలకు ఆర్ట్స్ కళాశాల మైదానాన్ని సిద్ధం చేస్తున్న దృశ్యం

ఆదిత్యునికి రూ.2 లక్షల విరాళం

అరసవల్లి, జనవరి 4 : అరసవల్లి సూర్యనారాయణ స్వామివారికి రూ.2 లక్షలను దాతలు విరాళంగా అందజేశారు. గురువారం ఉదయం ఆలయ అనివెట్టి మండపంలో శ్రీకాకుళానికి చెందిన స్టీల్‌వ్యాపారి కొంచాడ రమేష్ బాబు, సత్యవతి దంపతులు క్యూలైన్ల కోసం రూ.లక్ష, ఎస్.శ్రీనివాసరాజు అన్నదానానికి రూ.లక్ష విరాళంగా ఈవో శ్యామలాదేవి, ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మకు అందజేశారు. కార్యక్రమంలో గుడ్ల కొండబాబు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఈనెల 10 లోగా రూ.లక్ష దాటి విరాళం ఇచ్చిన దాతలకు మాత్రమే డోనర్ పాసులు ఇస్తామన్నారు.



రూ.లక్ష ఈవోకు అందజేస్తున్న రమేష్‌బాబు

నేడు జిల్లాలో న్యాయ శాఖ మంత్రి పర్యటన

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: రాష్ట్ర న్యాయ, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారని కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన విశాఖపట్నం నుంచి బయలుదేరి 3 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటారు. స్థానిక బ్లూఎర్త్ హోటల్‌లో అధికారులతో భేటీ అవుతారు.

అనంతరం రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల ప్రారంభోత్సవానికి హాజరవుతారు. సాయంత్రం విశాఖపట్నం బయలు దేరి వెళ్తారని తెలిపారు.









రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

సీతంపేట రూరల్, జనవరి 4: మండలంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని, దినిపై పూర్తిఅవగాహన పొందాలని డ్వామా ఆర్థిక మేనేజర్ వీవీ గోపా లకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వెలుగు ఏపీఎంలు, ఏపీవో, క్లస్టర్ కోఆర్డినేటర్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న గోపాలకృష్ణ

సంక్షిప్తం


రచ్చబండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగులు

'జన్మభూమి ఒట్టి బూటకం'

మరువాడ (వంగర), జనవరి 4: అధికార టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న జన్మభూమి కార్యక్రమం ఒట్టి బూటకమని ఎమ్మెల్యే కంబాల జోగులు విమర్శించారు. గురువారం మరువాడలో రచ్చబండ, పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిధులు లేవని చెబుతూ అవగాహన లేని కార్యక్ర మాలకు కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం చేస్తోందన్నారు. పింఛ న్ల మంజూరు చేశామని ప్రకటించి డబ్బులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉత్తరావిల్లి సురేష్‌ముఖర్జీ, ఉదయాన మురళీకృష్ణ, కరణం సుదర్శన రావు, రమేష్, జోగినాయుడు, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి, గాంధీ విగ్రహాల ఆవిష్కరణ


గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

బొడ్డపాడు (వీరఘట్టం), జనవరి 4: బొడ్డపాడు ప్రాథమిక పాఠశాల లో గురువారం సరస్వతీ దేవి, గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. వజ్రగడ సిమ్మయ్య, సూరమ్మల జ్ఞాపకార్థం వారి మనుమడు రవికుమార్, ఆయన భార్య సుమతి గాంధీ విగ్రహం, పొట్నూరు వెంకటరత్నం, సరోజనమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు రమేష్ సరస్వతీదేవి విగ్రహం ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో సర్పంచ్ హైమావతి గజేంద్రనా యుడు, ఎంపీటీసీ సభ్యురాలు పొన్నాడ శ్రావణి, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బి.కృష్ణ మూర్తి, హెచ్‌ఎం బి.రాంబాబు, ఉపా ధ్యాయుడు వాసుదేవరావు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు 'బర్డ్స్' కృషి

పాలకొండ టౌన్, జనవరి 4: పట్టణ పరిధిలో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు బర్డ్స్ సంస్థ చేస్తున్న సేవ లు అభినందనీయమని టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంటా సంతోష్ కుమార్ తెలి పారు. గురువారం నిరుపేద చి న్నారుల కుటుంబాల వారికి బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ, ప్లాన్ ఇండియా ఆర్థిక సాయం అంద జేశాయి. కోఆర్డినేటర్ ప్రసాదరావు మా ట్లాడుతూ.. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాల న్నారు. కౌన్సిలర్ గంటా వరలక్ష్మి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ లక్ష్యం నెరవేర్చండి




రాజాం పట్టణం, పెనుబాక గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రాజాంఅర్బన్, జనవరి 4: ప్రతి ఇంటిలో మరుగుదొడ్లు నిర్మించుకుని స్వచ్ఛ భారత్ లక్ష్యం నెరవేర్చాలని జీసీఎస్‌ఆర్ డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లు డాక్టర్ కేవీఏ నాయుడు, డాక్టర్ ఎం. పురుషోత్తమనాయుడు కోరారు. మరుగుదొడ్ల ఆవశ్యకతపై గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కళాశాల నుంచి పాలకొండ కూడలి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరుగుదొడ్ల నిర్మాణా లకు ప్రభుత్వాలు ఆర్థిక సాయం అందిస్తున్నా యని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరుబయట మలవిసర్జన వల్ల వ్యాధులు ప్రబ లి ఆసుపత్రుల పాలయ్యే పరిస్థితి ఉన్నందున దీనిని విడనాడాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో సీహెచ్ రవీంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

పెనుబాక (రాజాంరూరల్): పెనుబాక ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం వి.నారాయణ మూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినాదాలు చేశారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు ఎస్.మధు, టి.భారతి, ఆర్.ఉమామ హేశ్వరరావు, రామారావు, హేమసుందర్, విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ఎంఎస్ఆర్‌పురం (వంగర): గ్రామాలు, ఇంటి సమీపాల్లో పరిశుభ్రతతోనే ప్రజలకు సం పూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జడ్పీటీసీ సభ్యు డు బొత్స వాసుదేవరావునాయుడు అన్నారు. గురువారం మద్దువలస, ఎంఎస్ఆర్‌పురం గ్రామాల్లో స్వచ్ఛతపై ప్రభుత్వ ఆదేశాల మేర కు ర్యాలీ నిర్వహించారు. మద్దువలస సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఎన్ఎస్ఎస్, ఎన్ సీసీ విద్యార్థులు ప్రిన్సిపాల్ జి.వెంకటరమణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, ఆవశ్యకతపై నినాదాలు చేశారు. ఎంఎస్ఆర్‌పురంలో ఏఎంసీ చైర్మన్ పైల వెంక టరమణ, టీడీపీ నాయకులు పైరమేష్, బి. త్రినాథ ఆధ్వర్యంలో విద్యార్థులు స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మంగు, ఎంపీడీవో బాలరాజు, ఎంఈవో దుర్గారావు, ఏవో బాబ్జి తదితరులు పాల్గొన్నారు.


వంగర: సీతారాంపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బహిరంగ మలవిసర్జనతో అనారోగ్యం

రాజాంఅర్బన్: ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు గ్రామ పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని నగరపంచా యతీ ఇన్‌చార్జి కమిషనర్ జి.సురేష్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలో ప్రభుత్వ జూ నియర్ కళాశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభా రత్ ర్యాలీ నిర్వహించారు. ఆరుబయట మల విసర్జన సాంఘిక దురాచారమని, దీనివల్ల ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. అందువల్ల ప్రతి ఇంటిలో మరుగుదొడ్డ నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేదవ్యాస్, ఆప్తాలమిక్ అధికారి ఎన్.వసంతకుమార్, టీడీపీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



వంగర మండలం మద్దువలస, రాజాం పట్టణాల్లో మరుగుదొడ్ల ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

శస్త్ర చికిత్సలకు 200 మంది ఎంపిక

కత్తులకవిటి (వీరఘట్టం), జనవరి 4: కత్తులకవిటిలో సత్యసాయి సేవాశ్రమం దశమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆలయ ధర్మకర్త రౌతు విశ్వేశ్వరరావు, కుసుమ దంపతుల ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ప్రవాసాంధ్రులు డాక్టర్ కృష్ణారావు, సంధ్య మార్గనిర్దేశ కత్వంలో ఏర్పాటు చేసిన శిబిరంలో సుమారు వెయ్యి మంది రోగులకు వైద్యపరీక్షలు చేసి వారిలో 200 మంది దీర్ఘకాలిక రోగులను శస్త్రచికిత్సలకు ఎంపికచేశారు. మిగిలిన రోగులకు మందులు పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యులు ద్వారపురెడ్డి రామ్మోహన్‌రావు, ద్వారపురెడ్డి కృష్ణారావు, శకుంతల, సంతోష్‌కుమార్,సతివాడ లక్ష్మీవాసుదేవరావు, సుధీర్ రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ, రౌతు దామోదరరావు, సత్యసాయి మందిర కన్వీనర్ రౌతు కృష్ణంనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు రౌతు రంగారావు, గ్రంథాలయశాఖ డైరెక్టర్ రౌతు రుషికేశవరావు, జూనియర్ కళాశాల విద్యార్థులు, సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.


రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు

నాణ్యతతో రోడ్డు పనులు చేపట్టండి

కిల్లాడ (సీతంపేట రూరల్), జనవరి 4: ఐటీడీఏ ఇంజినీరింగ్‌శాఖ ద్వారా చేప డుతున్న రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని డీఈ సింహాచలం పేర్కొన్నారు. గురువారం కిల్లాడ, దారపాడు పంచాయతీల్లో రోడ్డు పనులను పరిశీలించారు. జనవరి నెలాఖరుకి రహదారి పనులు పూర్తి చేయాలన్నారు. తాడిపాయిలో అర్ధంతరంగా నిలిచిపోయిన అంగన్‌వాడీ భవనం, కమ్యూనిటీ హాల్, డీఆర్‌డిపో పనులు చేపట్టాలని ఏఈ సంతోష్‌ను ఆదేశించారు.

రిలే దీక్షలకు 'నిమ్మక' సంఘీభావం


సంఘీభావం తెలుపుతున్న జయకృష్ణ

సీతంపేట రూరల్, జనవరి 4: గిరిజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ గురువారం సంద ర్శించి సంఘీభావం తెలిపారు. గిరిజన ఐక్యవే దిక ఆధ్వర్యంలో చేపట్టిన బోయ వాల్మీకి కు లాలను ఎస్టీల్లో చేర్చడంపై తాను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. కార్యక్ర మంలో నాయకులు బిడ్డిక దమయంతి నాయు డు, పుబ్బాడ సర్పంచ్ కేశవరావు పాల్గొన్నారు.

గణిత పరీక్షలో విద్యార్థుల ప్రతిభ


తంపటాపల్లిలో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం

పాలకొండ టౌన్, జనవరి 4: తంపటాపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు గణిత పరీక్షలో చక్కని ప్రతిభ కనబరిచారు. గణిత ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 3న శ్రీకాకుళంలో నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షలో చుక్క అఖిల్ 4వ ర్యాంకు, నాయుడు శివ 5వ ర్యాంకులు సాధించారని హెచ్‌ఎం చౌదరి లీలావతి తెలిపారు. గురువారం పాఠశాలలో జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఉపా ధ్యాయులు గోరు వెంకటరావు, గుణసుందరి రూ.5 వేలు చొప్పున నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో బూసినాయుడు, జనార్దన నాయుడు, చిన్నారావు, సురేంద్రనారాయణ, చిరంజీవి, జయసుజాత, హేమ లత, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. జనవిజ్ఞాన వేదిక నిర్వ హించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో తమ్మినాయుడు విద్యార్థులు పి. సురేష్‌నాయుడు, ఎస్.హరిచందన్‌నాయుడు, కావ్యసింధు జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారు. వీరు ఈనెల 6, 7, 8 తేదీల్లో కర్నూలులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ కుమార్ తెలిపారు.


చెకుముకి టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన తమ్మినాయుడు విద్యార్థులు

(Dwaraka) https://t.me/telugudailynews

శ్రీకాకుళం సిటీ


సీఎంను కలిసింది వీరే..

సీఎంను కలిసిన వైటీసీ విద్యార్థులు

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం యువజన శిక్షణాకేంద్రం (వైటీసీ) ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులతో ముచ్చటించారు. ఇచ్ఛాపురం పర్యటనకు వచ్చిన సీఎంను విద్యార్థులు కలిశారు. ఇటీవల ఇన్ఫోసిస్ ప్రాంగణ ఎంపికలో అర్హతపొందిన వారిని అభినందించారు. నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఇస్తున్న శిక్షణను ప్రతినిధులు వివరించారు.

సంక్షిప్తం


ఇందిరామణిని సన్మానిస్తున్న దృశ్యం

ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఆత్మీయ సత్కారం

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉత్తమ మహిళా ప్రధానోపాధ్యాయురాలుగా రాష్ట్రప్రభుత్వం అవార్డు పొందిన ఎవీఎన్ఎంసీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పి. ఇందిరామణిని శ్రీకాకుళం నగర పీఆర్టీయూ శాఖ గురువారం ఆత్మీయంగా సత్కరించింది. నగరశాఖ అధ్యక్షుడు వి.శరత్‌బాబు, అసోసియేట్ కెవిన్ గుప్తా, ప్రధాన కార్యదర్శి డీవీఆర్ పట్నాయక్, కార్యదర్శి ఎం. శ్రీను, సీనియర్ రొక్కం వెంకటేశ్వరరావు, సీహెచ్ జగదీష్, ఎన్.శ్రీను, ఉపాధ్యాయులు సంగమేశ్వరరావు, జి.సూర్యానారాయణ, ఎన్వీఆర్ మూర్తి,జీవరత్నం,యూ.త్రినాథరావు, టి. రామారావు, రామదాసు, శిరీష, కుసుమ, వెంకటలక్ష్మీ, కళ్యాణి, ఉష, వెంకటరత్నం, శోభారాణి, తారాబాయి పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

వైద్య శిబిరానికి విశేషస్పందన

అరసవల్లి, జనవరి 4: సూర్యనారాయణస్వామి ఆలయం సమీపంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని గురువారం ఉదయం దేవస్థానం ఈవో శ్యామలాదేవి ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశ్మ, వైద్యులు ప్రసాద్, సిబ్బంది సుదర్శని, రోజా, ఎంకే శర్మ, పి.సంతోష్ తదితరలు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్య..

ప్రశ్నార్థకం..!

అంగన్‌వాడీ కేంద్రాలు...చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు ఏర్పాటుచేసినవి. ఐసీడీఎస్ పర్యవేక్షణలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న కేంద్రాలకు ఇప్పటికీ సొంత భవనాలు లేవు. పరాయిపంచన..అద్దె ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. పోనీ జిల్లా కేంద్రంలో పరిస్థితి బాగుందంటే అదీ లేదు. నగరంలో ఒక్కసారి కేంద్రాలను పరిశీలిస్తే దారుణ పరిస్థితులు వెలుగుచూస్తున్నాయి..

- శ్రీకాకుళం నగరంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తం
- ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో కేంద్రాలకు సొంతగూడు కరవు
- అధికమొత్తంలో అద్దె చెల్లించలేక ఇబ్బందిపడుతున్న సిబ్బంది

(శ్రీకాకుళం సిటీ)

పేరుకే జిల్లా కేంద్రం. ఐసీడీఎస్ జిల్లా అధికారులు ఇక్కడే ఉన్నా పరిస్థితులు మారండం లేదు. అర్బన్ ప్రాజెక్టు పరిధిలో కూడా సమస్యలు పేరుకుపోయాయి. దశాబ్దాలు గడుస్తున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదు. శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు ప్రాజెక్టు పరిధిలో మొత్తం 176 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి.అద్దె భవనాల్లోనే కొనసాగుతూ సమస్యల మధ్యనే కేంద్రాల నిర్వహణ కొనసాగుతోంది. ప్రధాన లక్ష్యమైన పూర్వ ప్రాథమిక విద్యకు గ్రహణం పట్టింది. ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. దీంతో ఇటు చిన్నారులు, అటు గర్భిణీ, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. ఐసీడీఎస్ కింద ప్రభుత్వం ఎన్ని అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టినా పర్యవేక్షణపై దృష్టి సారించడం లేదు. దీంతో పథకాలు పూర్తి స్థాయిలో క్షేత్రస్థాయికి చేరడం లేదు. కనీసం వీటికి సొంతగూడు కల్పించడం లేదు. ఏటా నిధులు ఖర్చు చేస్తున్నా అవి ఏమవుతున్నాయో తెలియడంలేదు. చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఇచ్చే పోషకాహారంలో కూడా ఆశించినంత నాణ్యత ఉండడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

● పర్యవేక్షణా లోపం...

శ్రీకాకుళం నగరంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయి కార్యకర్తలు, ఆయాలు ఉన్నా వారి పనితీరుపై సరైన పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు వస్తున్నాయి. సిబ్బంది సమయపాలన, కేంద్రాలను ఎలా నడుపుతున్నదీ లేనిదీ పరిశీలించేవారే లేరు. ప్రతిరోజు కేంద్రంలో చిన్నారుల హాజరుపట్టిక, కేంద్రాల పనితీరు పర్యవేక్షించాల్సి ఉండగా...ఏదో తూతూమంత్రంగా తనిఖీలు చేస్తున్నారు తప్ప పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొరవడిందనే చెప్పొచ్చు. దీనికి తోడు సిబ్బందికి చాలీచాలని జీతం, పనిఒత్తిడి పెరగడంతో అంకితభావంతో పనిచేయకలేకపోతున్నారు.

● దాదాపు అన్నీ అద్దె భవనాలే....

శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు పరిధిలో నగరంలో 176 అంగన్‌వాడీ కేంద్రాలుండగా.. అందులో 166 కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. చాలీచా లని ఇరుకు గదుల్లో కేంద్రాలు నిర్వహిం చడం క్లిష్టతరంగా మారింది. అద్దె భవనా లకు నగరంలో నెలకు రూ.750 మాత్రమే అద్దె చెల్లిస్తోంది. ఇంత తక్కువ మొత్తా నికి ఎవరూ అద్దెకు ఇవ్వకపోవడంతో కా ర్యకర్తలు సతమతమవుతున్నారు. సొంత డబ్బును చెల్లించి అద్దె కేంద్రాలను నెట్టుకొ స్తున్నారు. వాస్తవానికి 450 చదరపు అడు గులున్న గదులు తీసుకోవాల్సి ఉంది. ఇ లా ఉన్న కేంద్రం కావాలంటే కనీసం నెలకు అద్దె రూ.3 వేలు కంటే తక్కువ ఉండదు. ఈ కారణంగా పూర్వ ప్రాథమిక విద్య ప్రశ్నార్థకంగా మారింది. మరో పక్క కార్యకర్తలు, ఆయాల వేతనాలు నెలనెలా చెల్లించడం లేదు. కనీసం ఒక్క నెలైనా సక్రమంగా వేతనం చెల్లించడం లేదు. ఫలితంగా ఈ చిరుద్యోగులు ఆర్థిక ఒడి దుడుకులు ఎదుర్కొంటున్నారు. సమయా నికి వేతనం రాక, సమస్యలు పరిష్కారంకాక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్యకర్తలు వాపోతున్నారు.

ఇరుకుగదుల్లో ఇబ్బందిపడుతున్న చిన్నారులు


23న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: స్కీమ్‌వర్కర్స్ సమస్యలు పరిష్కారానికి జనవరి 23న దేశవ్యాప్తంగా చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, డి.గోవిందరావు పిలుపునిచ్చారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో స్కీమ్‌వర్కర్స్ సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ. 18000 వేలు ఇవ్వాలని, పెన్షన్ రూ. 3000లు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2018-19 సంవత్సరం బడ్జెట్‌లో ప్రభుత్వ పథకాలకు నిధులు పెంచాలని ,పథకాలు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు.అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, వెలుగు వీఓఏ, సెర్ప్, ఉపాధిహామీ జాతీయ ఆరోగ్యమిషన్, సర్వశిక్ష అభియాన్, సాక్షర భారత్, జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు, ఏపీపాల్స్ తదితర ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేస్తుండడం ఆందోళన కలిగించే విషయమన్నారు. సీఐటీయూ నాయకులు ఎన్.హిమప్రభ, కె.నాగమణి, అల్లు మహాలక్ష్మి, కె.ఆదిలక్ష్మి, బి.స్వప్న, ఎం.ఆదినారాయణమూర్తి, అల్లు సత్యం, సీహెచ్ రామమూర్తినాయుడు, షణ్ముఖరావు, రమణరావు, ఎన్వీ రమణ, సీహెచ్ అమ్మన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ ప్రతినిధులు

ఓడీఎఫ్‌కు మద్దతుగా..

భారీ ర్యాలీ చేపట్టిన విద్యార్థులు

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: శ్రీకాకుళం రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) వైద్యులు, విద్యార్థులు గురువారం బహిరంగ మలమూత్ర విసర్జన రహిత అవగాహనా ర్యాలీ నిర్వహించారు. రిమ్స్ డైరెక్టర్ డా. ఎ.కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో వైద్యవిద్యార్థులు నినాదాలుచేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు.ఆర్ఎంవో డాక్టర్ బీసీహెచ్ అప్పలనాయుడు, కమ్యూనిటీ మెడిసిన్ సహాయ ప్రొఫెసర్లు డా. బి.నాగేంద్ర నాయుడు, డా. జెడ్.శరత్‌బాబు నాయక్, గణాంక అధికారి కె.మోక్షానంద్, ఏపీఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థులచే..

అరసవల్లి, జనవరి 4: అన్ని గ్రామాలు ఓడీఎఫ్‌గా మారాలని...అప్పుడే ప్రభుత్వ లక్ష్యానికి చేరువవుదామని పెద్దపాడు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వై.యశోధాలక్ష్మీ అన్నారు. గురువారం సాయంత్రం శ్రీకాకుళం రూరల్ మండలం పెద్దపాడు కాలనీ, జాడ వీధుల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ అమలకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మరుగుదొడ్లు లేకపోతే తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి కట్టించేలా ఒప్పించాలని విద్యార్థులకు సూచించారు. మరు గుదొడ్లు నిర్మాణం ఎంత ముఖ్యమో దాని వినియోగం కూడా అంతే ప్రధానమన్నారు. కార్యక్రమంలో గురుకుల సిబ్బంది మాధవీలత, అనురాధ, క్రిష్ణవేణి, యశోద జగదీశ్వరీ, శాంతి, మాలతీ, గౌతమిలు పాల్గొన్నారు.




పెద్దపాడు, రిమ్స్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్క రించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9160373883కు వాట్సాప్ ద్వారా పం పించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

(Dwaraka) https://t.me/telugudailynews

టెక్కలి

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

సంతబొమ్మాళి, జనవరి 4: యూటీఎఫ్ క్యాలెండర్‌ను సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు కుప్పిలి కామేశ్వరరావు ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కె.ఆనందరావు, సంజీవరావు, దామోదరరావు, నూకరాజు, గణపతి, ప్రసాదరావు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

‘రైతుకు మేలు చేయని వారా విమర్శించేది’


నందిగాం: మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

నర్శిపురం(నందిగాం), జనవరి 4: అధికారంలో ఉండగా రైతులకు మేలు చేయని వారి విమర్శలు చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం ఆయన నందిగాం మండలం నర్శిపురంలో సర్పంచ్ ప్రగడ ఇంద్రవేణి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో మాట్లాడారు. ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ అందరికీ మేలు చేసే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందని చెప్పారు. చంద్రబాబు బదులు మరొకరు సీఎంగా ఉంటే ఈపాటికి పదవి వదిలి పారిపోయేవారన్నారు. 2016 ఖరీఫ్‌లో జిల్లాలో 16 సెంటీ మీటర్ల వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ అప్పట్లో నీరు-చెట్టు ద్వారా చెరువులు, కాలువలను అభివృద్ధి చేయడంతో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించుకోగలిగామన్నారు. కోట్లాది రూపాయలు మంజూరు చేయించి టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని తెలిపారు. అయితే ప్రభుత్వం నుంచి ప్రయోజనం పొందిన వారే విమర్శలు చేస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. బ్యాంకర్లతో మాట్లాడి 2015 బీమా పరిహారం రైతులకు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను జూన్ నాటికి పూర్తిచేయించి కొండ, మైదాన ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. శౌచాలయాల నిర్మాణం పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత సర్పంచ్‌లపై ఉందని చెప్పారు. మార్చి నాటికి మరుగుదొడ్డి లేని ఇల్లు ఉండకూడదన్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సంఘానికి వడ్డీలేని రుణ చెక్కు, ఉపకారవేతనాల చెక్కు, రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను మంత్రి అందజేశారు.

ప్రజల అవసరాలు తీర్చడానికే...

బూరగాం(టెక్కలి): ప్రజల అవసరాలు తీర్చడానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మట్ట సుందరమ్మ అన్నారు. బూరగాంలో జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అంతకుముందు గ్రామస్థులు పలు సమస్యలను ఏకరువుపెట్టారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

తాటిపర్తి(కోటబొమ్మాళి): పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసీ చైర్‌పర్సన్ వెలమల విజయలక్ష్మి, ఎంపీడీవో ఎం.రేణుక చెప్పారు. మండలంలో నీలంపేట, తాటిపర్తి, జర్జంగి, దుప్పిలపాడుల్లో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


కోటబొమ్మాళి: స్కాలర్‌షిప్ బాండ్లు పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

స్వచ్ఛ గ్రామాలుగా మారాలి

హెచ్ఎన్‌పేట(సంతబొమ్మాళి): స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు అంత పాటుపడాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.ఎల్.నాయుడు అన్నారు. హెచ్ఎన్‌పేటలో జరిగిన జన్మభూమిలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఓడీఎఫ్ మండలంగా సంతబొమ్మాళిని నిలపడానికి అంతా పాటుపడాలని కోరారు. ఆకాశలక్కవరం, నర్సాపురం, తోటాడల్లోనూ గ్రామసభలు నిర్వహించారు.

సంక్షిప్తం


మాట్లాడుతున్న సర్పంచ్ సింహాద్రమ్మ

‘ఆరోపణలు తగదు’

కోటబొమ్మాళి, జనవరి 4: రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నీటి పథకానికి సంబంధించి గేట్‌వాల్స్ నిర్మాణంలో ఆర్ అండ్‌బీ అధికారులు తమపై ఆరోపణలు చేయడం తగవని సర్పంచ్ దేవాది సింహాద్రమ్మ, రాంకుమార్ అన్నారు. గురువారం వారు విలేఖర్లతో మాట్లాడారు. పైపులైన్లు, గేట్‌వాల్స్ తామే నిర్మిస్తామని చెప్పినప్పటికీ ఇప్పుడు అర్థాంతరంగా పంచాయతీ యాజమాన్యం నిర్లక్ష్యమని ఆరోపించడం సరికాదని అన్నారు.


బోల్తాపడిన లారీ

త్రుటిలో తప్పిన ప్రమాదం

హరిశ్చంద్రపురంకూడలి(కోటబొమ్మాళి), జనవరి 4: హరిశ్చంద్రపురం కూడలి వద్ద బుధవారం అర్థరాత్రి త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. శ్రీకాకుళం వైపు నుంచి వస్తున్న ఓ లారీ అదుపుతప్పి డివైడర్ దాటి కాలువలో బోల్తాపడింది. పోలీసులు ప్రజా రక్షణ కోసం డివైడర్‌పై ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాలకు సంబంధించిన స్తంభాన్ని లారీ బలంగా ఢీకొనడంతో అది రోడ్డు అవతలికి తుళ్లిపోయింది. ఆ సమయంలో అటుగా వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

‘పింఛన్ కోసం ఎంతకాలం నిరీక్షించాలి’

నర్సాపురం(సంతబొమ్మాళి), జనవరి 4: అర్హులైన వికలాంగులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని చేస్తున్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని పలువురు వాపోతున్నారు. మండలంలోని నర్సాపురం పంచాయతీ పరిధి ఆకుల సతివాడ వాసి ఇచ్ఛాపురం సురేష్(10) మానసిక వికలాంగుడు. ఆయన వికలాంగత్వాన్ని నిర్ధారిస్తూ మూడేళ్ల క్రితమే రిమ్స్‌లో 75 శాతం వికలాంగత్వంతో ధ్రువపత్రం మంజూరుచేసింది. గత మూడు జన్మభూముల్లో వికలాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేస్తున్నా ఇంతవరకు మంజూరు కాలేదని సురేష్ తండ్రి ఆనంద్ వాపోతున్నాడు. మళ్లీ గురువారం తమ కుమారుడుకు న్యాయం చేయాలని జన్మభూమి కమిటీ ముందు విన్నవించాడు.


పింఛన్ కోసం వచ్చిన వికలాంగుడు

ముంత సచ్చింది... ఆత్మగౌరవం పెరిగింది

కొత్తపేట(కోటబొమ్మాళి), జనవరి 4: స్వచ్ఛ భారత్‌లో భాగంగా గురువారం ముంత సచ్చింది... ఆత్మగౌరవం పెరిగింది అనే క్యాక్రమంలో భాగంగా కొత్తపేట నుంచి కోటబొమ్మాళి వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి కోటబొమ్మాళి పాతబస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలని, ముఖ్యంగా మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ జీరు నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.


మానవహారంగా ఏర్పడ్డ విద్యార్థులు

నౌపడలో స్వచ్ఛ భారత్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నౌపడ(సంతబొమ్మాళి), జనవరి 4: కళాశాల విద్యార్థులు గురువారం మండలంలోని నౌపడలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల ఆవస్యకతను వివరించారు. ఆరుబయట మలవిసర్జనతో అంటురోగాలు ప్రబలి అనారోగ్యం బారిన పడతారన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని ఆసరాగా చేసుకొని మరుగుదొడ్డి నిర్మించుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

‘స్వచ్ఛతే సర్వరోగ నివారిణి’

గొట్ట(హిరమండలం), జనవరి 4: స్వచ్ఛతే సర్వరోగ నివారణి అని ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. గురవారం ఆయన ఆయన హిరమండలం మండల పరిధి గొట్ట గ్రామంలో స్వచ్ఛ భారత్‌పై నిర్వహించిన అవగాహన ర్యాలీలో మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతకు అంతా పాటుపడాలన్నారు. ఈ విషయంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని కోరారు. శౌచాలయాల నిర్మాణం, వాటి వినియోగం పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల్లో స్వచ్ఛ భారత్, ప్రధాన రహదారిపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మణరావు, ఎంపీడీవో రామస్వామి, ప్రిన్సిపాల్ సుజాత, హెచ్ఎం యు.ఎస్.ఎన్.మూర్తి, లోలుగు లక్ష్మణరావు, గండివలస ప్రశాంత్, ఎ.వి.సురేష్, చెట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



హిరమండలంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

‘ప్రతి ఇంటా శౌచాలయం ఉండాలి’

నందిగాం, జనవరి 4: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా గురువారం మరుగుదొడ్లపై వలంటీర్లు ఇంటింటా అవగాహన కలిగించారు. పీవో విజయలక్ష్మి నేతృత్వంలో వలంటీర్లు ఓడీఎఫ్‌పై సర్వే జరిపి మరుగుదొడ్ల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి తప్పనిసరి అని, దీని విషయంలో పక్కాగా ఉండాలని సూచించారు. అనంతరం గ్రామంలో చైతన్య ర్యాలీ జరిపి ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దాలంటూ నినాదించారు.

నేడు రౌతుపురంలో సంక్రాంతి సంబరాలు

నందిగాం, జనవరి 4: మండలంలోని సైలాడ పంచాయతీ పరిధి రౌతుపురంలో సమరసత సేవాఫౌండేషన్ పర్యవేక్షణలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు మండల ధర్మప్రచారక్ మల్లారెడ్డి శ్రీనివాస భాగవతార్, కార్యకర్త పి.యర్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామానికి చెందిన విశ్రాంత ఉన్నతాధికారులు వజ్జ వేణుగోపాలకృష్ణ, నర్శింహమూర్తి ఆధ్వర్యంలో కబడ్డీ, పాటలు, ముగ్గుల పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు కబడ్డీ, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పాటలు, అనంతరం ముగ్గుల పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

7న విశ్రాంత పారామిలటరీ ఉద్యోగుల సంఘ సమావేశం

టెక్కలి, జనవరి 4: ఈనెల 7న ఉదయం 10 గంటలకు స్థానిక మదర్‌థెరీసా జూనియర్ కళాశాల ప్రాంగణంలో విశ్రాంత పారామిలటరీ ఉద్యోగుల సమావేశం నిర్వహించనున్నట్లు వారి సంఘ జిల్లా అధ్యక్షుడు ఎన్.వి.ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన టెక్కలిలో విలేఖరులతో మాట్లాడుతూ సమావేశానికి విశ్రాంత పా రామిలటరీ ఉద్యోగులు, కుటుంబ సభ్యుల హాజరై వారి సమస్యలు వివరించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9440551731 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్ : 2 కంట్రీస్
భవాని : ఎంసీఏ

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ : సారథి

(Dwaraka) https://t.me/telugudailynews



రోడ్డు పనులు పరిశీలిస్తున్న అధికారులు

పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు

రాణ (జలుమూరు), జనవరి 4: రోడ్డు పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని క్వాలిటీ కంట్రోల్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి కేవీవీ ప్రసాదరావు హెచ్చరించారు. రాణ కూడలినుం చి కరవంజ వరకు రూ.2.05 కోట్లతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను గురువారం పరిశీలించి గుత్తేదారులకు సూచనలు చేశారు. క్వాలిటీ కంట్రోల్ డీఈ ఎస్.రామారావు, జేఈ ఎస్.శ్రీధర్ పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతికి పెద్దపీట

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి
- గ్రామాల్లో జన్మభూమి సభలు
- సమస్యలపై ప్రజల నిలదీత

మాకివలస, చెన్నాపురం (నరసన్నపేట), జనవరి 4: అన్ని వర్గాల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మాకివలస, చెన్నాపురం గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే ఉగాది నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ శిమ్మ పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల, మండల ప్రత్యేక ఆహ్వానితులు శిమ్మ పాపినాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు జరుగుళ్ల సరస్వతి, సర్పంచ్ యాళ్ల వేణుగోపాలరావు, చెన్నాపురం సర్పంచ్ ప్రతినిధి కొంక్యాన బాబ్జీ, ఎంపీడీవో విద్యాసాగర్, తహసీల్దార్ జల్లేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.





నరసన్నపేట.. మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పోలాకి.. జాబ్‌కార్డులు అందిస్తున్న నాయకులు

లబ్ధిదారులకు ఏక కాలంలో ఇళ్లు

బొడ్డపాడు (జలుమూరు), జనవరి 4: చెరువుగట్టుపై జీవనం సాగిస్తున్న లబ్ధిదారులకు ఏకకాలంలో ఇళ్ల మంజూరు చేస్తామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రకటించారు. బొడ్డపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా చెరువు గట్టుపై నివసిస్తున్న పలువురు మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించకపోతే పథకాలు నిలుపుదల చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే చెరువు గట్టుపై నివసిస్తున్న లబ్ధిదారులకు ఇదివరలో ఇళ్లపట్టాలిచ్చామని, ఇళ్ల పట్టాలున్న అందరికీ ఏకకాలంలో ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షులు వెలమల చంద్రభూషణరావు, జన్మభూమి కమిటీ మండల సభ్యులు బగ్గు గోవిందరావు, టీడీపీ మండల అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, సర్పంచ్ ప్రతనిధి టి.బాలకృష్ణ, ఎంపీడీవో పి.వాసుదేవరావు, ఈవోపీఆర్డీ కె.అప్పలనాయుడు, ఏపీవో ప్రేమలత, విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు వినియోగించుకోండి..

కామేశ్వరిపేట (నరసన్నపేట), జనవరి 4: ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల అన్నారు. కామేశ్వరిపేట, పోతయ్యవలస గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో విద్యాసాగర్, తహసీల్దార్ రామారావు, సర్పంచ్ ప్రతినిధి వాకముళ్ల చక్రధర్, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాజకీయాలకు తావులేదు

కోడూరు(పోలాకి), జనవరి 4: ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయాలకు తావులేదని పోలాకి ఎంపీపీ ప్రతినిధి తమ్మినాన భూషణరావు అన్నారు. కోడూరులో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ గొర్లె దాలయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో అలివేలు మంగమ్మ, పంచాయతీ అధికారి రవికుమార్, ఉపాధి ఏపీవో సీతారాం, ఏఎంసీ చైర్మన్ బైరి భాస్కరరావు, ఎంఈవో నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిలదీసిన ప్రజలు



మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షులు రాఘవేంద్ర

సారవకోట, జనవరి 4: కుమ్మరిగుంట గ్రామంలో తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పింఛన్లు, రేషన్ కార్డుల విషయంపై అధికారులను నిలదీశారు. దశల వారీగా అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు అవుతాయని తహసీల్దార్ సమాధానమిచ్చారు. అలుదు జన్మభూమి కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు వరుదు రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కిడిమి, జమచక్రం గ్రామాల్లో ఎంపీడీవో ఎ.జగధీశ్వరరావు ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. ముందుగా గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన ర్యాలీ తీశారు. కార్యక్రమాల్లో పశు సంవర్ధక శాఖ ఏడీ దుర్గారావు, ఎంఈవో ఎంవీ రమణ, టీడీపీ నాయకులు వరుదు రాఘవేంద్ర, ఎం.చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని జన్మభూమి దేనికీ..?

శ్రీముఖలింగం (జలుమూరు) జనవరి 4: సమస్యలు పరిష్కరించని జన్మభూమి ఎందుకని.. శ్రీముఖలింగం వాసులు అధికారులను నిలదీశారు. శ్రీముఖలింగం గ్రామంలో సర్పంచ్ తత్ర మాణిక్యం అధ్యక్షతన గురువారం జన్మభూమి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు సూర బాలకృష్ణ హాజరయ్యారు. పలువురు గ్రామస్థులు సంక్షేమ పథకాల అమలులో టీడీపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని ఆందోళన వెలిబుచ్చారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల కోలనీలు మంజూరు చేయాలని డిమాండు చేశారు. ఇలా పలు సమస్యలపై ఆరా తీశారు. మరుగుదొడ్లు నిర్మించకపోతే రేషను, పింఛన్లు నిలుపుదల చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎంపీడీవో పి.వాసుదేవరావు, ఈవోపీఆర్డీ కె.అప్పలనాయుడు, ఏఎంసీ అధ్యక్షులు వెలమల చంద్రభూషణరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

స్పందనే లేదు..

బొద్దాం(పోలాకి), జనవరి 04: 'మాగ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎన్నోసార్లు అధికారులకు విన్నవించాం.. కాని స్పందనే లేదు. మా గ్రామ సమస్యలను మరి పరిష్కరించవద్దు' అని బొద్దాం వాసులు జన్మభూమి గ్రామ సభలో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. సర్పంచ్ బెండి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామస్థులు అధికారులను నిలదీశారు. తహసీల్దార్ జెన్ని రామారావు, హౌసింగ్ ఏఈ రమేష్, అటవీశాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే రహిమాన్‌పురం, గుప్పెడుపేటల్లో గ్రామసభలు నిర్వహించారు.

సంక్షిప్తం



పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

గ్రంథాలయాల అభివృద్ధికి చేయూతనివ్వండి

నరసన్నపేట, జనవరి 4: గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని సంస్థ జిల్లా కార్యదర్శి ఎం.సత్యనారాయణ కోరారు. గురువారం స్థానిక శాఖ గ్రంథాలయంలో సూర్యభూషణ చారిటబుల్ ట్రస్ట్ వితరణ చేసిన విలువైన గ్రంథాలను, బీరువాను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, గ్రంథాలయాధికారి చాయరత్నం పాల్గొన్నారు.

పథకాలు వినియెగించుకోండి

- పశుసంవర్ధక శాఖ ఏడీ నారాయణరావు

పోలాకి, జనవరి 4: ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను వినియెగించుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడీ నారాయణరావు సూచించారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం పశుగ్రాస క్షేత్రాలు, క్షీరసాగర్, సుఫలం, సునందిని, మనకోడి, దేశీయ ఆవు పరిరక్షణ తదితర పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

గడ్డివాములు దగ్ధం

కరకవలస (జలుమూరు), జనవరి 4: కరకవలస గ్రామంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు గడ్డి వాములు దగ్ధమయ్యాయి. కరకవలస గ్రామానికి చెందిన గరుకుపల్లి సత్తెయ్య, రమణయ్య, సింగుపురపు అబ్బాయి తాలూకా గడ్డివాములు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న కోటబొమ్మాళి అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోనికి తెచ్చారు. అగ్ని ప్రమాదానికి కారణం తెలియరాలేదు.

నేడు మంత్రి అచ్చెన్న పర్యాటన

నరసన్నపేట, జనవరి 4: జిల్లా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించనున్నట్టు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఒక ప్రకటనలో చెప్పారు. గొట్టిపల్లి గ్రామంలో జరిరే జన్మభూమిలో పాల్గొంటారని చెప్పారు.

చందన్న కానుకల పంపిణీ

నరసన్నపేట, జనవరి 4: మేజర్ పంచాయతీ గాంధీనగర్‌లో సర్పంచ్ గొద్దు చిట్టిబాబు గురువారం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అవగాహన

దీర్ఘాశి(పోలాకి),జనవరి 4: దీర్ఘాశి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, వెలుగు, మహిళా సంఘాల సభ్యులు గురువారం పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం దుంగ రామనాథం అధ్యక్షతన చేపట్టిన ర్యాలీని సర్పంచ్ పల్లి ఝాన్సీరాణి ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెంబుకు శవయాత్ర



చెంబుకు శవయాత్ర చేపడుతున్న దృశ్యం

పోతయ్యవలస, జనవరి 4: మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు అధికారులు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. పోతయ్యవలసలో తహసీల్దార్ జల్లేపల్లి రామారావు ఆధ్వర్యంలో గురువారం చెంబుకు శవయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కనపల శేఖర్, సర్పంచ్ ప్రతినిధి అరవల జయప్రకాష్, జన్మభూమి కమిటీ సభ్యులు ఏవో శ్రీనివాసరావు, ఏఈలు, మాకివలస పీహెచ్‌సీ వైద్యులు అప్పలనాయుడు, ఆయూష్ వైద్యులు నీరజ తదితరులు పాల్గొన్నారు. అలాగే డీఆర్ఎన్ కళాశాల విద్యార్థులు ఇందిరానగర్‌లో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తామారాపల్లిలో అవగాహన ర్యాలీ చేపట్టారు.

పీఆర్సీ విడుదల చేయండి

బుడితి, (సారవకోట) జనవరి 4: పది నెలల పీఆర్సీ బకాయిలు, రెండు విడతల డీఏలు విడుదల చేయాలని సీఎం చంద్రబాబుకు బుడితి విశ్రాంత ఉద్యోగుల సంఘం కోరింది. బుడితి గ్రామంలో గురువారం నిర్వహించిన విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశంలో అధ్యక్షుడు నిక్కు హరిసత్యనారాయణ మాట్లాడారు. సంక్రాంతి పండుగ ఉన్నందున రిటైర్డు ఉద్యోగులకు ఇవ్వవలసిన పీఆర్సీ, డీఏ బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో 101మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆంధ్రా బాంకు మేనేజరు విక్రమ్‌జనాదేవ్‌కు సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగుల సంఘ గౌరవ అధ్యక్షులు ఆనెం అప్పలస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.పార్వతీశం, బుడితి రిటైర్డు ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి ఆనెం చంద్రశేఖరరావు, కోశాధికారి పి.శివాజీ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు వాన కనకయ్య, కోఆర్డినేటర్ కొల్ల సంగమయ్య పాల్గొన్నారు. శ్రీకాకుళం ఉషా మల్టీస్పెషల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు.



ఆంధ్రా బ్యాంకు మేనేజర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అభివృద్ధికి ప్రాధాన్యతేదీ?

- మాజీ ఎమ్మెల్యే కృష్ణదాసు

సారవకోట, జనవరి 4: ఇతరులను పార్టీలో చేర్చుకోవడానికే సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బగ్గు ప్రాధాన్యత ఇస్తున్నారు తప్పా రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలేదని మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు విమర్శించారు. మండలంలోని పాతూరు గ్రామంలో పాతపట్నం మండలం బోరుబద్రకు చెందిన షేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ప్రజలకు మాయ మాటలు చెప్పడానికే గురువారం జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో 60మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో షేర్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు కలమట అప్పన్న, సర్పంచ్ కాళ్ళ సింహాచలం, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను వినియోగించుకోండి

నరసన్నపేట, జనవరి 4: స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేస్తున్న జాబ్‌మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఒక ప్రకటనలో కోరారు. పదోతరగతి పాసైన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ మేళాకు హాజరు కావాలన్నారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులకు ఈనెల 3న, ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు ఈనెల 1న బుక్ చేసినవారికి శుక్రవారం పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి ఏసీ/డీటీఎస్ - 10
రాజేశ్వరి ఏసీ/డీటీఎస్ - ఎంసీఏ
శ్రీవెంకటేశ్వర ఏసీ/డీటీఎస్ - మెంటల్
శ్రీలక్ష్మి ఏసీ/డీటీఎస్ - 2కంట్రీస్

(Dwaraka) https://t.me/telugudailynews

శ్రీకాకుళం

గార - శ్రీకాకుళం రూరల్

పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు

రాణ (జలుమూరు), జనవరి 4: రోడ్డు పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని క్వాలిటీ కంట్రోల్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి కేఎంవీ ప్రసాదరావు హెచ్చరించారు. రాణ కూడలినుంచి కరవంజ వరకు రూ.2.05 కోట్లతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను గురువారం పరిశీలించి గుత్తేదారులకు సూచనలు చేశారు.



పరిశీలిస్తున్న అధికారులు

సంక్షిప్తం



వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

శ్రీకాకుళం రూరల్, జనవరి 4: శ్రీకాకుళం రూరల్ మండలంలో ఖాజీపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు గురువారం నిర్వహించారు. వసంతరావు, శ్యామలా, సంతోషికుమారిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొర్లెమహేశ్వరరావు, ఎంపీటీసీ ముద్దాడ సుమతి, ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి చేతుల మీదుగా ప్రదానం చేశారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

శ్రీకాకుళం రూరల్, జనవరి 4: నగరంలోని 80 అడుగులు రోడ్డు ఆనంద సాయి పంక్షన్‌హాల్‌లో శ్రీకాకుళం రూరల్, అర్బన్ మండలాల వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా బగ్గ అసిరినాయుడు, ఉపాధ్యక్షుడుగా సింతు మోహనరావు, ప్రధాన కార్యదర్శిగా దుంగ అప్పలస్వామినాయుడు, సహ కార్యదర్శిగా పెద్దిన కామేశ్వరరావు, కోశాధికారిగా దుంగ శ్రీధర్, శ్రీకాకుళం అర్బన్‌కు అధ్యక్షుడిగా కింజరాపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా మూకుళ్ల రామారావు, ప్రధాన కార్యదర్శిగా గెంజి వాసుదేవరావు, సహకార్యదర్శిగా మెండ సింహాచలం, కోశాధికారిగా ప్రసాదరావు, సభ్యులుగా చింతు హిమగిరి, బగ్గ రామకృష్ణ, రుప్ప రమణమూర్తి, తంగి లక్ష్మణరావు, అల్లు నరసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేడు నూతన ప్రారంభోత్సవాలు

గార, జనవరి 4: తూలుగు పంచాయతీలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాలను శుక్రవారం మధ్యాహ్నం జరిగే జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ప్రారంభించనున్నారని పంచాయతీ సర్పంచ్ కొయ్యాన జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జన్మభూమితో ప్రజలకు ముందే సంక్రాంతి

ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: జన్మభూమి కార్యక్రమంతో పేదలకు పెద్దపండుగ ముందే వచ్చిందని శ్రీకాకుళం శాసనసభ్యురాలు గుండ లక్ష్మీదేవి పేర్కొన్నారు. గురువారం శ్రీకాకుళం నగరపాలక సంస్థలోని 13, 14, 15, 23 డివిజన్లలో జన్మభూమి - మాఊరు సభలు నిర్వహించారు. హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రన్న సంక్రాంతి కానుకలు ఉచితంగా అందించడం ద్వారా పేదలకు పండుగ శోభ కల్పించారన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు వివరించారు. ఆయా డివిజన్లలో ప్రజలు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి హామీఇచ్చారు. ఇన్‌చార్జ్ కమిషనర్ జి.వెంకటేశ్వరరావు జన్మభూమి ఉద్దేశ్యాన్ని వివరించారు. జన్మభూమి కమిటీ ప్రతినిధులు మాదారపు వెంకటేష్ ప్రసంగిస్తూ ఇప్పటికే నగరంలో ఎన్నో ముఖ్య సమస్యలు పరిష్కారమయ్యాయని, వ్యక్తిగత కొళాయిలు, ఎన్టీఆర్ పట్టణ గృహనిర్మాణం కింద పేదలకు గృహాలు మంజూరుచేస్తామన్నారు. సభల్లో సహాయ కమిషనర్ జీవరత్నం, ఏసీపీ దేవకుమార్, డా. కృష్ణమోహన్, మెప్మా పీవో జగన్మోహనరావు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, జేబీ కమిటీ నాయకులు ఇప్పిలి తిరుమలరావు, బరాటం గుప్తా, చిట్టి నాగభూషణం, ఎస్వీ రమణమాదిగ, ఇల్ల ఆనందరావు, బాబాసాహెబ్, హేమకుమార్, కల్యాణ వెంకటరావు, ఎం.తవుడు, సాలూరు నవీన్‌కుమార్, సవలాపు లక్ష్మి, కోరాడ హరగోపాల్, చవిటిపల్లి గోవింద, పుప్పాల చిన్నమహాలక్ష్మి పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి

● గ్రామాల్లో వసతులే ధ్యేయం

శ్రీకాకుళం రూరల్, జనవరి 4: పల్లెసీమలకు మౌలిక సదుపాయాలు లక్ష్యమని శ్రీకాకుళం శాసనసభ్యురాలు గుండ లక్ష్మీదేవి పేర్కొన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం ఖాజీపేటలో గురువారం జన్మభూమి - మాఊరు గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే చేతులమీదుగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బాన్న బాబూరావు, గొలివి విశ్వనాథం, ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, గొలివి సత్యం, ముద్దాడ సూర్యనారాయణ, సీర రమణయ్య, డిప్యూటీ తహసీల్దార్ రాంబాబు, నిశ్చల, డీఈలు, అరవలి రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

గార, జనవరి 4: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఏఎంసీ చైర్మన్ పీస వెంకటరమణమూర్తి, ఎంపీపీ ప్రతినిధి గుండ భాస్కరరావు, జెడ్పీటీసీ ప్రతినిధి గొండు వెంకటరమణమూర్తి పేర్కొన్నారు. గురువారం అంబల్లవలస, శాలిహుండం, వత్సవలస, కొర్లాం గ్రామాల్లో పంచాయతీ నోడల్ అధికారులు తహశీల్దార్ ఎ.సింహాచలం, ఎంపీడీవో పక్కి కాంతారావు ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు.కార్యక్రమంలో మండలం ప్రత్యేకాధికారి పట్నాయక్ (డీఎస్‌డబ్ల్యూవో) పంచాయతీ సర్పంచ్‌లు కొంక్యాన ఆదినారాయణ, కె.ఆదిలక్ష్మి, ఈవోఆర్‌డీ ఎస్.రామ్మోహన్‌రావు, ఏవో పి.నవీన్, వసతిగృహ సంక్షేమాధికారులు ఆర్.దుర్యోధనరావు, ఎ.రాజారావు, లక్ష్మీకాంతమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు అరవల పెద్దబాబు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న పీస వెంకటరమణమూరి

వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు మానుకోండి

» ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు, అనవసర రాద్ధాంతాలు మానుకోవాలని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి సూచించారు. ప్రభుత్వం నియమించిన జన్మభూమి కమిటీ ప్రతినిధి హోదాలో గ్రామసభల్లో మాదారపు వెంకటేష్ పాల్గొంటున్నారని చెప్పారు అరసవల్లిలో తన నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఇదే విషయమ్మై తాను ఇప్పటికే కలెక్టర్‌ను వివరణ కోరగా జన్మభూమి కమిటీ సభ్యులు అధికారికంగా కొనసాగవచ్చునని ధ్రువీకరించారన్నారు. నియోజకవర్గ పరిధిలోని శ్రీకాకుళం రూరల్, గార మండలాల్లో జన్మభూమి గ్రామసభల్లో పాల్గొంటున్నందున అందుబాటులో లేని సమయంలో జేబీ కమిటీ ప్రతినిధులు సభను నడుపుతున్నట్లు చెప్పారు. జన్మభూమి కమిటీ ప్రతినిధుల అర్హతపై ప్రశ్నించే హక్కు వైపీపీకి లేదని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలోనే ఏకైక సీబీఐ ముద్దాయిగా ఉన్న ధర్మాన ప్రసాదరావు అనుచరులు తమపై బురద చల్లేందుకు కుట్రపన్నితే సహించేది లేదన్నారు. అవసరమైతే నిజనిర్ధారణకు తాను సిద్ధంగా ఉన్నామని.. వైసీపీ నేతలకు సవాల్ విసిరారు.

అలరించిన మ్యాజిక్ షో, మిమిక్రీ

పాతశ్రీకాకుళం, జనవరి 4: నగరంలోని బాపూజీ కళామందిర్‌లో గురువా రం సాయంత్రం ప్రదర్శించిన మ్యాజిక్ షో, మిమిక్రీ అలరించాయి. జన్మభూమి-మావూరు, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా మూడోరోజు గురువారం విజయనగరానికి చెందిన శ్రీనివాస్‌పండిట్ ఆధ్వర్యంలో మిమిక్రీ షో, నరసన్నపేటకు చెందిన సత్యనారాయణపండిట్ ఆధ్వర్యంలో మ్యాజిక్ షో(ఇంద్రజాల ప్రదర్శన) కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో గాయకులు బీఏ నారాయణ, రాధాకృష్ణ, నిక్కు అప్పన్న, పి.జగన్మోహనరావు, ఎల్.రామలింగస్వామి, మైక్ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రజాల ప్రదర్శనతో ఆకట్టుకున్న పండిట్



మిమిక్రీని ప్రదర్శిస్తున్న శ్రీనివాస్

జన్మభూమి పేరిట ప్రభుత్వం మభ్య

» వైసీపీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు తమ్మినేని

డేఅండ్‌నైట్ జంక్షన్. జనవరి 4: జన్మభూమి పేరిట మభ్యపెడుతున్నారని... ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వానికి గుణ పాఠం తప్పదని వైసీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు తమ్మినేని సీతారాం హెచ్చరించారు. గురువారం నగరంలోని పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. గత జన్మభూమిలో ఇచ్చిన వినతులకే అతీగతీ లేదన్నారు. టీడీపీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎంతోమంది అర్హులైనవారు ఉన్నా పింఛన్లు అందడం లేదన్నారు. ముఖ్యమంత్రి పర్యటన పేరుతో ప్రభుత్వ యంత్రాంగాన్ని పావులా వాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో అన్ని వ్యాపారాల్లో మాఫీయా రాజ్యమేలుతుందన్నారు. బెంతు ఒరియా కులస్తుల అక్రమ అరెస్టులు తగవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు రక్షణగా నిలవాల్సిన పోలీసులు అధికార పార్టీ కార్యకర్తలుగా వ్యవహరించడం తగదన్నారు. అరెస్టు చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు ఎన్ని ధనుంజయ, కామేశ్వరి, పేడాడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తమ్మినేని సీతారాం

ప్రథమచికిత్సపై అవగాహన

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం వరం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 8, 9 వ తరగతి విద్యార్థులకు గురువారం ప్రథమచికిత్సపై శిబిరం నిర్వహించారని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు తెలిపారు. ఈ శిబిరంలో విద్యార్థులకు జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ జి.విజయ్‌బాబు, బి.శ్రీధర్, సెర్వ్ సూపర్‌వైజర్లు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు నీటమునుగుట, పాము కాటుకు, కుక్కకాటు, విద్యుత్‌షాక్, రక్తస్రావం తదితర పరిణామాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఇందిరామణి, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.





విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

(Dwaraka) https://t.me/telugudailynews

పాలకొండ

అగ్నిప్రమాద నిరోధక యంత్రాలు ఉంచుకోండి

పాలకొండ రూరల్, జనవరి 4: సినిమా థియేటర్లు, హోటళ్లలో అగ్నిప్రమాద నిరోధక యంత్రాలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక అధికారి పి.బలరాం అన్నారు. గురువారం వెంకటగౌరి థియేటర్ వద్ద అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. థియేటర్‌లో పొగతాగడాన్ని నిషేధించాలన్నారు. వై.గోవిందరావు, వి.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న బలరాం

సమస్యల పరిష్కారమే 'జన్మభూమి' లక్ష్యం

బాసూరు (పాలకొండ టౌన్), జనవరి4: సమస్యల పరిష్కారమే 'జన్మ భూమి-మాఊరు' కార్యక్రమం లక్ష్యమని ఎంపీపీ వారాడ లక్ష్మీ సుమంత్ నాయుడు, జడ్పీటీసీ సభ్యుడు సామంతుల దామోదరరావు అన్నారు. గురువారం బాసూరు, చినమంగళాపురం, యరకారాయపురం, అర్ధలి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులందరికి ఈ గ్రామసభల్లో సంక్షేమ ఫలాలను అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎల్.శాంత కుమారి ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చింత సంగం నాయుడు, తహసీల్దార్ వర ప్రసాద్, ఎంపీడీవో తిరుపతిరావు, ఏపీవో నీలంనాయుడు, ఈవోపీఆర్డీ ఆనందరావు, సర్పంచ్‌లు లెంక బృందావనమ్మ, కిమిడి కాశీంనాయుడు తదితరులు పాల్గొన్నారు.


గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న ఎంపీపీ


పాలకొండ టౌన్: రేషన్ కార్డులు అందజేస్తున్న చైర్‌పర్సన్

సద్వినియోగం చేసుకోండి

ప్రజా సంక్షేమం కోసం నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని నగరపంచాయతీ చైర్‌పర్సన్ పల్లా విజయ నిర్మల కోరారు. గురువారం 11, 19 వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. జన్మభూమి ద్వారా తెలుసుకున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బాలాజీప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ ఎస్.చూడామణి, కౌన్సిలర్లు ఎన్ని ప్రసాద్, పల్లా హేమప్రభాదేవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

కత్తులకవిటి (వీరఘట్టం): అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే జన్మభూమి లక్ష్యమని తోటపల్లి ప్రాజెక్టు చైర్మన్ నిమ్మక పాండురంగ, జన్మభూమి కమిటీ సభ్యుడు ఖండాపు వెంకటరమణ అన్నారు. గురువారం కత్తులకవిటిలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థికంగా ఇబ్బందులున్నా సీఎం రైతులు, డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేశారన్నారు. పార్టీలకు అతీతంగా పింఛన్లు, గృహాలు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. అనంతరం అంగన్‌వాడీ చిన్నారులకు పాయసం తినిపించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు దామోదరరావు, ఎంపీడీవో ఎం.చంటిబాబు, ఏఈ రాజేష్ కుమార్, ఏపీఎం కె.రాము, ఎంఎంఎస్ అధ్యక్షురాలు కె.లలిత కుమారి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.


చిన్నారులకు పాయసం తినిపిస్తున్న నాయకులు

సంక్షిప్తం


జాబ్‌మేళాను ఉద్దేశించి మాట్లాడుతున్న డైరెక్టర్

జాబ్‌మేళాలో 30 మంది ఎంపిక

పాలకొండ టౌన్, జనవరి 4: స్థానిక కృష్ణసాయి డిగ్రీ కళాశాలలో గురువారం ఫార్మా ఉద్యోగ శిక్షణకు ఎంపికలు నిర్వహించారు. విశాఖపట్నానికి చెందిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్, క్లిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 50 మంది హాజరుకాగా వీరిలో 30 మందిని ఎంపిక చేసినట్లు కంపెనీ డైరెక్టర్ జగదీష్, సోమ శేఖర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 35 రోజులపాటు ఫార్మారంగంలో శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామినాయుడు, అధ్యాపకులు మురళీ తదితరులు పాల్గొన్నారు.

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం డైరీ విడుదల


డైరీ విడుదల చేస్తున్న ఎంఈవో

వీరఘట్టం, జనవరి 4: స్థానిక ఎమ్మార్సీలో గురువారం తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం డైరీని ఎంఈవో జి.సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్‌యూఎస్ ప్రధాన కార్యదర్శి రామారావు, ప్రతినిధులు జగన్నాథరావు, బౌరోతు నీలకంఠం, వి.శ్రీనివాసరావు, ఎం.గౌరీశ్వరరావు, చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

పాలకొండ రూరల్, జనవరి 4: సీపీఐ జిల్లా 23వ మహాసభలు నరసన్నపేటలో ఈనెల 24, 25 తేదీల్లో నిర్వహిస్తున్నామని వాటిని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుడితి అప్పలనాయుడు కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో పాలవలస రామినాయుడు, రేజేటి శేఖర్ తదితరుల పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

స్వచ్ఛభారత్‌లో భాగస్వాములుకండి




భామిని, వీరఘట్టంలలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

భామిని, జనవరి 4: రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై.సుందరరావు కోరారు. గురువారం కళాశాల విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఆరుబయట మలవిసర్జనను విడనాడే విధంగా గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టం: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం మరుగుదొడ్లపై మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించు కోవాలని కోరారు. బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శంకరరావు, అధ్యాపకులు మల్లికార్జునరావు, శ్రీనివాసరావు, రామకృష్ణ, ఎం.కమలకుమారి, ఎన్ఎస్ఎస్ పీవో రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ రూరల్: ప్రతి ఒక్కరూ బహిరంగ మలమూత్ర విసర్జనను విడనాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బహిరంగా మవల విసర్జన సాంఘిక దురాచారమని, ఇది మానవత్వాన్ని మచ్చ అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.సూర్యనారాయణ, వి.గోవిందరావు, ఆర్వీ రమణ, సీహెచ్.అరుణ, డీవీ.సుబ్బారావు, కె.ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మల్టీహెల్త్ విద్యార్థులకు శిక్షణ

సీతంపేట రూరల్, జనవరి 4: మల్టీ హెల్త్ గిరిజన విద్యార్థులకు నెల రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో ఈఎన్‌వీ నరేష్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక సామాజిక ఆసుపత్రిలో అల్లూరి సీతారామరాజు మల్టీ హెల్త్ కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9849002949 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

మహిళా కండక్టర్లకు ప్రత్యేక డ్యూటీలు వేయాలి

పాలకొండ రూరల్, జనవరి 4: ఆర్టీసీలో మహిళా కండక్టర్లకు ప్రత్యేక డ్యూటీలు వేయాలని ఎన్ఎంయూ నాయకులు కోరారు. సమస్యల పరిష్కరించాలని కోరుతూ డిపో ఎదుట చేపట్టిన రిలే దీక్షల్లో భాగంగా గురువారం మహిళా కండక్టర్లు పాల్గొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహిళా కార్మికులకు నెలకు మూడు రోజుల లీవు మంజూరు చేయాలన్నారు. కార్మికులకు సిక్‌లపై జీతాలు అందించాలని, అన్ని డిపోల్లో కొత్త టైమ్స్ అందించాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వైకుంఠరావు, కేఆర్ఎస్ పట్నాయక్, డీజేబాబు, వైఎన్‌రావు, ఆర్ఎన్‌రావు, విజీనాయుడు, పీజీరావు తదితరులు పాల్గొన్నారు.


రిలే దీక్షలు చేపడుతున్న మహిళా కండక్టర్లు

నైపుణ్యం వెలికితీయడమే లక్ష్యం

భామిని, జనవరి 4: విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసి ప్రోత్సహించడమే ఏఐఎంవో లక్ష్యమని ఆ సంఘం చైర్మన్ ఆర్.ఆనందరావు అన్నారు. గురువారం ఆదర్శ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు డివిజన్, మండల స్థాయి కబడ్డీ పోటీల్లో రాణించడంపై అభినందించారు. పీఈటీ శివరామప్రసాద్‌ను దుశ్శాలులతో సత్కరించారు. భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. తెలుగు ఉపాధ్యాయుడు దిలీప్ పట్నాయక్ పదో తరగతి విద్యార్థులకు మోడల్ ప్రశ్న పత్రాలను అందజేశారు. ప్రిన్సిపాల్ మంజు బహుదూర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రసాదరావు పాల్గొన్నారు.

సినిమాలు

పాలకొండ
శ్రీరామ కళామందిర్ - ఒక్క క్షణం
శ్రీవెంకటగౌరి- ఎంసీఏ

వీరఘట్టం
బీఎంఆర్- ఒక్క క్షణం

(Dwaraka) https://t.me/telugudailynews

ఆమదాలవలస

కింతలిలో వ్యాసరచన పోటీలు

పొందూరు, జనవరి 4: జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా కింతలి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సర్పంచ్ దవళ గణపతి, కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్యామలరావు, హెచ్ఎం బి.గోవిందరావుల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.



వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజా సంక్షేమానికే పెద్దపీట

- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- ప్రభుత్వ విప్ రవికుమార్
- గ్రామాల్లో జన్మభూమి సభలు
- చంద్రన్న సరుకుల పంపిణీ

బూర్జ, జనవరి 4: టీడీపీ ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ వర్తింపజేస్తున్నామని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కూనరవికుమార్ తెలిపారు. కొల్లివలసలో గురువారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో



మాట్లాడుతున్న విప్ రవికుమార్

పాల్గొని మాట్లాడారు. వచ్చే ఏడాది నాటికి ఈ మండలంలో రెండు పంటలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. నీలంపేట గ్రామం వద్ద రూ.7 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం లబ్ధిదారలకు కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఆనెపు రామకృష్ణ, ఎంపీపీ బి.సూర్యారావు, మండల ప్రత్యేకాధికారి వెంకట రత్నం, తహసీల్దార్ బాబ్జీరావు, ఎంపీడీవో రవీంద్రబాబు, జేఈలు దుర్గాప్రసాద్, దాలయ్య, గంట అప్పలనాయుడు, ఏపీఎం శివున్నాయుడు, ఆర్ఐ వెంకటరమణ, ఏపీఓ సాయిరాం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. తోటవాడ, ఉప్పినివలస, సింగన్నపాలెం గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. తోటవాడ జన్మభూమి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అధికారులను గ్రామస్థులు నిలదీశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని వైస్ ఎంపీపీ పి.ప్రభాకరరావు కోరారు.

ఆమదాలవలస రూరల్, జనవరి4: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్య క్రమం ప్రతి ఇంటి సమస్య పరిష్కార వేదిక అవుతుందని నియోజకవర్గ జన్మభూమి పర్యవే క్షకులు విక్రాంత్ పాటిల్ తెలిపారు. గురువారం నెల్లిపర్తి, చిట్టివలస, వెదుళ్ళవలస, కొల్లివలస గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పంచాది రాధ, తహసీల్దార్ ఎస్.బాబ్జీరావు, ఎంపీడీవో ఎంఏ హబీబ్, సర్పంచ్‌లు గుజ్జల జగదీశ్వరీ, ఎం.వెంకటరమణ, బాలా సత్యవతి, ఆర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

పూర్తి సమాచారం లేకుండా సభలకు రావొద్దు

- అధికారులకు విప్ హెచ్చరిక

పొందూరు, జనవరి 4: పంచాయతీలకు సంబంధించి పూర్తి సమాచారం లేకుండా జన్మభూమి సభలకు హాజరు కావొద్దని అధికారులను ప్రభుత్వ విప్ కూన రవికుమార్ హెచ్చరించారు. మండలంలోని నందివాడ గ్రామంలో గురువారం నిర్వహించిన జన్మభూమి సభలో విప్ మాట్లాడారు. నందివాడలో ఐహెచ్‌హెచ్‌ఎల్‌కు సంబంధించి సమాచారం పూర్తిగా లేకపోవడంపై ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందిపై విప్ అసహనం వ్యక్తం చేశారు. మార్చి 31 లోగా మరుగుదొడ్లు నిర్మించుకోకపోతే ప్రజలు సంక్షేమ పథకాలకు దూరం కావాల్సి ఉంటుందని అన్నారు.

కొంచాడ, తుంగపేట, బి.కం చరాం గ్రామాల్లోను జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పరి శీలకులు విక్రాంత్ పాటిల్, జడ్పీటీసీ లోలుగు శ్రీరాముల నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షులు కె.సత్యానా రాయణ, పార్టీ మండల అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, ఏఎంసీ అధ్యక్షుడు ఎ.రాము, సర్పంచ్‌లు వండాన సత్యం, ముగడ తవిటి నాయుడు, పప్పల వేణు గోపాల్, వి.మురళి, గాడు నారాయణరావు, ఎస్.శ్రీరంగ నాయకులు, తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, డీఈ ఆశాలత, ఏవో రేణుకాసాయి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితో ప్రజా సమస్యలు పరిష్కారం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్

ఆమదాలవలస, జనవరి4: జన్మభూమి కార్యక్రమంతో ప్రజా సమస్యలు పరిష్కార మవుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ త మ్మినేని గీత అన్నారు. 19, 23వ వార్డులు పాత ఆమదాలవలస, వెంకయ్యపేట గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్య క్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ బొడ్డేపల్లి చినబాబు, బొడ్డేపల్లి ఏకాశమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు తమ్మి నేని విద్యాసాగర్, శిమ్మ మాధవి, బీవీ రమణ మర్తి, టీపీవో ముత్యాలరావు, మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్ఐ గోవిందరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే వికాసం

- జన్మభూమి ప్రత్యేక పరిశీలకులు విక్రాంత్ పాటిల్

పొందూరు, జనవరి 4: ప్రభుత్వ పాఠశాలల్లోనే చిన్నారులకు వికాసవంతమైన, చక్కని విద్య అందుతుందని జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు, ఐపీఎస్ అధికారి విక్రాంత్ పాటిల్ అన్నారు. నందివాడలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్పొరేటు పాఠశాలల్లో ఒత్తిడితో కూడిన విద్య ఉంటుందని, దీంతో విద్యార్థుల్లో మనోవికాసం దెబ్బతుంటుందన్నారు. తాను కర్ణాటకలోని ప్రభుత్వ పాఠశాల్లోనే చదివి ఐపీఎస్‌కు ఎంపికయ్యాయని తెలిపారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు అమోఘంగా ఉన్నాయని, డిజిటల్ విధానంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని వివరించారు. మరుగుదొడ్ల ఆవశ్యకత, వినియోగంపై ఆయన చేసిన ప్రసంగం విప్ రవికుమార్‌తో పాటు, గ్రామస్థులను ఆకట్టుకుంది.



మాట్లాడుతున్న విక్రాంత్ పాటిల్

పారిశ్రామిక వాడలో మౌలిక వసతులు

ఆమదాలవలస రూరల్, జనవరి4: ఆమదాలవలస పారిశ్రామిక వాడలో మౌలిక వసతుల కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.3.55కోట్ల నిధులు విడుదల చేశాయని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమ మౌలిక వసతుల కల్పన(ఎపీఐఐసీ) సీసీ రహదారులు, తాగునీరు, మొక్కల పెంపకం, బ్యాంకు, పోస్టాఫీస్ సేవల కోసం ఈ నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు.

అంధుడైనా అదరగొట్టాడు

ఆమదాలవలస రూరల్, జనవరి4: శ్రీకాకుళంలో లూయి బ్రెయిలీ జయంతి సందర్భంగా ఈనెల 2న నిర్వహించిన జిల్లా స్థాయి పాటల, వక్తృత్వ పోటీల్లో అంధుడైన రమణమూర్తి అదరగొట్టాడు. ఆయన జొన్నవలస ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. పాటలు, వక్తృత్వ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఆయనకు ఎంఈవో బి.చంద్రశేఖర్, సువ్వారి మురళీరావు అభినందనలు తెలిపారు.

పశుశాల భవనాలకు నిధుల మంజూరు

ఆమదాలవలస రూరల్, జనవరి4: ఆమదాలవలస నియోజకవర్గంలో మూడు పశు వైద్యశాలలకు రూ.89లక్షలు మంజూరైనట్లు ప్రభుత్వ విప్ కూన రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పొందూరు మండలం లోలుగు, రాపాక, ఆమదాలవలస మండలంలో చీమలవలస గ్రామంలో పశు వైద్యశాలల నిర్మాణం జరగనున్నట్టు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

పొందూరు, జనవరి 4: మండల కేంద్రంలోని పట్టుశాలి కల్యాణ మండపంలో గురువారం విశ్రాంత ఉద్యోగుల సంఘం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. జెమ్స్ హాస్పిటల్ వైద్యులతో నిర్వహించిన ఈ శిబిరంలో 150 మంది హాజరుకాగా 15 మంది కీళ్ల వ్యాధులకు, 20 మంది కంటి శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.జయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు కె.సాయికుమార్, సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.సూరిబాబు, రామకృష్ణ, ట్రెజరర్ వి.దామోదరరావు, ఎ.అక్కలనాయుడు, కె.శాంతారాం పాల్గొన్నారు.

సీపీఎస్‌కు వ్యతిరేఖంగా 9న ధర్నా

పొందూరు, జనవరి 4: సీపీఎస్ రద్దుకోరుతూ ఈనెల 9న తాలూకా కేంద్రాల్లో నిర్వహించేందుకు తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ గన్నెం రామారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీపీ-2 పాఠశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అన్ని సంఘాల మద్దతుతో పోరాటం సాగిస్తేనే ప్రభుత్వం దిగివస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎస్.భాస్కరరావు, పూజారి హరిప్రశన్న, బి.వెంకటేశ్వరరావు, జి.భాస్కరరావు, టి.మురళిమోహనరావు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న రామారావు

చేనేత కార్మికులకు పింఛన్లు



పింఛన్లు అందిస్తున్న దృశ్యం

పొందూరు, జనవరి 4: తోలాపి గ్రామంలో చేనేత కార్మికులకు గురవారం నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. తోలాపి గ్రామంలో ఇప్పటివరకు 36 మంది చేనేత కార్మికులకు పింఛన్లు అందుతుండగా, కొత్తగా 13 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. మాజీ సర్పంచ్, డిస్టిబ్యూటరీ కమిటీ చైర్మన్ పొన్నాడ రామామరావు చేతులమీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షులు జి.అప్పారావు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బూర్జ, జనవరి 4: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 5న సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో రవీంద్రబాబు తెలిపారు. ఎంపీపీ బి.సూర్యారావు అధ్యక్షతన నిర్వహించనున్న ఈసమావేశానికి మండలంలో అన్నిశాఖల అధికారులు, సర్పంచ్‌లు, హాజరుకావాలని కోరారు.

సమస్యల పరిష్కారానికే..

మతలబుపేట (సరుబుజ్జిలి) జనవరి4: సమస్యల పరిషారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల ప్రత్యేకాధికారి బి.శ్రీహరి తెలిపారు. మతలబుపేట, తెలికిపెంట, పాలవలసల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సంక్షిప్తం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మరుగుదొడ్ల నిర్మాణంపై ర్యాలీ

ఆమదాలవలస, జనవరి 4: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, లక్ష్మీనగర్ పాఠశాల విద్యార్థులు పట్టణంలో గురువారం మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఎన్ఎస్ఎస్ పీవో జె.రవిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీవీ రామకృష్ణతో పాటు అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ఆమదాలవలస, జనవరి4: అగ్ని ప్రమాదాల నివారణపై స్థానిక అగ్నిమాపక అధికారి జి.గంగారామ్ ఆధ్వర్యంలో ఐజే నాయుడు కాలనీలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కూన చిన్నమ్మడు, అగ్ని మాపక సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న విద్యార్థులు

అగ్ని బాధితులకు విద్యార్థుల వితరణ

పొందూరు, జనవరి 4: బి.కంచరాం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్ర మాదంలో సర్వస్వం కోల్పోయిన అగ్ని బాధితులకు మండల కేంద్రంలోని సిస్టం విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. కళాశాలలో చదువుతున్న వి.సురేష్, ఇందుమతిల గృహాలు కాలిపోయాయి. వారికి విద్యార్థులు సేకరించిన రూ.12,116లను ప్రిన్సిపాల్ భాస్కరరావు చేతుమీదుగా అందించారు.

విద్యార్థులతోనే అవగాహన

పొందూరు జనవరి, 4: మరుగుదొడ్ల నిర్మాణంపై విద్యార్థులతోనే విస్తృత అవగాహన సాధ్యమని మండల అభివృద్ధి అధికారి ఎంవీ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యుడు కె.సాయికుమార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామరాజు అన్నారు. మండల కేంద్రంలో నెహ్రూ పార్కులో మరుగుదొడ్ల నిర్మాణంపై విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యశాఖ సిబ్బందితో కార్యక్రమం నిర్వహించారు.

(Dwaraka) https://t.me/telugudailynews

పాతపట్నం

పోలీసుల అదుపులో నిర్వాసితులు

కొత్తూరు, జనవరి 4: ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటన నేపథ్యంలో గురువారం పోలీసులు నిర్వాసితులను అదుపులోకి తీసుకుని సాయంత్రం విడిచిపెట్టారు. సర్వస్వం కోల్పోయి ఉండేందుకు నీడలేక ఆరుబయట పస్తులుంటున్నా తమను పోరాటవాదులుగా చూడటం ఎంతవరకు సమంజసమని నిర్వాసితుల సఘం నాయకులు సంజీవరావు, సింహాచలం ప్రశ్నించారు.


పోలీస్ స్టేషన్‌లో నిర్వాసితులు

సంక్షిప్తం


బోనస్ చెక్కులు అందిస్తున్న దృశ్యం

'పాడి రైతుల సంక్షేమమే ధ్యేయం'

కల్లట(హిరమండలం),జనవరి 4: పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ ధ్యేయమని డైరెక్టర్ ఆరంగి రమణబాబు చెప్పారు. గురువారం ఆయన మండల పరిధి కల్లటలో పాడి రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పాడి రైతులకు సంస్థ అందిస్తున్న ప్రయోజనాలను వివరించారు. డెయిరీకి ఎక్కువ పాలు సరఫరా చేస్తున్న ముగ్గురికి బోనస్ అందజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఇప్పిలి నర్సింగరావు, శ్రీకాకుళం, టెక్కలి డెయిరీల మేనేజర్లు వీర్రాజు, గోపాలం, సూపర్‌వైజర్లు బంగారునాయుడు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.


సామూహిక సీమంతం

'పౌష్టికాహారంతోనే ఆరోగ్యం'

దబ్బపాడు(ఎల్.ఎన్.పేట), జనవరి 4: పౌష్టికాహారంతోనే గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ వొమ్మి కృష్ణవేణి, జెడ్పీటీసీ సభ్యురాలు వెలమల సుగుణ తెలిపారు. గురువారం వారు మండలంలోని దబ్బపాడులో గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీలో ఎటువంటి అక్రమాలు జరగకుండా సంబందిత అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జె.పద్మావతి, ఎంపీటీసీ సభ్యురాలు ఆర్.సరోజిని తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని సభలెందుకు?


ఎల్.ఎన్.పేట: తహసీల్దార్‌ను నిలదీస్తున్న గ్రామస్థులు

దబ్బపాటు(ఎల్.ఎన్.పేట), జనవరి 4: సమస్యలు పరిష్కరించని గ్రామసభలు నిర్వహించి ప్రయోజనమేమిటని ప్రజలు అధికారులను నిలదీశారు. గురువారం మండలంలోని దబ్బపాడు, తురకపేట-కృష్ణాపురంలో సర్పంచ్‌లు జె.పద్మావతి, ఎల్.మల్లేశ్వరరావు అధ్యక్షతన జన్మభూమి నిర్వహించారు. దబ్బపాడులో తహసీల్దార్ బి.వెంకటరావు సంక్షేమ పథకాలను వివరిస్తుండగా గ్రామస్థులు అడ్డుతగిలారు. గ్రామంలో 40 మరుగుదొడ్లను కరకట్టల స్థలంలో నిర్మించి ఎలా బిల్లులు చేసుకున్నారో చెప్పాలని నిలదీశారు. గత మూడు జన్మభూముల్లో రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసినా ఇప్పటికీ ఎందుకు మంజూరుకాలేదని జి.తాతమ్మ, ఎస్.నీలమ్మ తదితరులు ప్రశ్నించారు. ప్రతిసారీ ఏదో చెప్పి అధికారులు వెళ్లిపోతుండడంపై ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. తహసీల్దార్‌తో పాటు టీడీపీ నేతలు వి.ఆనందరావు, ఎస్.కిశోర్‌బాబు తదితరులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపుచేశారు. తురకపేట-కృష్ణాపురం పంచాయతీలో పలువురు ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల బిల్లులు చెల్లించని విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నిర్మించిన వాటికే బిల్లులు ఇవ్వకుండా కొత్తవి నిర్మించాలనడం సమంజసంగా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వొమ్మి కృష్ణవేణి, జెడ్పీటీసీ సభ్యురాలు వెలమల సుగుణ, ఎంపీడీవో సిహెచ్.మోహనప్రసాద్, పంచాయతీ అధికారి డి.విశ్వేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ జి.వి.నారాయణమూర్తి, వ్యవసాయాధికారి బి.పద్మనాభం, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, వైద్యాధికారిణి హేమలత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే అధికారులు

శేఖరాపురం(మెళియాపుట్టి): సమస్యల పరిష్కారానికి జన్మభూమి నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి తెలిపారు. శేఖరాపురం, చాపర గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, అధికారులనే వారి వద్దకు పంపిస్తున్నారని, ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహనరావు, ప్రత్యేకాధికారి సీతారామారావు, ఈవోపీఆర్‌డీ ప్రసాద్‌పండా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

తీమర(పాతపట్నం): ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి అని డీసీసీబీ డైరెక్టర్ ఎం.శ్యాంసుందరరావు, టీడీపీ నేత ఎం.గోవిందరావు అన్నారు. మండల పరిధి తామర, ఆర్.ఎల్.పురంలో తహసీల్దార్ పి.వేణుగోపాలరావు, ఎంపీడీవో బి.చిన్నమ్ముడు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ కొంచాడ వీరభద్రరావు, పైల లక్ష్మయ్య, శాసపురి మధుబాబు, బండి రవివర్మ సీమ రామకృష్ణ, అంపోలు మధు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం

కొత్తూరు: అర్హులందరికీ న్యాయం చేసి సమస్యలు పరిష్కరించడానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కలమట రమణమూర్తి చెప్పారు. వసపలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ వి.విజయలక్ష్మి, ఎంపీడీవో ఆర్.రాజేశ్వరరావు, వలురౌతు వెంకటరావు, నూలు వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.


హిరమండలం: రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కలమట

'అధికారులు పనితీరు మార్చుకోవాలి'

గొట్ట(హిరమండలం): మండలంలోని కొంతమంది అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అసహనం వ్యక్తం చేశారు. గొట్ట, పింద్రువాడల్లో సర్పంచ్‌లు సి.రామారావు, కె.చిన్నబాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలు నిర్వహించారు. గొట్టలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అధికారుల పనితీరుపై గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. అంగన్‌వాడీ కేంద్ర పనితీరు బాగోలేదని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే రికార్డులు పరిశీలించి అవి సక్రమంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. వాటిని ఎంపీడీవోకు అప్పగించి కార్యకర్తలపై చర్యలకు ఆదేశించారు. కేంద్రాల పనితీరు ఇలాఉంటే మీరేంచేస్తున్నారని సూపర్‌వైజర్ వరహాలమ్మపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి పనులకు వెళితే వేతనాలు తక్కువగా వస్తున్నాయని, కొంతమందికి వేతనం అందడం లేదని ఫిర్యాదులు అందాయి. దాదాపు ఏ అంశంపై చర్చ జరిగినా ఎక్కువగా ఫిర్యాదులే వచ్చాయి. అధికారులు తమ పనితీరు మార్చుకోవాలని అన్నారు.

'పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత'

పెద్దమడి(మెళియాపుట్టి), జనవరి 4: పరిసరాల పరిశుభ్రతను అంతా బాధ్యతగా తీసుకోవాలని గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నారు. గురువారం పెద్దమడి, మెళియాపుట్టి గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పారిశుధ్యాన్ని మెరుగుపర్చడం సామాజిక బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాఠశాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా తయారుచేసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు. కార్యక్రమాల్లో పాఠశాల ప్రిన్సిపాల్స్ వైకుంఠరావు, శ్రీనివాసరావు, రేణుకేశ్వరరావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు మెళియాపుట్టిలో ర్యాలీ నిర్వహించారు. మూడురోడ్ల జంక్షన్ నుంచి మండల కార్యాలయం వరకు సాగిన ర్యాలీలో జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



పెద్దమడిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థినికి అభినందనలు

పాతపట్నం జనవరి 4: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో తృతీయ స్థానం పొందిన మండల పరిధి తీమర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని శిమ్మ షర్మిలను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. గురువారం జన్మభూమి సందర్భంగా ఆమెకు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాలరావు, ఎంఈవో బి.సింహాచలం, ఎం.శంకరరావు, ఇప్పిలి ధనుంజయరావు పాల్గొన్నారు.


షర్మిలకు జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

'నాణ్యతా ప్రమాణాలకు ప్రాధాన్యమివ్వాలి'

పాతపట్నం జనవరి 4: నాణ్యతా ప్రమాణాలకు ప్రాధాన్యమివ్వాలని ఏపీఎంఈడీసీ డీఈ టి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సీహెచ్‌సీలో చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలిచ్చారు. నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలన్నారు. ప్రహరీ నిర్మాణం, లేబర్‌రూం మరమ్మతులకు పలు సూచనలిచ్చారు. ఆయన వెంట వైద్యాధికారి రామ్మోహన్, తదితరులు ఉన్నారు.


పనులు పరిశీలిస్తున్న డీఈ శ్రీనివాసరావు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కొత్తూరు, జనవరి 4: మండల పరిధి పారాపురం వద్ద గురువారం ద్విచక్రవాహనం బోల్తాపడి పి.రామకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. పారాపురం వైపు నుంచి మెట్టూరు వెళ్తుండగా వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. క్షతగాత్రుడిని స్థానిక ఆసుపత్రిలో వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'సమాజాన్ని చైతన్యవంతం చేయాలి'

హిరమండలం, జనవరి 4: సమాజాన్ని పట్టిపీడిస్తున్న రుగ్మతలను రూపుమాపి వారిని చైతన్యవంతం చేసేందుకు జాతీయ సేవా పథకం వలంటీర్లు కృషిచేయాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం సమన్వయకర్త ఎం.అనురాధ అన్నారు. గురువారం హిరమండలంలో శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాల, శ్రీరామా జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో ఆమె మాట్లాడారు. యువత సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. బహిరంగ మలవిసర్జన వల్ల జరిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్.యుగంధర్, కరస్పాండెంట్ ఆర్.గోపాలరావు పాల్గొన్నారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9440021960కు వాట్సాప్ ద్వారా పం పించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: ఒక్క క్షణం

హిరమండలంలో..

వరలక్ష్మి : గృహం

కొత్తూరులో..

గౌరీశంకర : హలో

ఉమాశంకర : ఎంసీఏ

(Dwaraka) https://t.me/telugudailynews

ఎచ్చెర్ల

ఎచ్చెర్ల - రణస్థలం
- లావేరు- జి.సిగడాం
నియోజకవర్గం

చంద్రన్న కానుక పంపిణీ

కొండములగాం,(రణస్థలం),జనవరి4: నిరుపేదలు సంక్రాంతి పండగను సంతోషంగా జరుపుకోవాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్నారని జన్మభూమి కమిటీ సభ్యులు దన్నాన సత్తిబాబు అన్నారు. గురువారం కొండములగాంలోచంద్రన్నకానుకలను పంపిణీ చేశారు. టీడీపీ నిరుపేదల ప్రభుత్వమని, అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వెనుకే ప్రజలున్నారన్నారు. పలువురు పాల్గొన్నారు.


కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సంక్షిప్తం

ఒత్తిడికి గురికావద్దు

పాతర్లపల్లి (రణస్థలం), జనవరి 4: విద్యార్థులు ఒత్తిడికి గురికాకూడదని యూవీ సీటీ ఫౌండేషన్ అధ్యక్షుడు నాగభూషణరావు అన్నారు. గురువారం పాతర్లపల్లి హైస్కూల్ లో ఉరివి విక్రమ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కౌన్సెలింగ్, కెరీర్ గైడెన్స్ పై సూచనలిచ్చారు. కౌమార దశలో ఒడిదుడుకులు, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలు వివరించారు. కౌమరదశలో జరిగే మార్పులు, శారీరక, మానసిక భావోద్వేగాలు వివరించారు. కార్యక్రమంలో కె.చిన్నవీరయ్య, డాక్టర్ సంగీత, ఎల్.శ్రీనివాసరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

యూత్ ఫెస్టివల్‌కు వలంటీర్లు


ప్రొఫెసర్ కామరాజు తదితరులు

ఎచ్చెర్ల, జనవరి 4: నోడియాలో నిర్వహించనున్న నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు అంబేద్కర్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు హాజరవుతున్నారు. ఈ నెల 12 నుంచి 19వరకు ఈ ఫెస్టివల్ జరుగుతుంది. ఈ సందర్భంగా వర్సిటీ ఎగ్జామినేషన్స్ డీన్ ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు వలంటీర్లను అభినందించారు ఎం.జగదీశ్‌కుమార్, ఎస్.రమేష్‌కుమార్, ఐ.లహరి, కె.ప్రవల్లిక, ఎం.అర్జునరావు బయలుదేరుతున్నారు.

సింహద్వారానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎన్ఈఆర్

బంటుపల్లి(రణస్థలం), జనవరి4: జాతీయరహదారి నుంచి బంటుపల్లి వెళ్ళే ముఖద్వారం వద్ద సింహద్వారం ఏర్పాటు చేసేందుకు టీడీపీ యువనేత నడుకుదిటి ఈశ్వరరావు, యూబీ యాజమాన్యం గురువారం శంకుస్థాపన చేశారు. ఎన్ఈఆర్, యాజమాన్యం సంయుక్తంగా రూ.16 లక్షల వ్యయంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు.

పశువైద్య శిబిరాలకు స్పందన

గుమడాం(లావేరు)జనవరి4: మండలంలో జన్మభూమి మాఊరులో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలకు విశేష వస్తోంది. పాడి రైతులు పశువులను తీసుకుని వచ్చి తనిఖీలు చేయించుకుని ఉచితంగా మందులు పొందుతున్నారు. పశువైద్యులు రెండు బృందాలుగా శిబిరాలను నిర్వహిస్తున్నారు. తిరుపతిరావు,లావణ్య ఆధ్వర్యంలో సేవలందిస్తున్నారు.


గుమడాంలో పశువైద్య శిబిరం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


ఇబ్రహింబాద్‌లో ఇరువర్గాల మధ్య వాగ్వుద్ధం

ఎస్ఎంపురం(ఎచ్చెర్ల), జనవరి 4: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జడ్పీ ఛైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి అన్నారు. ఎస్ఎంపురంలో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరన్నారు. ఎంపీపీ బీపీ రమణారెడ్డి మాట్లాడుతూ టీడీపీలోనే అన్ని వర్గాల ప్రజలకు సరైన మేలు జరుగుతోందన్నారు. ఎంపీడీవో మోహన్‌కుమార్, సర్పంచ్ చౌదరి అవినాష్, ఎంపీటీసీ సభ్యులు నర్సింగరావు, దాలప్పడు పాల్గొన్నారు. కేశవరావుపేట, పూడివలసలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు.


బెజ్జిపురంలో ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

పింఛన్లపై రగడ

ఇబ్రహింబాద్(ఎచ్చెర్ల), జనవరి 4: సామాజిక పింఛన్లపై రెండువర్గాల మధ్య వాదులాట చోటుచేసుకుంది. అర్హత ఉన్నా కొంతమందికి మంజూరు చేయడంలేదని ఒక వర్గం, న్యాయబద్ధంగానే జరుగుతోందని మరో వర్గం తగాదాపడ్డారు. ఇబ్రహింబాద్‌లో గురువారం జన్మభూమి నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు సనపల నారాయణరావు తమవర్గానికి చెందిన అర్హులకు పింఛన్లు ఇవ్వడంలేదని ఫిర్యాదు చేయగా, దీనికి టీడీపీ నేత సీపాన ఎర్రన్నాయుడు వర్గీయులు అడ్డుతగిలారు. గ్రామానికి కేటాయించిన పింఛన్లను అర్హత మేరకు అందిస్తున్నామని, ఇందులో రాజకీయం లేదని వివరణ ఇచ్చారు. ఎంపీపీ బీపీ రమణారెడ్డి కలుగజేసుకొని మండలానికి 500 పింఛన్లు మంజూరుచేస్తే, జనాభా ప్రాతిపదికన గ్రామాలకు కేటాయిస్తున్నామని అర్హతే ప్రామాణికంగా తీసుకొని ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావు, సర్పంచ్ సనపల ఇందిర, ఎంపీటీసీ సభ్యురాలు సీపాన పద్మావతి, డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు బోర సాయిరాం, ఎంఈవో కారు పున్నయ్య, రామారావు పాల్గొన్నారు.

అర్హులకు పింఛన్లు ఏవీ

దేవరవలస(జి.సిగడాం), జనవరి 4: జన్మభూమి- మా ఊరు పేరుతో సమస్యలు పరిష్కరిస్తామనిఐదు విడతలు గ్రామానికి వచ్చారు. అర్హులకుఒక్క పింఛను కూడా మంజూరుచేయలేదని, దేవరవలసకి చెందిన వైసీపీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తిరుమరెడ్డి రమణ మ్మ, కొల్ల అప్పారావు అధికారులను నిలదీశారు. గురువారం గ్రామంలో జన్మభూమి- మా ఊరు నిర్వహించేందుకు తహసీల్దారు టి.నర్సయ్య ఆధ్వర్యంలో అధికారులు వెళ్లారు. గ్రామసభ నిర్వహిస్తున్న సమయంలో సర్పంచ్ రమణమ్మ క ల్పించుకొని గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారి పింఛన్లు ఏవని నిలదీశారు. కప్పరాం, శేతుబీమవరం, పున్నాంలోనూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ దొంక సూరీడమ్మ, వైస్ ఎంపీపీ మహలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

మరుగు దొడ్లు ఏర్పాటు చేసుకోవాలి

సీహెచ్‌రాజాం,(రణస్థలం),డిసెంబరు 4: ప్రభుత్వం అదిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలని జన్మభూమి ప్రతేక అధికారి బాలకృష్ణ అన్నారు. గురువారం సీహెచ్‌రాజాంలో జరిగిన జన్మభూమికి ఆయన హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ బహిర్భూమికి స్వస్తివలకాలని కోరు తూ చెంబు శవయాత్ర చేపట్టారు. పైడిభీమవరం పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలు ష్యం భరించలేకపోతున్నామని, అనారోగ్యం పా లవుతున్నామని సంచాంలో పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ గొర్లె విజయ్ కుమార్ , ప్రత్యేకాధికారి కె.ధర్మారావు, తహసీల్దార్ కె.శ్రీరాములు,ఎంపీడీవో యు.కుమార్‌పట్నాయక్, అధికారులు పాల్గొన్నారు.


చిల్లపేటరాజాంలో చెంబు శవయాత్ర చేస్తున్న దృశ్యం

అర్హులందరికీ పథకాలు

బెజ్జిపురం,(లావేరు),జనవరి4: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జన్మభూమి మాఊరు ద్వారా అర్హులందరికీ పథకాలను అందిస్తున్నామని ఎంపీడీవో కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం బెజ్జిపురం, బుడతవలస, గుమడాం, తామాడలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌లు ఇజ్జాడ ఉత్తరలక్ష్మి, గొర్లె శ్రీనివాసరావు, ఎంపీటీసీ దన్నాన శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.


దేవరవలసలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

ట్రిపుల్ ఐటీ విద్యార్థుల భారీ ర్యాలీ

ఎస్ఎంపురం(ఎచ్చెర్ల), జనవరి4: ట్రిపుల్ ఐటీ శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులు బహిరంగ మలవిసర్జన వద్దంటూ ఎచ్చెర్లలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎంపురం కొండపై ఉన్న ట్రిపుల్ ఐటీ భవనాల నుంచి ఎచ్చెర్ల పోలీస్ క్వార్టర్స్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. బహిరంగ మలవిసర్జన వద్దు, వ్యక్తిగత మరుగుదొడ్లు ముద్దు అంటూ నినాదాలు చేశారు.ప్లకార్డులతో విద్యార్థులు గీతాలు పాడుకుంటూ ర్యాలీ నిర్వహించారు. శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ ఓఎస్‌డీ ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్.రామకృష్ణ పర్యవేక్షణలో నోడల్ అధికారి వై.కుమార్‌శేఖర్, సమన్వయకర్త డా క్టర్ రొట్ట గణపతిరావు, కార్యక్రమ నిర్వహణాధికారులు డాక్టర్ సుధా అంకమ్మ, డాక్టర్ పి.ముకుందరావు, జి.బాబూరావు, పీ ఆర్వో ఎస్.సతీష్‌కుమార్, శతావధాని, డాక్టర్ రాంభట్ల పార్వతీశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ చేస్తున్న ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

ఎచ్చెర్లలో కళాశాల విద్యార్థుల ర్యాలీ

ఎచ్చెర్ల, జనవరి 4: ఎచ్చెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని నినాదాలు చేశారు. ప్రిన్సిపాల్ దామోదరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించండి

ఎచ్చెర్ల, జనవరి 4: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు సహకరించాలని అంబేద్కర్ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, లైజన్ ఆఫీసర్ ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు అన్నారు. ఎచ్చెర్లలో వర్సిటీ సిబ్బంది గురువారం భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెండ రాజారావు, భాస్కరరావు, మత్స్యరాజు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.


ర్యాలీలో ప్రొఫెసర్ కామరాజు

జన్మభూమి సభకు హాజరుకాని గుమడాం సర్పంచ్

గుమడాం(లావేరు): మండలం గుమడాంలో గురువారం జరిగిన జన్మభూమి మాఊరు కార్య క్రమానికి ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ దుర్గాశి భార్గవి హాజరు కాలేదు. ఇందుమూలంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మాగ్రామ పంచాయితీలో ఇంతవరకూ నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో తాము ప్రతిపాదించిన పనులు ఏవీ కూడా జరగలేదని, అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు సూచించిన పనులే జరుగుతున్నాయని, పథకాలు అమలు కూడా వారిష్టానుసారం చేస్తున్నారన్నారు. దీంతో వైసీపీకి చెందిన తామంతా జన్మభూమికి హాజరు కాలేదని ఆమె విలేఖర్లకు తెలియజేశారు. ఈ గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యుడు దుర్గాశి సీతాపతి వర్గీయులు హాజరై గ్రామంలో జన్మభూమిని నిర్వహించారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9440115929కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

(Dwaraka) https://t.me/telugudailynews

శ్రీకాకుళం సిటీ

శ్రీకాకుళం సిటీ - పాత శ్రీకాకుళం - కలెక్టరేట్ - శ్రీకాకుళం క్రైం
అరసవిల్లి - డేఅండ్‌నైట్ జంక్షన్ - బలగ

కొనసాగుతున్న ఎన్‌ఎంయూ రిలే దీక్షలు

శ్రీకాకుళం సిటీ: ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఎన్‌ఎంయూ ఆధ్వర్యంలో రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం రెండో రోజు దీక్షలో 1,2 డిపోలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.. రీజనల్ అధ్యక్షుడు వై.అప్పయ్య, జోనల్ జాయింట్ సెక్రటరీ బీటీ రావు, ఎం.ఎన్‌రావు, వి.శాంతరాజు, వీడీ రావు, రాజులు, బీవీ శంకర్, ఎస్‌ఎస్‌ఆర్ శర్మ, పీవీ రమణ, వి.వేణు, జీపీ రావు, ఆర్‌కే మూర్తి, కేపీ రావు, కేవీఆర్‌మూర్తి, బి.గోపి, కృష్ణ పాల్గొన్నారు.



పారిశుధ్యమా..అంతే..!

- పెదవివిరుస్తున్న నగరవాసులు
- రోజురోజుకు దారుణంగా పరిస్థితులు
- చోద్యంచూస్తున్న అధికారులు

(శ్రీకాకుళం లీగల్)

ఏవో అధికారిక కార్యక్రమాలు జరుగుతుంటే తప్ప ఎక్కడా నగరంలో పరిశుభ్రత కానరావడం లేదు. కాలవలపై పలకలు విరిగి ప్రజలకు, వా హన చోదకులకు ఇబ్బందికరంగా ఉన్నా వాటిని పట్టించుకొనే నాథుడే లేడు. జన్మభూమి గ్రామసభలు పుణ్యమా అని ఇంతోకొంతో పనులు చేపడుతుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జన్మభూమి లో విన్నవించుకొన్న సమస్యలు పరిష్కారం మాట అటుంచితే వారానికొకమారు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తే నగరం సుందరంగా తయారవుతుందని చెబుతున్నారు.


పుణ్యపు వీధి, నానుబాల వీధిలో దారుణం..

నగరంలోని 11, 13 డివిజన్ పరిధిలోని పుణ్యపువీధి, నానుబాల వీధుల్లో పారిశుధ్యం క్షీణిస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంటింటికీ చె త్తసేకరణ నామమాత్రంగానే మారుతోంది. దీంతో ఎక్కడ పెడితే అక్క డ చెత్త వేయటంవల్ల వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయి. దీనికి తోడు పశువుల సంచారంతో పుణ్యపువీధి, స్టేట్‌బ్యాంకు కాలనీలు అత్యం గా దారుణంగా మారుతున్నాయి. సంబంధించి పశువుల పెంపకందా రులకు పలుమార్లు హెచ్చరించినా ఫలితం లేకపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థఅధికారులకు విన్నవిస్తే పట్టించు కోవడంలేదని ఆరోపిసున్నారు. పుణ్యపువీధిలో కాలవపై పలకలు విరిగి ప్రమాదకరంగా మారడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అలాగే తాగునీరు సరఫరా చేసే పైపు విరిగిపోవడంతో నీరు వృథాగా పోతోంది. వేసవి సమీపిస్తుండడం తో ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నగరంలో పారిశుధ్యం మెరుగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వాలు మారుతున్నాయి...పాలకులు మారుతున్నారు...అధికారులు వస్తున్నారు...పోతున్నారు...కానీ శ్రీకాకుళం నగర స్థితిగతులు మాత్రం మారడం లేదు. ముఖ్యంగా పారిశుధ్యం విషయంలో నగరం మెరుగుపడడం లేదు. దారుణంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పత్రికల్లో పతాక శీర్షికన కథనాలు వస్తున్నా సీరియస్‌గా తీసుకున్న దాఖలాలు లేవు. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో నగరవాసులు కూడా సమస్యలు పరిష్కారం కావు...ఇలానే ఉంటాయని అలవాటుపడిపోతున్నారు.



రోడ్డు మధ్య పలకలు విరిగిన దృశ్యం...
పేరుకుపోయిన చెత్త



ఖాళీ ప్రదేశంలో చేరిన మురుగు

జన్మభూమి ఎఫెక్ట్

నగరంలోని పుణ్యపువీధికి బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది వచ్చారు. రోడ్డుతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. ఎక్కడికక్కడే చెత్తను శుభ్రం చేసి ఇతర ప్రాంతాలకు తరలించారు. వీధిలోకి పశువులు, పందులు, కుక్కల సంచారం లేకుండా అప్రమత్తమయ్యారు. దీంతో వీధివాసులు ఎంతో ఆనందపడ్డారు. ఇదేమిటీ మార్పు అని ఆరాతీయగా సాయంత్రం నాలుగు గంటలకు జన్మభూమి గ్రామసభ అని..అందులో భాగంగానే ముందస్తు పనులని తెలియడంతో విస్తుపోయారు. మరో ట్విస్టు ఏమిటంటే గ్రామసభ పూర్తయిన తరువాత మళ్లీ పాత చిత్రాలే వీధిలో దర్శనమివ్వడంతో విస్తుపోవడం ప్రజలవంతైంది.



గ్రామసభకు ముందు శుభ్రపరచిన వీధులు

సంక్షిప్తం



మాట్లాడుతున్న వక్తలు

మహిళాభివృద్ధికి కృషిచేద్దాం

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళాభివృద్ధికి కృషి చేద్దామని వక్తలు పిలుపునిచ్చారు. గురువారం శ్రీకాకుళం ఎన్టీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ నగరశాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు కె.రామలక్ష్మి, హెచ్‌ఎంలు కాశీన వెంకటేశ్వరరావు, ఇందిరామణి, యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా కార్యదర్శి పి.సూర్యప్రకాష్, జి.శారద, ఏపీ మహిళా ఉపాధ్యాయుల ఫోరం జిల్లా కన్వీనర్ బి.ధనలక్ష్మి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి హెచ్ అన్నాజీరావు, శ్రీకాకుళం నగరశాఖ నాయకులు శిరీష, కుసుమ, రమణికుమారి తదితరులు ప్రసంగించారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

వప్పంగిలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

శ్రీకాకుళం రూరల్, జనవరి 4 : ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో వప్పంగిలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. మరుగుదొడ్ల నిర్మాణం, ప్రభుత్వ సాయంపై ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ఇంటింటా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతిఫెడరిక్ మాట్లాడుతూ విద్యార్థులు సేవాభావాన్ని అలవరుచుకోవాలన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో కుమారి కరుణ, డా. కె. జ్యోతిలక్ష్మి, అధ్యాపకురాలు గోల్డినా, హెచ్‌ఎం దాలినాయుడు పాల్గొన్నారు.

అగ్రకులాల దాడి అమానుషం

బలగ , జనవరి 4: మహరాష్ట్రలో మెహర్ కులస్థులపై అగ్ర కులాల దాడి హేయమని బీఎస్పీ జిల్లాశాఖ ఖండించింది. రెండు శతాబ్దాల కిందట ఘటనకు గుర్తుగా విజయోత్సాహం జరుపుకుంటున్న వారిపై హిందూ అఘాడి సంఘం, బ్రాహ్మణ సంఘం సభ్యులు దాడిచేయడం అమానుషమన్నారు. ఇటువంటి ఘటనలు పురావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సాంఘిక దురాచారాన్ని అరికడదాం

- ఆర్ట్స్ కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో నగరంలో భారీ ర్యాలీ

శ్రీకాకుళం సిటీ, జనవరి 4: ఆరుబయట మల, మూత్ర విసర్జన (ఓడీఎఫ్) నిర్మూలనపై శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల (ఆర్ట్స్) కళాశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు అనుసరించి ఐదోవిడత జన్మభూమి- మాఊరు మూడోరోజు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేపట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. బాబూరావు ఆధ్వర్యంలో రామకృష్ణానగర్, హడ్కోకాలనీ, బలగ, శాంతినగర్ కాలనీ, రిమ్స్ ఆసుపత్రి ప్రాంతాల మీదుగా ర్యాలీ కొనసాగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న సాంఘిక దురాచారాన్ని పారదొలేందుకు విద్యార్థులు కృషిచేయాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ఆరుబయట మలవిసర్జన చేయకూడదని, మహిళల ఆత్మగౌరవాన్ని కా పాడాలని నినాదాలు చేస్తూ విద్యార్థులు అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లచ్చన్న, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్‌ఎస్‌ఎన్ స్వామి, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ వై.పోలినాయుడు, భాస్కరరరావు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఎస్టీ సాధన సమితి సభ్యులు

ఎస్టీ జాబితాలో చేర్చే వరకూ పోరాటం

- 26వ రోజుకు మత్స్యకారుల రిలే దీక్షలు

బలగ, జనవరి 4: ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ మత్స్యకారులు చేపడుతున్న రిలే దీక్షలు గురువారం నాటికి 25వ రోజుకు చేరుకున్నాయి. శ్రీకాకుళం కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపడుతున్న దీక్షలకు వివిధ సంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. గురువారం దీక్షల్లో సంతబొమ్మాళి మండలం ఉమ్మిలాడ, గార మండలం బలరాంపురం మత్స్యకారులు కూర్చొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో చేర్చేవరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. దీక్షలకు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.. బుధవారం మత్స్యకార గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో విద్యార్థులు తరగతులను బహిష్కరించారని చెప్పారు. రిలేదీక్షల్లో మూడి ఆదిలక్ష్మి, కృష్ణమూర్తి, ఎ. కృష్ణ, ఎం. రామారావు, వి. రాజులు, జి.సత్యం, ఎ. సావిత్రి, వి.జయమ్మ, కె. నర్సింగరావు, ఎస్. లక్ష్మణమ్మ, వి.మల్లేశ్వరరావు కూర్చొన్నారు.ఎస్టీ సాధన కమిటీ నాయకులు దూడ సుధాకర్, సీహెచ్ సూర్యనారాయణ, ఎం.నర్సింహమూర్తి, కె.రాంబాబు, ఎం.పోలీసు, కెప్టెన్ ఎం. ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

చందా కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
9985411514, 99854 11535,9985400079
ఆంధ్రజ్యోతి
ప్రకటనలు కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
9985411066
99854 47869
99854 65497
9985406981

(Dwaraka) https://t.me/telugudailynews

'ప్రతిభ'కు పలువురి పరామర్శ

కావలి(సంతకవిటి), జనవరి 4: టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యురాలు కావలి ప్రతిభాభారతి మనుమడు మృతి చెంది న విషయం తెలుసుకున్న పలువురు గురువారం ఆమెను పరామర్శించారు. పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షుడు జగన్మోహనరావు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష తదితరులు పరామర్శించి ఓదార్చారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కలమట

సంక్షిప్తం



సూర్యారావు దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

సూర్యారావుకు సత్కారం

రాజాంరూరల్, జనవరి 4: ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకుడు పిడుగు సూర్యారావును కళాశాల సిబ్బంది, విద్యార్థులు గురువారం సత్కరించారు. ఇటీవల సూర్యారావు ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పొందిన సందర్భంగా ప్రిన్సిపాల్ పీయూ కృష్ణాజీ దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతి నిధులు చైర్మన్ కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్, ఎంపీ ఈశ్వరరావు, టి.పార్వతీశ్వరరావు, జి.వాయుకుమార్, పి.మల్లేశ్వరరావు, సీహెచ్ రాఘవేంద్రనాయుడు, డి.జయలక్ష్మి, ఎం.శ్రీనివాసరావు, కె.గొల్ల తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌ను ధరించాల్సిందే...

రాజాంఅర్బన్, జనవరి 4: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్‌ఐ ఎల్.ఈశ్వరరావు సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే సమయంలో రోడ్డుకు తల తగిలితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేకుంటే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

సంక్రాంతి సమయంలో ఇంటికి తాళం వేసి క్యాంపులు వెళ్లేవారు పక్క ఇంటి యజమానికి చెప్పాలని, అదే సమయంలో పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కొత్త వ్యక్తులు వచ్చినపుడు, అనుమానితులు ఎవరైనా ఎదురైనా తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

'జన్మభూమి'తో సమస్యల పరిష్కారం

దోసరి (రాజాంరూరల్), జనవరి 4: గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం వల్ల సమస్యలు పరిష్కారమవుతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వై.శ్రీనివాసరావు అన్నారు. గడిముడిదాం, దోసరి, ఆగూరు, రాజీపేట గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు వారి సమస్యలు తెలుసుకొని దశల వారీగా పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఆగూరు గ్రామంలో 'మన ఊరు- మనబడి'లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు సూచించారు. రాజీపేటలో సర్పంచ్ సామంతుల తవిటినాయుడు ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా చంద్రన్న కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ బి.కుమారస్వామి, సర్పంచ్‌లు నాగళ్ల అప్పలనాయుడు, కరణం శివశంకరరావు, బొత్స లక్ష్మం, వైస్ ఎంపీపీ పొన్నాడ బీమేశ్వరరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు తెర్లి నర్సింహులు, ఏపీవో ఈశ్వరమ్మ, ఏపీఎం అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వైద్య, పశువైద్య శిబిరాలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు.



రాజాం రూరల్: గడిముడిదాంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

'అనవసర రాద్ధాంతం తగదు'

వాసుదేవపట్నం(సంతకవిటి): గ్రామాల్లోని వ్యక్తిగత, సామాజిక సమస్యలు సామరస్యంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, అలా కాకుండా జన్మభూమి గ్రామసభల్లో అనవసర రాద్ధాంతాలు చేయడం భావ్యం కాదని టీడీపీ సీనియర్ నాయకుడు కొల్లి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ గంట్రేటి కేసరి అన్నారు. గురువారం వాసుదేవపట్నం, మిర్తివలస గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. అనంతరం సంక్రాంతి కానుకలు, చంద్రన్నబీ మా, ఉపకార వేతనాలు పంపిణీచేశారు. కార్యక్రమాల్లో ప్రత్యేకాధికారి జి.కృష్ణారావు, తహసీల్దార్ గార సురేష్, డీటీ యూకే గౌడ్, ఎంపీడీవో వేణుగోపాలనాయుడు, సర్పంచ్‌లు బి.వెంకటమ్మ, పొన్నాడ అప్పలనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు ఆర్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చక్కని వేదిక జన్మభూమి

రేగిడి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీతంపేట ఐటీడీఏ ఈఈ, 'జన్మభూమి' ప్రత్యేకాధికారి కె.అశోక్, మండల ప్రత్యేకాధికారి అబ్దుల్ రహీం, టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్ అన్నారు. గురువారం గుళ్లపాడు, ఉంగరాడ, చాటాయవలస, వన్నలి గ్రామాల్లో ఎంపీడీవో బాసూరి శంకరరావు, తహసీల్దార్ నక్క సరళ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. అర్హులైన వారందరూ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకుంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సరుకులు, చంద్రన్నబీమా, రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఎంవీ ప్రసాదరావు, ఏవో మధుసూదనరావు, ఏపీఎం బాసిన గోవిందరావు, ఏపీవో జి.అరుణకుమారి, ఈసీ కార్తీక్, సర్పంచ్‌లు గిరడ సింహాచలం, బత్తిన సత్యం, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





సంతకవిటి, రేగిడి మండలాల్లో ఇ-పాస్ పుస్తకం, రేషన్ కార్డు అందిస్తున్న నాయకులు



గ్రామసభలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కమిషనర్ సురేష్

పట్టణాభివృద్ధికి నిధులు పుష్కలం

రాజాంఅర్బన్: పట్టణాభివృద్ధికి నిధులు పుష్కలంగా ఉన్నాయని, ఇప్పటికే రోడ్లు, కాలువలు, తాగునీటి సరఫరా కల్పనకు చర్యలు తీసుకున్నామని నగరపంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్ జి.సురేష్‌కుమార్ అన్నారు. గురువారం ఈశ్వరనారాయణ కాలనీ, బదిరిల పాఠశాల సమీపంలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవసరమైన చోట కాలువల నిర్మాణం చేపడతామని చెప్పారు. బధిరుల పాఠశాల సమీపంలో ఉన్న ఇళ్ల నుంచి మురుగునీరు వెళ్లేందుకు కాలువలు లేక ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పురసేవ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామసభకు జనం కరవు..

శివ్వాం (వంగర): శివ్వాంలో గురువారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమానికి జనం కరవయ్యారు.. కార్యక్రమం ప్రారంభించిన రెండు గంటల వరకు ప్రజలెవరూ రాకపోవడంతో ఏం చేయాలో తోచక అధికారులు తలలు పట్టుకున్నారు. కొందరు అధికారులు గ్రామంలోకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడంతో కొందరు అక్కడికి చేరుకున్నారు.. వారు కూడా గతంలో పలుమార్లు ఇచ్చిన వినతులు ఏం చేశారంటూ ఎంపీడీవో బాలరాజు, డీటీ గోవిందరావులను ప్రశ్నించారు. పొరపాట్లు పునరావృతం కాకుండా సమస్యలు పరి ష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. మరువాడ, కోణంగిపాడుల్లో తహసీల్దార్ మంగు, ఎంపీపీ వై.అమ్మడమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ లు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బి.త్రినాథ, వై. రమేష్, పి.రవి, మద్దిల వైకుంఠ, పిన్నింటి మోహన, నాయకులు పాల్గొన్నారు.



గ్రామసభకు పలుచగా వచ్చిన ప్రజలు

సీపీఎస్ రద్దు కోరుతూ వినతిపత్రం

రాజాంరూరల్, జనవరి 4: సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ ఏపీసీపీఎస్‌ఈ సభ్యులు గురువారం రాజీపేట జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో తహసీల్దార్ వై.శ్రీనివాసరావు, ఎంఈవో ఆర్వీఆర్‌జే రాజుకు వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ వల్ల 1.84 లక్షల కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి ఉందని, అందువల్ల దీనిని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ఏపీసీపీఎస్ ఈఏ అధ్యక్షుడు కుమరాపు చంద్రినాయుడు, ప్రతినిధులు ఎం.సత్యనారాయణ, కె.ప్రవీణ్, ఆర్.పద్మావతి, శ్రీనివాసరావు తదితరులు డిమాండ్ చేశారు.

వంగర: నూతన పింఛను విధానం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున పాత పింఛను విధానాన్నే అమలు చేయాలని మరువాడ జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందించారు. మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు తెంటు రవి, అలజంగి రాంప్రసాద్, సంధ్యావతి, మల్లేశ్వరరావు తదితరులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లాలని అధికారులను కోరారు.





రాజాం, వంగరల్లో వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9441467894 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీగ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు జనవరి 4 వరకు ఆన్ లైన్‌లో బుక్ చేసుకున్నవారికి శుక్రవారం గ్యాస్ సరఫరా చేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 08941-251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఏసీ)- ఎంసీఏ

సీతారామ (ఏసీ) - హలో

సీతారామ మిని- ఒక్కక్షణం

చందా కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
9494691912 (రాజాం/పాలకొండ)
ఆంధ్రజ్యోతి
ప్రకటనలు కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
పాలకొండ:8332979077,రాజాం:8332875623,శ్రీకాకుళం:9985465497

(Dwaraka) https://t.me/telugudailynews



ఆకట్టుకున్న కబడ్డీ పోటీలు

సంతబొమ్మాళి, జనవరి 4: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. జన్మభూమిలో భాగంగా పాఠశాలలోని 6 నుంచి 10 తరగతుల విద్యార్థులను సీనియర్, జూనియర్ విభాగాలుగా విభజించి పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిహెచ్.చలం, పీడీ రామిరెడ్డి పాల్గొన్నారు.

రోగులను వణికిస్తున్న అధికారుల నిర్లక్ష్యం

- కిటికీలకు తలుపులు లేని వైనం
- అట్టముక్కలు, చీరలే దిక్కు

టెక్కలి, జనవరి 4: అధికారుల నిర్లక్ష్యం రోగులకు శాపంగా మారింది. స్థానిక వంద పడకల ఏరియా ఆసుపత్రిలో పలు వార్డులకు కిటికీలు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని బాగుచేయించకపోవడంతో రోగులు చలితో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా అత్యవసర విభాగం గదితో పాటు ట్రామాకేర్ రోగులు ఉండే గది, వివిధ వార్డులకు కిటికీలు ఊడిపోయాయి. మరికొన్ని బద్దలయ్యాయి. దీంతో చలి నుంచి కాపాడుకునేందుకు రోగులు కిటికీల వద్ద అట్టముక్కలు, చీరలు, దుప్పట్లు, గుడ్డలు వేలాడ దీసుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. నిత్యం రోగులు చలితో ఇబ్బందులు పడుతున్నా ఆసుపత్రి యంత్రాంగం కిటికీలు మరమ్మతులు చేయించేందుకు చర్యలు చేపట్టడం లేదు. ఏటా ఇదే సమస్య ఉంటున్నా ఆసుపత్రి యంత్రాంగం చొరవ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోగులు చలితో అవస్థలు పడుతుంటే ఆసుపత్రి యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పలువురు ఇన్‌పేషెంట్ రోగులు అభిప్రాయపడుతున్నారు.



కిటికీలకు అద్దాలు లేకపోవడంతో కప్పిన పాత బెడ్ షీట్లు



కిటికీకి అమర్చిన అట్టముక్కలు

సంక్షిప్తం



యోగా తరగతులకు ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం

జాతీయ స్థాయి యోగాకు లింగాలవలస విద్యార్థులు

టెక్కలి, జనవరి 4: ఈ నెల 6 నుంచి 13 వరకు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో జరగనున్న జాతీయ స్థాయి యోగా తరగతులకు లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తరుణ్, ఆర్.లిఖిత, ఎ.కరుణ ఎంపికయ్యారని హెచ్ఎం ఎం.అనూరాధ గురువారం తెలిపారు. వీరిని వ్యాయామ ఉపాధ్యాయుడు నారాయణరావుతో పాటు ఉపాధ్యాయులు బంగారమ్మ, సుభాషిణి, సూర్యప్రకాష్, భాస్కరరావు, శివకుమార్ అభినందించారు.

'పీఏసీఎస్‌ల ద్వారా ధాన్యం కొనుగోలు'

టెక్కలి, జనవరి 4: పీఏసీఎస్ ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీహరి చెప్పారు. గురువారం ఆయన టెక్కలి పీఏసీఎస్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టెక్కలి పీఏసీఎస్ ద్వారా ఇప్పటివరకు 40,352 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుచేసి రూ.6.25 కోట్లు రైతులకు వారి బ్యాంకు ఖాతాలకు ఆన్‌లైన్‌లో చెల్లించినట్లు తెలిపారు. రైతుల నుంచి చివరి ధాన్యం గింజ కొనుగోలు చేసేందుకు పీఏసీఎస్ సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావులేదని చెప్పారు. కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట సీఈవో డి.సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు దవళ కృష్ణారావు, స్థానిక పీఏసీఎస్ సీఈవో సత్యారావు, సిబ్బంది ఉన్నారు.

'ప్రజావసరాలు తీర్చేదే జన్మభూమి'

టెక్కలి, జనవరి 4: జన్మభూమి-మాఊరుపై అవగాహన కల్పించేందుకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం నిర్వహించి ర్యాలీ అందర్నీ ఆకట్టుకుంది. కళాశాల నుంచి పాతబస్టాండ్, అంబేద్కర్ జంక్షన్ మీదుగా ఇందిరాగాంధీ కూడలికి చేరుకొని మానవహారంగా ఏర్పడ్డారు. ప్రజల అవసరాలు తీర్చేదే జన్మభూమి అని, సంక్షేమ పథకాల పంపిణీకి వేదికని, రాష్ట్రానికి దిక్సూచి ముఖ్యమంత్రి అని విద్యార్థులు నినాదాలు చేశారు. ప్రతి ఇంటా శౌచాలయం ఉంటేనే ఆ ఇంటి ప్రతిష్ఠ నిలబడుతుందని విద్యార్థినులు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.ప్రకాశరావు, అధ్యాపకులు ఆర్.జనార్దనరావు, నారాయణరావు, కె.గోవిందరావు, ముకుందరావు, రవి, అజయ్‌కుమార్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

'పౌష్టికాహారం అందించాలి'

హెచ్ఎన్‌పేట(సంతబొమ్మాళి), జనవరి 4: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఎంపీపీ కర్రి కృష్ణవేణి అన్నారు. గురువారం హెచ్ఎన్‌పేటలో గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. వీరికి సరైన పోషకాహారం అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం అన్న అమృతహస్తం పథకం ప్రవేశపెట్టిందని ఎంపీపీ చెప్పారు. ఈ పథకం ద్వారా కందిపప్పు, ఆకుకూరలతో భోజనం, నెలకు 25 కోడిగుడ్లు, రోజుకు 200 మిల్లీలీటర్ల పాలు పంపిణీ చేస్తున్నామన్నారు. గర్భిణులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పుట్టే బిడ్డ మరింత ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయమ్మ పాల్గొన్నారు.



గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎంపీపీ

'సమస్యల పరిష్కారం కోసమే రిలే దీక్షలు'

టెక్కలి, జనవరి 4: కార్మికుల సమస్యల పరిష్కారం కోసమే రిలే దీక్షలు నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఆర్టీసీ గ్యారేజ్‌కు ఎదురుగా చేపట్టిన రిలే నిరాహారదీక్ష గురువారం రెండోరోజూ కొనసాగింది. వాహనాల రన్నింగ్ టైం పెంచాలని, విజయనగరం, పాలకొండ, శ్రీకాకుళం-1 డిపోల గ్యారేజ్ సూపర్‌వైజర్లు పక్షపాత వైఖరి విడనాడాలని, కండక్టర్లు, డ్రైవర్లకు డ్యూటీచార్ట్‌లు వెంటనే వేయాలని, ప్రతి కార్మికుడికి నెలకు మూడు రోజులు సెలవు ఇవ్వాలని, మహిళా కండక్టర్‌కు స్ప్రేడ్‌డ్యూటీ చార్ట్‌లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ రిలే దీక్షల్లో ఉమాపతి, ఎస్.ఆర్.కుమార్, అసిరయ్య, శ్రీరాములు, కృష్ణ, ఎం.శ్యామ్, కె.రోహిణమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రిలే దీక్షలో ఎన్ఎంయూ ప్రతినిధులు

హోదాతోనే భవిష్యత్తు'

టెక్కలిటౌన్, జనవరి 4: ప్రత్యేక హోదాతోనే విద్యార్థులకు భవిష్యత్తు అని వైసీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయ కర్త పేడాడ తిలక్ అన్నారు. గురువారం ఆయన మదర్‌థెరీసా జూనియర్ కళాశాలలో ప్రత్యేక హోదాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రత్యేక హోదాతో రాయితీలు వస్తాయని, పరిశ్రమలు ఏర్పాటవుతాయని, ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయని చెప్పారు. ప్రత్యేక హోదా రాకుంటే నిరుద్యోగులు పెరుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో తిర్లంగి జానకిరామయ్య, సత్తారు సత్యం, యర్ర చక్రవర్తి, పుష్పా సత్యం, పైల కరుణాకర్, వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.



మదర్‌థెరీసా విద్యార్థులతో తిలక్



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9440437234కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

పీఏసీఎస్ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన

నర్శిపురం(నందిగాం), జనవరి 4: మండల పరిధి నర్శిపురంలో దిమిలాడ పీఏసీఎస్ భవన నిర్మాణానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. స్థానిక పీఏసీఎస్ గొడన్ ఆవరణలో రూ.45 లక్షల అంచనా వ్యయంతో దీన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యతతో పది కాలాల పాటు వినియోగించేలా నిర్మాణం చేపట్టి రైతులకు ఉపయోగపడేలా చూడాలని సూచించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పి.అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ డోల జగన్, సీఈవో డి.సత్యనారాయణ, డైరెక్టర్లు పి.చిరంజీవులు, పి.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

పేదలకు ఆర్థిక సాయం

టెక్కలి, జనవరి 4: స్థానిక చేరివీధి, గొడగలవీధి, చిన్నబజారు ప్రాంతాలకు చెందిన నిరుపేదలైన కొంకి రాజులమ్మ, ముంజేటి ఆది, బెల్లాన మున్నికి బర్డ్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్, శ్రీకాకుళం శాఖకు చెందిన బి.సురేష్ ఒక్కొక్కరికీ రూ.6 వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ మొబలైజర్స్ పి.ఉమామహేశ్వరావు, బి.సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చించివేతపై పోలీసులకు ఫిర్యాదు

టెక్కలిటౌన్, జనవరి 4: స్థానిక వెంకటేశ్వర ఆలయం పక్కన ఉన్న వైసీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారంటూ ఆ పార్టీ టెక్కలి కార్యాలయ ఇన్‌చార్జ్ ఎల్.శివకుమార్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో రెండుసార్లు కార్యాలయం ముందుభాగంలో ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్లు ధ్వంసం చేశారని, తాజాగా బుధవారం రాత్రి 10 గంటలు తరువాత ఫ్లెక్సీని చించివేశారని, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. గతంలో ఇలాగే ఫ్లెక్సీలు చించివేతపై రాద్ధాంతం జరిగిందని, మరలా ఈ ఫ్లెక్సీలు చించివేతపై ఏమి జరుగుతుందోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చందా కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
9985420324(టెక్కలి/పాతపట్నం)
ఆంధ్రజ్యోతి
ప్రకటనలు కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
నరసన్నపేట : 9985425891, టెక్కలి/పాతపట్నం : 9533301051

(Dwaraka) https://t.me/telugudailynews